




www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

# నవభూమి

ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక

Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్

హైదరాబాద్ | 03 శుక్రవారం | జనవరి 2025 | పేజీలు 8-12 | వెల: రూ.6 | సంపుటి:3 సంచిక: 108

Navabhoomi daily fallows..







## వరంగల్ బిడ్డకు

# అర్జున అవార్డు

- దీప్తి జీవాంజి ఒక ప్రతిభావంతురైన పారా-అథ్లెట్
- మహిళల 400 మీటర్లలో విజయాలు ప్రశంసనీయం
- 400 మీటర్ల టీ20 విభాగంలో ప్రపంచ రికార్డు..స్వర్ణ పతకం
- దీప్తి జీవాంజి స్వస్థలం వరంగల్ జిల్లా కల్లెడ గ్రామం
- దీప్తిని అభినందించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

2



**హైదరాబాద్-నవభూమిబ్యూరో**
తెలంగాణ రాష్ట్రానికి చెందిన అథ్లెట్ దీప్తి జీవాంజికు అరుదైన గౌరవం దక్కింది. 2024 గానూ విశిష్ట క్రీడా పురస్కారం అయిన అర్జున అవార్డు దీప్తి జీవాంజికు దక్కింది. కేంద్రం ప్రకటించిన అర్జున అవార్డు లిస్ట్‌లో దీప్తి జీవాంజి పేరు కూడా ఉంది. దీంతో అర్జున అవార్డు దక్కించుకున్న వరంగల్ బిడ్డగా దీప్తి జీవాంజి అరుదైన గౌరవం దక్కించుకుంది. దీప్తి జీవాంజి ఒక ప్రతిభావంతురైన పారా-అథ్లెట్ అని చెప్పడం ఎటువంటి అనుమానం లేదు. తన అసాధారణమైన కృషి పట్టుదలతో ఆమె భారతదేశానికి అనేక పతకాలు అందించింది. ముఖ్యంగా, మహిళల 400 మీటర్లలో ఆమె సాధించిన విజయాలు ప్రశంస నీయమైనవి. జపాన్‌లోని కోబ్‌లో జరిగిన 2024 పారా అథ్లెటిక్స్ ప్రపంచ ఛాంపియన్‌షి ప్ పోటీల్లో దీప్తి జీవాంజి 400 మీటర్ల టీ20 విభాగంలో ప్రపంచ రికార్డును నెలకొల్పి భారత్‌కు స్వర్ణ పతకాన్ని అందించింది. 2023 ఆసియా పారా గేమ్స్ పోటీల్లో కూడా దీప్తి జీవాంజి 400 మీటర్ల టీ20 విభాగంలో ఆసియా రికార్డును బద్దలు కొట్టింది. దీప్తి జీవాంజి పారిస్ పారాలింపిక్స్‌కు కూడా అర్హత సాధించింది. దీప్తి జీవాంజి తెలంగాణ

# వాస్తవాల ప్రతిబింబం

- వాస్తవాలకు దగ్గరగా నవభూమి కథనాలు
- నవభూమి క్యాలెండర్ ఆవిష్కరణలో మంత్రి పొంగులేటి
- నవభూమి ప్రతి ఇంటా విందు భోజనంలా ఉండాలి
- మంత్రికి న్యూఇయర్ శుభాకాంక్షలు తెలిపిన ఎడిటర్,బ్యూరోచీఫ్

2

**హైదరాబాద్ జనవరి 2 నవభూమి ప్రతినిధి:** నవభూమి దినపత్రిక పాఠకుల కొరకు ప్రతి సంవత్సరం తయారు చేసే క్యాలెండర్‌ను ఈ 2025 సంవత్సరానికి కూడా యాజమాన్యం రూపొందించింది. దానిని గురువారం హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్స్ లోని తన క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత వాసులకు నవభూమి దినపత్రిక వారి వారి దిన చర్యలో భాగమైందన్నారు. భవిష్యత్తు లో జరిగే వార్తలను ఊహించి వాస్తవాలకు దగ్గరగా రాయడంలో నవభూమి కి ఏ పత్రిక సాటిరాదన్నారు. సామాజిక సేవ కోణంలోనూ, నిజాలను నిర్భయంగా వెలికితీసే వార్తలను రాయడంలోనూ నవభూమి దినపత్రిక విలేకరులు విశేష కృషి చేస్తున్నారని అభినందించారు. క్యాలెండర్ లో అన్ని తిధులు, నక్షత్రాలు, వార ఫలాలు, పండుగలు ముద్రించి అందంగా ఆకర్షణీయంగా తీర్చిదిద్దారని కొనియాడారు. భవిష్యత్తులో నవభూమి దినపత్రిక ప్రతి తెలుగు వారి ఇంట విందు భోజనంగా ఉండాలనే ఆశాభావాన్ని మంత్రి పొంగులేటి వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో నవభూమి దినపత్రిక చీఫ్ ఎడిటర్ ఎస్ఏ అజీద్, స్టేట్ బ్యూరో చీఫ్ తుమ్మలపల్లి ప్రసాద్, ఇల్లెందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, హైదరాబాద్ వనస్థలిపురం శ్రీ ఆదిత్య ఐఐటి కాన్సెప్ట్ స్కూల్ చైర్మన్ డాక్టర్ కె ఎస్ వి సుధాకర్ పాల్గొన్నారు.


నవభూమి దినపత్రిక క్యాలండర్‌ను ఆవిష్కరించిన మంత్రి


మంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెబుతున్న ఎడిటర్



## తెలుగు అమ్మాయికి

# దక్కని ఖేల్‌రత్న..

- ఆర్చరీ క్రీడాకారిణి జ్యోతి సురేఖకు మరోసారి అన్యాయం
- నిరుడు ఏషియన్ గేమ్స్‌లో 3 బంగారు పతకాలను సాధించిన ఏకైక క్రీడాకారిణి
- ఇప్పటివరకు 62 అంతర్జాతీయ మెడల్స్ సాధించిన జ్యోతికి పేరు నిల్
- జ్యోతి సురేఖకు అన్యాయం జరిగిందంటున్న అభిమానులు

2



**హైదరాబాద్-నవభూమిబ్యూరో**
క్రీడల్లో ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించే ఖేల్‌రత్న పురస్కారాలను తాజాగా ప్రకటించింది కేంద్ర సర్కారు. అలాగే అర్జున అవార్డులను కూడా అనౌన్స్ చేసింది. అయితే ఈ పురస్కారాల్లో ఓ తెలుగు అమ్మాయికి మాత్రం మళ్లీ మొండిచెయ్యి ఎదురైంది.
క్రీడల్లో ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించే మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న పురస్కారాలను తాజాగా ప్రకటించింది కేంద్ర సర్కారు. అలాగే అర్జున అవార్డులను కూడా అనౌన్స్ చేసింది. 2024 సంవత్సరానికి గానూ నలుగురు క్రీడాకారులను ఖేల్‌రత్నకు ఎంపిక చేసింది. ఇందులో ఒలింపిక్స్ డబుల్ మెడలిస్ట్ మను బాకర్, వరల్డ్ చెస్ చాంపియన్‌షిప్ విన్నర్ డి.గుకేశ్, హాకీ టీమ్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్, పారా అథ్లెట్ ప్రవీణ్ కుమార్ ఉన్నారు. అలాగే గతేడాది క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన 32 మంది ప్లేయర్లకు అర్జున అవార్డు ప్రకటించింది సర్కారు. అయితే అంతర్జాతీయ స్థాయిలో అదరగొడుతున్న ఒక తెలుగు అమ్మాయికి మాత్రం మొండిచెయ్యి ఎదురైంది. ఈసారైనా ఖేల్‌రత్న వస్తుందని అనుకుంటే మళ్లీ అన్యాయం జరిగింది.
**ఇంత సాధించినా..**

## గుకేష్,మను భాకర్‌తో సహా నలుగురికి

# ఖేల్ రత్న అవార్డు

- క్రీడా మంత్రిత్వ శాఖ అర్జున అవార్డుల కోసం 17 మంది పారా అథ్లెట్లతో సహా 32 మంది అథ్లెట్లను ఎంపిక
- మను భాకర్‌తో పాటు చెస్ ప్రపంచ ఛాంపియన్ డి గుకేష్ సహా నలుగురు అథ్లెట్లను ధ్యాన్‌చంద్ ఖేల్ రత్న

2




**హైదరాబాద్-నవభూమిబ్యూరో**
క్రీడాకారులకు ఇచ్చే ఖేల్ రత్న అవార్డులను గురువారం కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ ప్రకటించింది. డబుల్ ఒలింపిక్ పతక విజేత షూటర్ మను భాకర్‌తో పాటు చెస్ ప్రపంచ ఛాంపియన్ డి గుకేష్ సహా నలుగురు అథ్లెట్లను ధ్యాన్ చంద్ ఖేల్ రత్న అవార్డును ప్రకటించింది. పురుషుల హాకీ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్, పారాలింపిక్ గోల్డ్ మెడల్ విజేత ప్రవీణ్ కుమార్‌లకు కూడా ప్రతిష్టాత్మక అవార్డు దక్కనుంది. భారత్‌లో క్రీడాకారులకు ఖేల్ రత్న అవార్డును అత్యున్నతమైన క్రీడా గౌరవంగా భావిస్తారు.
క్రీడా మంత్రిత్వ శాఖ అర్జున అవార్డుల కోసం 17 మంది పారా అథ్లెట్లతో సహా 32 మంది అథ్లెట్లను ఎంపిక చేసింది. ఇటీవల ఖేల్ రత్నకు సిఫార్సు చేసిన అథ్లెట్ల జాబితాలో మను బాకర్ పేరు లేదని కొన్ని వార్తా నివేదికలు పేర్కొనడంతో పెద్ద దుమారం చెలరేగింది. మను తండ్రి రామ్ కిషన్, కోచ్ జస్పాల్ రాణా స్నబ్‌పై మండిపడ్డారు. అయితే నామినేషన్ దాఖలు చేసే సమయంలో తన తప్పు జరిగి ఉండవచ్చని మను భాకర్ పేర్కొంది.
22 ఏళ్ల మను భాకర్ ఆగస్టులో 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ వ్యక్తిగత, 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లలో కాంస్య విజేత ప్రదర్శనతో ఒలింపిక్స్‌లో ఒకే ఎడిషన్‌లో

# సంక్రాంతి కానుక..

- రైతు భరోసా ఇచ్చేందుకు సర్కార్ నిర్ణయం
- 5 నుంచి రైతు భరోసా దరఖాస్తుల స్వీకరణ?
- డిప్యూటీ సీఎం భట్టి అధ్యక్షతన సమావేశం
- మంత్రులు తుమ్మలనాగేశ్వరరావు,పొంగులేటి
- శ్రీనివాసరెడ్డి,శ్రీధరరావు,ఉన్నతాధికారులు హాజరు
- 4న జరిగే మంత్రివర్గ సమావేశంలో తుది నిర్ణయం

2



**హైదరాబాద్-నవభూమిబ్యూరో**
రైతన్నల శ్రేయస్సే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేస్తుంది. ఇప్పటికే రైతు రుణమాఫీ చేసిన రేవంత్ రెడ్డి సర్కార్.. రైతు భరోసాను సమర్థవంతంగా అమలు చేసేందుకు కసరత్తు చేస్తుంది. ఈ నేపథ్యంలో రైతు భరోసా పథకంపై మంత్రివర్గానికి చేయాల్సిన సిఫార్సులపై చర్చించేందుకు ఉపసంఘం గురువారం సమావేశమై కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంది. పంటలు పండించే ప్రతి రైతుకు రైతు భరోసా పథకం వర్తింపజేయాలని నిర్ణయించారు. ఈ సమావేశానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివా స్ రెడ్డి, శ్రీధర్ బాబుతో పాటు పలువురు ఉన్నతాధికా రులు హాజరయ్యారు.
రైతు భరోసా పథకాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కూలంకషంగా సబ్ కమిటీ చర్చించింది. సంక్రాంతి తర్వాత రైతు భరోసాను చెల్లించేసుందుకు ప్రభుత్వం కసరత్తు

# డబుల్ డెక్కర్ మోడల్లో మెట్రో

- మెట్రో ప్రాజెక్ట్‌పై సీఎం చంద్రబాబు కీలక నిర్ణయాలు
- విశాఖపట్నం, విజయవాడ మెట్రో ప్రాజెక్టులపై
- సీఎం నారా చంద్రబాబు సచివాలయంలో సమీక్ష
- 2017 మెట్రో పాలసీ ఆధారంగా ఫండింగ్ మోడల్స్‌పై చర్చ

2



**అమరావతి-నవభూమిబ్యూరో**
ఏపీలో చేపట్టనున్న మెట్రో ప్రాజెక్ట్‌పై సీఎం చంద్రబాబు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. విశాఖపట్నంలో మొదటి స్టేజ్‌లో చేపట్టే మధురవాడ నుంచి తాడిచెట్లపాలెం వరకు 15 కి.మీ, గాజువాక నుంచి విశాఖ స్టీల్ ప్లాంట్ వరకు 4 కి.మీ డబుల్ డెక్కర్ మోడల్లో మెట్రో నిర్మించనున్నారు. అలాగే విజయవాడలో రామవరప్పాడురింగ్ నుంచి నిడమానూరు వరకు 4.7 కి.మీ డబుల్ డెక్కర్ విధానంలో మెట్రో నిర్మాణం చేపట్టనున్నారు.
విశాఖపట్నం, విజయవాడ మెట్రో ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం ఏపీ సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. 2017 మెట్రో పాలసీ అధారంగా ఫండింగ్ మోడల్స్‌పై చర్చించారు. రెండు నగరాల్లో డబుల్ డెక్కర్ విధానంలో 25 కి.మీ మేర మెట్రో నిర్మాణంపై చర్చించారు. విశాఖపట్నం, విజయవాడ మెట్రో ప్రాజెక్టులను పట్టాలెక్కించేందుకు ఏపీ ప్రభుత్వం సిద్ధమైంది. ఇందులో భాగంగా 66 కి.మీ మేర విజయవాడ మెట్రో, 76.90 కి.మీ మేర విశాఖ మెట్రో ప్రాజెక్టులు చేపట్టేందుకు ఇప్పటికే డీపీఆర్‌లు ఆమోదం పొందాయి. ఈ ప్రాజెక్టులకు నిధుల అంశంపై గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష సమావేశం నిర్వహించారు. మెట్రో ఎండీ రామకృష్ణారెడ్డి ప్రజెంటేషన్ ద్వారా మెట్రో ప్రాజెక్టు స్థితిగతులపై ప్రదర్శన ఇచ్చారు. 2017లో వచ్చిన కొత్త మెట్రో పాలసీ ప్రకారం ఏపీలో చేపట్టే ప్రాజెక్టులకు ఫండింగ్ మోడల్స్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చించారు. 2017 వరకు వందశాతం నిధులు కేంద్ర ప్రభుత్వం భరించే విధానం లేదని... అయితే 2017 పాలసీ ప్రకారం వందశాతం ఈక్విటీ కేంద్రమే చెల్లిస్తూ కోల్‌కత్తాలో 16 కి.మీ మేర ప్రాజెక్టు

# బాత్రూంకు కెమెరా కన్ను?

- కండ్లకోయ సీఎమ్మార్ ఉమెన్స్ కాలేజీ బాత్‌రూంలో కెమెరాలు?
- కెమెరాలు బిగించి వీడియోలు తీసినట్లు విద్యార్థినుల ఆందోళన
- ఈ ఘటనను సుమోటోగా స్వీకరించి సీపీకి మహిళా కమిషన్ నోటీసులు
- పోలీసుల అదుపులోకి ఐదుగురు అనుమానితులు
- అనుమానితుల సెల్‌ఫోన్లు స్వాధీనం..పరిశీలిస్తున్న పోలీసులు
- కిటికీపై చేతి ముద్రలు..హాస్టల్‌కు ఆనుకొనే సిబ్బంది నివాసం





**హైదరాబాద్-నవభూమిబ్యూరో**
మేడ్చల్ జిల్లాలోని కండ్లకోయ సీఎంఆర్ ఉమెన్స్ కాలేజీ హాస్టల్‌లోని బాత్‌రూంలో కెమెరాలు పెట్టి వీడియోలు తీశారని బుధవారం రాత్రి విద్యార్థినులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ ఘటనను సుమోటోగా స్వీకరించింది తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్. వెంటనే విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని సైబరాబాద్ సీపీని మహిళా కమిషన్ ఆదేశించింది. ఈ కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఇప్పటికే ఐదుగురు అనుమానితులను అదుపులోకి విచారిస్తున్నారు. వారి సెల్ ఫోన్లను పరిశీలిస్తున్నారు. కాగా, నిందితులు వీడియోలు చిత్రీకరిస్తున్న సమయంలో కిటీకీలపై కొన్ని చేతి ముద్రలు ఉండడాన్ని గమనించిన విద్యార్థినులు ఈ విషయాన్ని పోలీసుల దృష్టికి తీసుకువెళ్లారు. సీఎంఆర్ కాలేజీలో ఉద్రిక్తత" ఈ విషయంపై మేడ్చల్ ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ఐదుగురు అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నామని తెలిపారు. విద్యార్థినుల వసతి గృహాలను పరిశీలించిన వారు కొన్ని గదులు సిబ్బందికి అనుసంధానం చేసి ఉన్నాయని తెలిపారు. అలా ఉండటం వల్ల వీడియోలు తీయడానికి ఆస్కారం ఉందన్నారు.

## ఈడీ విచారణకు

# బీఎల్ఎన్ రెడ్డి డుమ్మా



- ఈడీ విచారణకు బీఎల్ఎన్ రెడ్డి డుమ్మా
- కొంత సమయం కావాలంటూ ఈ-మెయిల్
- నేటి విచారణకు రాలేనన్న అరవింద్‌కుమార్
- మరోసారి పిలుస్తామని ఈడీ జవాబు



**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** ఫార్ములా ఈ కారు రేసు కేసులో హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి గురువారం ఈడీ విచారణకు హాజరు కాలేదు. తనకు కొంత సమయం కావాలని ఆయన ఈ మెయిల్ ద్వారా ఈడీ అధికారుల ను కోరారు. దీనికి వారు సానకూలంగా స్పందించి.. మరోసారి పిలుస్తామని జవాబు ఇచ్చారు. శుక్రవారం విచారణకు హాజరు కావాల్సిన సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ కూడా తాను రాలేనని, మరో తేదీ ఇవ్వాలని కోరారు. దీంతో ఆయనను కూడా మరో రోజు విచారణకు పిలుస్తామని అధికారులు తెలిపారు. ఫార్ములా-ఈ కారు రేసు వ్యవహారంలో ఏసీబీ కేసులో కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై హైకోర్టు తీర్పు రిజర్వ్‌లో ఉంది. ఆ తీర్పు వచ్చిన తర్వాత విచారణకు హాజరయ్యే విషయంపై నిర్ణయం తీసుకోవాలని బీఎల్ఎన్ రెడ్డి, అరవింద్ కుమార్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. కేటీఆర్‌ను ఈ నెల 7న హాజరు కావాలని ఈడీ ఇప్పటికే సమన్లు జారీ చేసింది. హైకోర్టు తీర్పు

# విద్యార్థినిలు స్నానం చేస్తుండగా వీడియోలు రికార్డ్..వార్డెన్ సస్పెండ్

**హైదరాబాద్-నవభూమి:** మేడ్చల్ సీఎంఆర్ ఇంజనీరింగ్ కాలేజీ వద్ద తీవ్ర ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. గర్ల్స్ హాస్టల్ ఎదుట విద్యార్థినిలు పెద్దఎత్తున ఆందోళనకు దిగారు. హాస్టల్ బాత్ రూముల్లో సీసీ కెమెరాలు పెట్టారంటూ విద్యార్థినిలు ఆందోళన బాట పట్టారు. తాము స్నానం చేస్తుండగా.. వీడియోలు రికార్డు చేస్తున్నారంటూ సంచలన ఆరోపణలు చేస్తున్నారు. విద్యార్థినిల ఆందోళనతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. వారి ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టారు. అయితే హాస్టల్‌లో వంట చేసే వారిపై పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు నలుగురు అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు. కాగా, ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది.కాగా, బాత్ రూముల్లో సీసీ కెమెరాలు పెట్టారంటూ నిన్న(బుధవారం) రాత్రి నుంచి విద్యార్థినిలు ఆందోళనకు చేపట్టారు. విషయం తెలుసుకున్న ఎన్ఎస్‌యూఐ నాయకులు విద్యార్థినిలను కలిశారు. అనంతరం వారితో కలిసి నేడు హాస్టల్ ఎదుట మళ్లీ నిరసనకు దిగారు. నిందితులను తక్షణమే పట్టుకుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు. వి వాంట్ జస్టిస్ అంటూ పెద్దఎత్తున నినాదాలు చేస్తున్నారు. హాస్టల్ వార్డెన్ ప్రీతి బయటకు రావాలని డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు టీవీలు, వార్తాపత్రికల ద్వారా విషయం తెలుసుకున్న విద్యార్థినిల తల్లిదండ్రులు హుటాహుటిన కళాశాల వద్దకు చేరుకున్నారు. దీంతో కన్నవారిని చూసిన విద్యార్థినిలంతా బోరున విలపించారు. తమకు అన్యాయం జరిగిందంటూ అంతా కలిసి పెద్దఎత్తున ఆందోళనకు దిగారు.మరోవైపు మేడ్చల్ ఏసీపీ శ్రీనివాసరెడ్డి తన సిబ్బందితో కలిసి హుటాహుటిన సీఎంఆర్ కళాశాల వద్దకు చేరుకున్నారు. విద్యార్థినిలతో మాట్లాడి ఆందోళన విరమించాలని కోరారు. అయితే నిందితులను పట్టుకునే వరకూ నిరసన విరమించేది లేదని యువతులు తేల్చి చెప్పారు.



# చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభించేది అప్పుడే.. దక్షిణ మధ్య రైల్వే కీలక ప్రకటన..



**హైదరాబాద్-నవభూమి:** చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభోత్సవం తేదీ ఖరారైంది. జనవరి 6వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్‌గా రైల్వే టెర్మినల్‌ను ప్రారంభించనున్నారు. రూ.413 కోట్లతో ఏర్పాటు చేసి న చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను గతేడాది డిసెంబర్ 28 ప్రారంభించేందుకు దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఏర్పాట్లు చేశారు. అయితే మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతిచెందడంతో కార్యక్రమం వాయిదా పడింది.మాజీ ప్రధాని మృతి కారణంగా వారం రోజులపాటు కేంద్ర ప్రభుత్వం సంతాప దినాలు ప్రకటించింది. ఈ మేరకు కార్యక్రమం వాయిదా పడింది. అయితే తాజాగా జనవరి 6వ తేదీన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు అశ్వినీ వైష్ణవ్, కిషన్ రెడ్డి నేరుగా పాల్గొనగా.. ప్రధాని మోదీ మాత్రం వర్చువల్‌గా హాజరై రైల్వే టెర్మినల్‌ను ప్రారంభిస్తారు. అయితే రెండు నెలల్లో మొత్తం నాలుగు సార్లు టెర్మినల్ ప్రారంభోత్సవం వాయిదా పడడం రైల్వే వర్గాలను తీవ్రంగా నిరాశపరిచింది. మరో కొత్త తేదీ ప్రకటించడంతో ఈసారైనా ఎలాంటి అవాంతరాలూ లేకుండా కార్యక్రమం జరగాలని రైల్వే అధికారులు, తెలంగాణ వాసులు కోరుకుంటున్నారు.

జనవరి 6న చర్లపల్లి టెర్మినల్ ప్రారంభమైతే సుమారు 50 వేల మంది ప్రయాణికులకు మోక్షం లభిస్తుంది. గంటల తరబడి ట్రాఫిక్ సమస్య నుంచి వారికి విముక్తి కలుగుతుంది. చర్లపల్లి వద్ద ప్రస్తుతం 26 రైళ్లు ఆగుతుండగా.. ఈ టెర్మినల్ అందుబాటులోకి వస్తే ప్రతి రోజూ 50 రైళ్లు రాకపోకలు సాగిస్తాయి. దీంతో వేగంగా గమ్య స్థానాలకు వెళ్లే అవకాశం ఉంటుంది. రైల్వే అధికారులు ప్రస్తుతం ఇక్కడ 2 ఎంఎంటీఎస్ ప్లాట్‌ఫాంలతో కలిపి మొత్తం 9 ప్లాట్‌ఫాంలు, 6 ఎస్కలేటర్లు, 2 ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలు ఏర్పాటు చేశారు. అలాగే ప్రయాణికుల కోసం ఉచిత వైఫై సౌకర్యం కల్పించేందుకు ప్రణాళికలు రచించారు. వెయిటింగ్ ఏసీ, నాన్ ఏసీ హాల్స్, ఫుడ్ కోర్టులు, రెస్టారెంట్లు, రిజర్వేషన్ కౌంటర్లు, టికెట్ కౌంటర్లు వంటివి సైతం సిద్ధం చేశారు. ఇది ప్రారంభమైతే హైదరాబాద్, సికింద్రాబాద్, కాచిగూడ రైల్వేస్టేషన్లపై ప్రయాణికుల భారం తగ్గనుంది.

# మరో శుభవార్త చెప్పనున్న తెలంగాణ ప్రభుత్వం.. ఏంటంటే..



**సిద్దిపేట-నవభూమి::** సంక్రాంతికి రైతు భరోసా ప్రారంభమవుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. త్వరలో విధివిధానాలను సబ్ కమిటీ ఫైనల్ చేస్తుందని అన్నారు. సన్నవడ్లకు రూ.500 బోనస్ ఇచ్చాం, త్వరలోనే కొత్త రేషన్ కార్డులు ఇస్తామని ప్రకటించారు. ఇవాళ(గురువారం) కోహెడ, కరీంనగర్‌లోని చిగురుమామిడిలో కార్యకర్తలతో మంత్రి పొన్నం ప్రభాకర్ సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నేతలకు మంత్రి పొన్నం ప్రభాకర్ దిశానిర్దేశం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రూ.2లక్షల రుణమాఫీ చేశామని గుర్తుచేశారు. సంక్రాంతికి రైతు భరోసా అందుతుందని స్పష్టం చేశారు.

సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలని అన్నారు. ప్రతి కార్యకర్త పట్టుదలతో పార్టీ గెలుపు కోసం పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ఖజానా ఖాళీ చేసిందని ఆరోపించారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో ఎవరి జోక్యం ఉండదని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని అన్నారు.ఇందిరమ్మ ఇళ్ల సర్వే జరుగుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో ఎవరి జోక్యం ఉండదని మంత్రి పొన్నం ప్రభాకర్ తేల్చిచెప్పారు.హైదరాబాద్: తెలంగాణ కేబినెట్ సబ్‌కమిటీ సమావేశం ఈరోజు(గురువారం) రాష్ట్ర సచివాలయంలో జరిగింది. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో రైతు భరోసా విధివిధానాలపై చర్చించారు. ఈ సమావేశానికి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. పలు కీలక అంశాలపై కమిటి చర్చించింది. ఈ సమావేశంలో రైతు భరోసా విధి విధానాలపై సుదీర్ఘంగా చర్చించారు. అయితే రైతు భరోసా విధివిధానాలపై చర్చ కొలిక్కిరాలేదు. ఎన్ని ఎకరాల వరకు రైతు భరోసా ఇవ్వాలనే దానిపై తర్జనభర్జనలు పడుతున్నారు. ఎంత సీలింగ్ పెట్టాలి అనే అంశంపై ఇంకా స్పష్టత రాలేదు. కాగా ఈనెల 4న కేబినెట్ ముందు సబ్ కమిటీ నివేదిక ఉంచనుంది. అయితే సీఎం రేవంత్‌రెడ్డితో సబ్ కమిటీ సమావేశమై విధివిధానాలు ఖరారు చేయాలని నిర్ణయం తీసుకుంది.

# కానిస్టేబుళ్లు చేసిన పనికి ఎస్పీ సీరియస్.. మరీ ఇంత దారుణమా.. బాబోయ్..

**సూర్యాపేట-నవభూమి:** నేరస్థులకు బద్ధి చెప్పాల్సిన పోలీసులే దారి తప్పారు. ప్రజలను గాడిలో పెట్టాల్సిన వారే గాడి తప్పారు. లంచాలు తీసుకుని పనులు చేస్తారనే అప్రతిష్ఠ కొంతమంది ప్రభుత్వ అధికారులపై ఎప్పట్నుంచో ఉంది. ఏ పని చేయాలన్నా లంచం ఇస్తే చాలు ఇట్టే పూర్తి చేస్తారనే ఆరోపణలు వస్తుంటాయి. ఎక్కువగా పోలీసు వ్యవస్థలో ఇలాంటి లోపాలు కనిపిస్తుంటాయి. మూమూళ్లు తీసుకుని చూసీ చూడనట్లు వెళ్తారని, ఎవరూ ఎక్కువ డబ్బులు ఇస్తే వారికే సపోర్ట్ చేస్తారనే అపవాదు పోలీసులపై ఉంది. అయితే లంచాలు తీసుకుని ఎప్పుడూ అపనీతి నిరోధక శాఖ(ఏసీబీ)కి చిక్కే వీరు.. వాటి పంపకంలో తేడా రావడంతో నేడు పోలీస్ స్టేషన్‌లోనే బాహాబాహీకి దిగారు. ఈ విషయం కాస్త ఉన్నతాధికారులకు చేరడంతో చివరికి సస్పెండ్ అయ్యారు.సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ పోలీస్ స్టేషన్?లో కానిస్టేబుల్ జాటోత్ రవి, హెూమ్ గార్డ్ గంజి శ్రీను బాహాబాహీకి దిగారు. పోలీసులమనే విషయం మరిచి వీధి రౌడీల్లా చొక్కాలు పట్టుకుని దాడి చేసుకున్నారు. ఒకరిపై మరొకరు పిడిగుద్దులు కురిపించుకున్నారు. విచక్షణారహితంగా చేతికందిన వస్తువులతో కొట్టుకున్నారు. తోటి సిబ్బంది వారిని విడిపించే ప్రయత్నం చేసినా.. తగ్గేదే లేదంటూ కొట్టుకున్నారు. ఖైదీలు, పలు కేసుల నిమిత్తం స్టేషన్‌కు వచ్చిన వారి ముందే ఘర్షణకు దిగడంతో అంతా అవాక్కయ్యారు. ఈ విషయం కాస్త పోలీస్ స్టేషన్ సిబ్బంది ద్వారా జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్‌కు చేరింది. దీంతో ఘటనపై ఆయన విచారణ చేపట్టారు.

# వామ్మో ఇదేం తాగుడు బ్రో.. దెబ్బకు బ్రీత్ ఎనలైజర్ మిషన్ షేకయ్యింది!



**హైదరాబాద్-నవభూమి:** కొత్త ఏడాది వేడుకలను యువత మద్యంతో కిక్కెంచారు. పోలీసుల ఆంక్షలు.. హెచ్చరికలను బేఖాతరు చేస్తూ పూటుగా తాగిన పలువురు వాహనాలతో రోడ్లపైకి వచ్చి వారికి చిక్కారు. డిసెంబరు 31 రాత్రి 8 గంటల నుంచి జనవరి 1 ఉదయం 7 గంటల వరకు పోలీసులు డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ టెస్ట్‌ల్లో పలువురి మందు బాబుల ఒళ్లు తెలియకుండా ఫుల్లుగా తాగినట్టు తేలింది. అయితే, ఓ వ్యక్తి రీడింగ్‌కు మాత్రం పోలీసులే షాకయ్యారు.భాగ్యనగరంలో నూతన సంవత్సర వేడుకల్లో మద్యం ఏరులై పారింది. కిక్కుతో కొత్త ఏడాదికి స్వాగతం పలికి.. ఒక్క రాత్రే ఏకంగా రూ.403 కోట్ల మేర మద్యం తాగేశారు. ఈ క్రమంలో హైదరాబాద్‌లో మంగళవారం రాత్రి నుంచి బుధవారం ఉదయం వరకూ మొత్తం 1,184 డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదయ్యాయి. ఈస్ట్ జోన్‌లో అత్యధికంగా 236, సౌత్ ఈస్ట్ జోన్‌లో 192, వెస్ట్ జోన్‌లో 179, నార్త్ జోన్‌లో 177, సౌత్ వెస్ట్ జోన్‌లో 179 కేసులు నమోదైనట్లు పోలీసులు వెల్లడించారు. అత్యల్పంగా సెంట్రల్ జోన్‌లో 102 కేసు నమోదైనట్లు పోలీసులు తెలిపారు. అయితే, డ్రంకెన్ డ్రైవ్ పరీక్షల సందర్భంగా బ్రీత్ ఎనలైజర్ మిషన్ ద్వారా.. ఆల్కహాల్ శాతం ఎంతుందో తెలుసుకుంటారు. మద్యం తాగి వాహనాలు నడుపుతున్నట్లు అనుమానం వస్తే వెంటనే వారిని ఆపి బ్రీత్ ఎనలైజర్ ద్వారా తాగింది లేనిది పోలీసులు నిర్ధారిస్తారు. 100 మి.లీ రక్తంలో ఆల్కహాల్ శాతం 30 మిల్లీ గ్రాములు దాటితే కేసు నమోదు చేస్తారు. 50 మి.గ్రాముల ఉంటే ఆ వ్యక్తి స్పృహలో లేనట్లు గుర్తిస్తారు. బ్రీత్ అనలైజర్‌లో వందకు మించి రీడింగ్ నమోదైన సందర్భాలు లేకపోలేదు. కానీ, మంగళవారం రాత్రి పంజాగుట్ట సమీపంలో డ్రంకెన్ డ్రైవ్ సందర్భంగా చోటుచేసుకున్న సంఘటన అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా.. అటుగా బైక్‌పై వెళున్న ఓ వ్యక్తిని ఆపారు. అతడికి బ్రీత్ ఎనలైజర్ మిషన్ పెట్టి గాలి ఊదమన్నారు.ఆ వ్యక్తి గాలి ఊదగానే మిషన్ షేకయ్యింది. కేవలం బ్రీత్ ఎనలైజర్ మిషన్ మాత్రమే కాదు.. తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసుల కళ్లు కూడా బైర్లు కమ్మాయి. ఏకంగా 550 రీడింగ్ నమోదుకావడంతో అంతా షాకయ్యారు. డిసెంబర్ 31న రాత్రి 10.50 గంటల సమయంలో పంజాగుట్ట ట్రాఫిక్ పోలీసులు.. బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 1 వెంగళరావు పార్క్ సమీపంలో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఆ మార్గంలో %టూ09జుఖ%3617 అనే నెంబరు ఉన్న ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వ్యక్తిని ఆపి బ్రీత్ ఎనలైజర్ టెస్ట్ చేశారు. అతడు ఉఫ్ మని ఊదగానే రీడింగ్ 550 దాటేయడంతో పోలీసులు ఆశ్చర్యపోయారు. తనిఖీల్లో పట్టుబడిన వ్యక్తి పేరు తెలియనప్పటికీ ఆ బైక్ మాత్రం రియాజుద్దీన్ అనే వ్యక్తి పేరుమీద ఉందని తెలిపారు. బైక్ సీజ్ చేసి.. కేసు నమోదుచేసినట్టు పోలీసులు తెలిపారు.అయితే, ఈ ద్విచక్ర వాహనంపై డిసెంబర్ 31న ఉదయం 9.17 గంటలకు హెల్మెట్ లేకుండా నడిపిన కేసు నమోదైంది. అదే బైక్ మళ్లీ రాత్రి డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడటం గమనార్హం. ఉదయం హెల్మెట్ లేకుండా బైక్ నడపటంతో అసిఫ్‌నగర్ ట్రాఫిక్ పోలీసుల ఫైన్ వేస్తే... రాత్రి 10.53 గంటలకు పంజాగుట్ట ట్రాఫిక్ పోలీసులకు డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడ్డాడు. ఇప్పటివరకూ ఈ బైక్‌పై పది ట్రాఫిక్ చలనాలు పెండింగ్ ఉండగా.. ఇవ్వన్నీ హెల్మెట్‌కు సంబంధించినవే.

# అదే నా లక్ష్యం.. సహకరించండి



**మహబూబ్ నగర్- నవభూమి:** విద్యారంగంలో మహబూబ్ నగర్ రాష్ట్రంలోనే నంబర్ వన్‌గా ఉండాలన్న ఉద్దేశంతో ఎన్నో చేశామని కాంగ్రెస్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. కొత్త సంవత్సరంలో మరో కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. మహబూబ్ నగర్ విద్యా నిధిని ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. జిల్లా కలెక్టర్ పేరున బ్యాంక్ అకౌంట్ కూడా ఓపెన్ చేసినట్లు చెప్పారు. విద్యార్థులు అనేక విషయాల్లో రాణించేందుకు తక్షణమే ఆర్థిక సాయం కోసం ఇది పని చేస్తుందన్నారు. దీనికి ఎవరైనా సాయం చేయవచ్చని.. నేరుగా అకౌంట్‌కు డబ్బులు వేయవచ్చాన్నారు. “మన జిల్లా విద్యాపరంగా.. ఉపాధి పరంగా ఎంతో వెనకబడింది.. పేరుకు లిటరసీ పెరిగినా.. ఉపాధి పరంగా వెనకబడింది” అని అన్నారు. గతంలోనే డిజిటల్ కంటెంట్ బుక్స్ ఇచ్చామన్నారు. జిల్లా కేంద్రంలో ప్రతీ రెండు వార్డులకు ఓ లర్నింగ్ సెంటర్ పెడతామన్నారు. అక్కడే ఉన్నత చదువులు చదివిన వారితో కోచింగ్ ఇప్పిస్తామన్నారు. “నా వేతనం నుంచి ప్రతీ నెలా లక్ష రూపాయలు విద్యానిధికి డొనేట్ చేస్తా.. ఇలా నేను యాభై లక్షలు సమకూరుస్తా. నాకు శాల్స్ బదులుగా.. విద్యానిధికి డొనేట్ చేయండి. నా లక్ష్యం ప్రతీ ఏడూ రెండు కోట్ల రూపాయల నిధిని సమకూర్చాలని” అని వెల్లడించారు. తద్వారా విద్యకు సంబంధించిన ఆల్ రౌండ్ డెవలప్మెంట్ కోసం ఈ నిధిని ఖర్చు చేస్తామన్నారు. వేల మంది విద్యార్థులకు ఓ దారి చూపాలన్నదే లక్ష్యమన్నారు. ఇక్కడి మేధావులను అభివృద్ధిలో భాగస్వామ్యులను చేయాలని కూడా ఈ ప్రక్రియ తీసుకున్నామన్నారు. “రేపు నా పుట్టిన రోజున ఎలాంటి ఫ్లెక్సీ కట్టొద్దు.. దానికి అయ్యే ఖర్చు విద్యానిధికి విరాళంగా ఇవ్వండి” అని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి నేతలు, కార్యకర్తలు, అభిమానులను కోరారు.

# డబుల్ డెక్కర్ మోడల్లో మెట్రో

**(1వపేజీ తరువాయి)**చేపట్టారు. రూ.8,565 కోట్లతో ఈ ప్రాజెక్టు చేపట్టారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ, రైల్వే శాఖలు కోల్ కత్తా ప్రాజెక్టును చేపట్టాయని చెప్పారు. ఇదే తరహాలో ఏపీలో కూడా మెట్రో పాజెక్టులు చేపట్టే అంశంపై కేంద్రంతో చర్చించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో కూడా రాష్ట్రానికి మెట్రో ప్రాజెక్టు ఉందని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. ఆ చట్ట ప్రకారమైనా...లేకపోతే 2017 మెట్రో పాలసీ ద్వారానైనా కేంద్ర ప్రభుత్వం సాయం చేయాలని సీఎం చంద్రబాబు కోరారు. ఈ మేరకు కేంద్రంతో సంప్రదింపులు జరుపుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.రెండు చోట్లా డబుల్ డెక్కర్ ఉండేలా నిర్ణయం తీసుకున్నారు. విశాఖపట్నం, విజయవాడలలో చేపట్టే మెట్రో ప్రాజెక్టుల్లో డబుల్ డెక్కర్ విధానం అమలు చేసేలా నిర్ణయం తీసుకున్నారు.హైవే ఉన్న చోట్ల డబుల్ డెక్కర్ విధానంలో మెట్రో ప్రాజెక్టును నిర్మించనున్నారు. ఈ విధానంలో కింద రోడ్డు దానిపైన ఫ్లైవోవర్ ఆపైన మెట్రో వస్తుందని చెప్పారు.

విశాఖపట్నంలో మొదటి స్టేజ్‌లో చేపట్టే మధురవాడ నుంచి తాడిచెట్లపాలెం వరకు 15 కి.మీ, గాజువాక నుంచి విశాఖ స్టీల్ ప్లాంట్ వరకు 4 కి.మీ డబుల్ డెక్కర్ మోడల్లో మెట్రో నిర్మించనున్నారు. అలాగే విజయవాడలో రామవరప్పాడురింగ్ నుంచి నిడమానూరు వరకు 4.7 కి.మీ డబుల్ డెక్కర్ విధానంలో మెట్రో నిర్మాణం చేపట్టనున్నారు. ఇప్పటికే ఈ తరహా మోడళ్లు పలు నగరాల్లో అందుబాటులో ఉన్నాయని అన్నారు. కాబట్టి మన రాష్ట్రంలోనూ ఈ తరహా నిర్మాణం చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు. కేంద్రంతో త్వరితగతిన సంప్రదింపులు పూర్తి చేసి మెట్రో పనులు ప్రారంభమయ్యేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. నాలుగేళ్లలో రెండు నగరాల్లో మెట్రో సేవలు అందుబాటులోకి వచ్చేలా లక్ష్యాన్ని నిర్దేశించుకుని పనిచేయాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. నేరాల నియంత్రణే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. గంజాయి, డ్రగ్స్ సరఫరా చేసే వారిపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు కఠినంగా ఉండాలని ఆదేశించారు. ప్రొబెషనరీ ఏఎస్పీలు, డీఎస్పీలతో సీఎం చంద్రబాబు పలు కీలక విషయాలపై చర్చించారు.ఈ సమీక్షలో మంత్రులు నారాయణ, బీసీ జనార్ధన్ రెడ్డి, ఆయా శాఖల అధికారులు హాజరయ్యారు.

# ఆర్టీసీ ఛార్జీలు పెంపు

**బెంగళూరు-నవభూమిబ్యూరో:** కర్ణాటకలో ఆర్టీసీ బస్సు ఛార్జీలు పెంపునకు రంగం సిద్ధమైంది. దాదాపు 15 శాతం మేర బస్సు ఛార్జీలు పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ఛార్జీల పెంపు.. జనవరి 5వ తేదీ నుంచి అమల్లోకి రానుందని ఆర్టీసీ ఉన్నతాధికారులు వెల్లడించారు. తద్వారా సంస్థకు ఒక రోజుకు రూ. 7.84 కోట్ల మేర ఆదాయం సమకూరుతోందని స్పష్టం చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం ద్వారా ఆర్టీసీ సంస్థ తీవ్ర నగదు కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటుంది.

అలాంటి వేళ.. ఈ పెంచిన బస్సు ఛార్జీల ద్వారా భారీగా అదనపు ఆదాయం సమకూరనుందని సంస్థ ఉన్నతాధికారులు స్పష్టం చేస్తున్నారు. మరోవైపు కర్ణాటకలోని ఆర్టీసీకి చెందిన నాలుగు సంస్థలు.. కర్ణాటక స్టేట్ రోడ్డు కార్పొరేషన్ (కేఎస్ఆర్టీసీ), కల్యాణ కర్ణాటక రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ (కేకేఆర్టీసీ), నార్త్ వెస్ట్ కర్ణాటక రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ (ఎన్‌డబ్యూకేఆర్టీసీ), బెంగళూరు మెట్రోపాలిటిన్ ట్రాన్స్ పోర్ట్



కార్పొరేషన్ (బీఎంటీసీ) సంస్థలకు చెందిన బస్సులకు ఈ ఛార్జీల పెంపు వర్తిస్తుందని అధికారులు పేర్కొన్నారు.

రాష్ట్రంలోని మహిళలకు శక్తి పథకం కింది ఉచిత బస్సు సౌకర్యాన్ని ప్రభుత్వం అందిస్తున్న సంగతి తెలిసిందే. గతేడాది జూన్‌లో తొలి వార్షికోత్సవం జరుపుకోంది. ఈ నేపథ్యంలో ప్రతి కార్పొరేషన్‌కు ఈ పథకం కింద రూ. 104 కోట్లుకు ప్రభుత్వం కేటాయించింది. అయితే ప్రభుత్వానికి ఈ పథకం కింద ప్రతి నెల రూ. 417 కోట్లు ఖర్చు అవుతోంది. ఈ నేపథ్యంలో ఆ నష్టాన్ని పుడ్చుకోవడానికి 15 శాతం మేర ఆర్టీసీ ఛార్జీలు పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది.

**మహాకుంభమేళా.. తెలుగు రాష్ట్రాల నుంచి ప్రత్యేక రైళ్లు**

ఇంకోవైపు ఈ ఛార్జీల పెంపుపై విమర్శలు వెల్లువెత్తుతోన్నాయి. పంచ భాగ్య పథకాల ముసుగులో ప్రభుత్వం ప్రజలపై భారం మోపిందంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బీవై విజయేంద్ర... తన ఎక్స్ ఖాతా వేదికగా ప్రభుత్వంపై పంచ్‌లతో విజృంభించారు. అలాగే అసెంబ్లీలో ప్రతిపక్ష నేత, బీజేపీ నాయకుడు ఆర్ అశోక్ సైతం ఈ అంశంపై ఇలా స్పందించారు.. మీరు రోజు రోజుకి ఒక్కో ధర పెంచుతూ కన్నడిగుల రక్తాన్ని పీల్చేస్తున్నారు. మీ ప్రభుత్వ దురాశతో కడుపు నింపేందుకు కన్నడిగులు ఇంకా ఎన్ని పన్నులు, ఫీజులు చెల్లించాలి? అంటూ ప్రభుత్వాన్ని ఆయన సూటిగా ప్రశ్నించారు.

# వరంగల్ బిడ్డకు అర్జున అవార్డు

**(1వపేజీ తరువాయి)**రాష్ట్రంలోని వరంగల్ జిల్లా పర్వతగిరి మండ లం కల్లెడ గ్రామంలో జన్మించారు. రైతన్నలకు సంక్రాంతి కానుక.. జనవరి 5 నుంచి రైతు భరోసా దరఖాస్తుల స్వీకరణ” దీప్తి జీవాంజి తన జీవితంలో అనేక సవాళ్లను ఎదుర్కొంది. అయినప్పటికీ, తన లక్ష్యంపై దృష్టి సారించి కష్టపడడం ద్వారా ఆమె అన్ని అడ్డంకులను అధిగమించింది. ఆమె తన కష్టాలను బలంగా మార్చుకుని, ప్రపంచానికి ఒక స్ఫూర్తిగా నిలిచింది.దీప్తి జీవాంజికు అర్జున అవార్డు రావడంపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. పారాలింపిక్స్‌లో భారత్ తరఫున కాంస్య పతకం సాధించిన తెలంగాణ యువ అథ్లెట్, వరంగల్ జిల్లా దీప్తి జీవాంజి విశిష్ట క్రీడా పురస్కారం అర్జున అవార్డు 2024 కు ఎంపిక కావడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు.

# తెలుగు అమ్మాయికి దక్కని ఖేల్‌రత్న..

**(1వపేజీ తరువాయి)**ప్రముఖ ఆర్చర్, తెలుగు తేజం వెన్నం జ్యోతి సురేఖకు మరోసారి అన్యాయం జరిగింది. నాలుగు సంవత్సరాలుగా ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న అవార్డుకు మొదటి స్థానంలో ఉన్నప్పటికీ ఆమెకు అవార్డు దక్కలేదు. ఈ సంవత్సరం కూడా కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ ఆమె పేరు ప్రతిపాదించలేదు. గతేడాది ఏషియన్ గేమ్స్‌లో 3 బంగారు పతకాలను సాధించిన ఏకైక క్రీడాకారిణి జ్యోతి సురేఖ. ఇప్పటివరకు 62 అంతర్జాతీయ మెడల్స్ సాధించిన ఈ తెలుగు అమ్మాయి పేరు తాజాగా ప్రకటించిన అవార్డు లిస్టులో లేకపోవడంపై క్రీడాభిమానులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. జ్యోతి సురేఖకు పురస్కారం రాకపోవడం వెనుక కారణాలను తెలుసుకొని న్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు ఆర్చరీ అభిమానులు.

# సంక్రాంతి కానుక..

**(1వపేజీ తరువాయి)**చేస్తుంది. నాలుగో తేదీన జరిగే మంత్రివర్గ సమావేశంలో దీనిపై తుది నిర్ణయం తీసుకోనుంది. అర్హులైన రైతులందరికీ భరోసా: రైతు భరోసా పథకం అమలు , విధి విధానాలపై మంత్రి వర్గ ఉపసంఘం చర్చించింది. పంటలు పండించే ప్రతి రైతుకు రైతు భరోసా పథకం వర్తింపజేయాలని నిర్ణయించారు. దీనివల్ల కౌలు రైతులు , పోడు భూములు సాగు చేస్తున్న రైతులు కూడా లబ్ధి పొందుతారు. రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించాలని నిర్ణయించారు. జనవరి 5 నుండి 7వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించే అవకాశం ఉంది. ఈ పథకాన్ని జనవరి 14వ తేదీ నుండి అమలు చేయాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మంత్రివర్గానికి సిఫార్సు చేయనున్నారు. మంత్రివర్గం ఆమోదం తర్వాత ఈ నిర్ణయాలు అధికారికంగా అమలులోకి వస్తాయి. రైతు భరోసా పథకం ముఖ్య ఉద్దేశం ఏమిటంటే రైతులకు పెట్టుబడి సహాయం అందించడడంతో పాటు వ్యవసాయ ఉత్పాదకతను పెంచడం తెలంగాణ ప్రభుత్వం ముఖ్య ఉద్దేశం. తద్వారా రైతుల ఆదాయం పెరుగుతుంది. వ్యవసాయ రంగం అభివృద్ధికి తోడ్పడుతుంది. ఈ రైతు భరోసా కింద రైతులకు ప్రతి ఏటా రెండు విడతలుగా రూ . 7500 పెట్టుబడి సాయం కింద అందించనుంది. సక్రాంతి నుంచి అమలు చేయాలన్న లక్ష్యంతో కసరత్తు చేస్తుంది.

# మను భాకర్, గుకేష్‌తో సహా నలుగురికి ఖేల్ రత్న అవార్డు

**(1వపేజీ తరువాయి)**రెండు పతకాలు గెలుచుకున్న తొలి ఇండియన్ అథ్లెట్‌గా నిలిచారు. అదే గేమ్స్‌లో హర్మన్‌ప్రీత్ నేతృత్వంలోని భారత హాకీ జట్టు వరుసగా రెండో కాంస్య పతకాన్ని సాధించింది. ఇక 18 ఏళ్ల గుకేశ్ గత ఏడాది చెస్ ఒలింపియాడ్‌లో చారిత్రాత్మ క స్వర్ణం సాధించాడు.అవార్డ్ గ్రహీతలకు రాష్ట్రపతి భవన్‌లో 17 జనవరి, 2025 (శుక్రవారం) ప్రత్యేకంగా ఏర్పాటు చేసి భారత రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డులను ఇవ్వనున్నారు.

# ఈడీ విచారణకు బీఎల్ఎన్ రెడ్డి డుమ్మా

**(1వపేజీ తరువాయి)**ఫార్ములా ఈ కారు రేసు కేసులో హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి గురువారం ఈడీ విచారణకు హాజరు కాలేదు. తనకు కొంత సమయం కావాలని ఆయన ఈ మెయిల్ ద్వారా ఈడీ అధికారులను కోరారు.

# ఆమరణ నిరాహార దీక్షకు దిగిన ప్రశాంత్ కిషోర్

**పాట్నా-నవభూమి:** ఎన్నికల వ్యూహకర్త, జన్ సూరజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిషోర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. బిహార్ సివిల్స్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ రద్దు చేయ్యాలని డిమాండ్ చేస్తున్న నిరుద్యోగులకు మద్దతుగా ఆయన గురువారం ఆమరణ నిరాహార దీక్షకు దిగారు. బిహార్ ప్రభుత్వం ఇటీవల ఇంటిగ్రేటెడ్ కంబైన్డ్ కాంపిటేటివ్(ప్రిలిమినరీ) ఎగ్జామినేషన్ 2024ను బిహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించింది. అయితే ఈ పరీక్ష పేపర్ లీక్ అయిందంటూ నిరుద్యోగులు గత కొద్ది రోజులుగా ఆందోళన చేపట్టారు. వీరి ఆందోళనను ప్రభుత్వం ఉక్కు పాదంతో అణిచివేసేందుకు ప్రయత్నిస్తోంది.

అందులోభాగంగా ఆదివారం నిరుద్యోగులు చేపట్టిన ఆందోళనకారులపై జల ఫిరంగులును ప్రయోగించడంతోపాటు పోలీసులు లాఠీ ఛార్జ్ చేశారు. నిరుద్యోగులపై పోలీసులు ఈ విధంగా వ్యవహరించడంతో ప్రభుత్వంపై ప్రశాంత్ కిషోర్ మండిపడ్డారు. ఈ సందర్భంగా ప్రభుత్వ తీరును ఆయన ఖండించారు. నిరుద్యోగులకు మద్దతుగా జనవరి 2 వ తేదీన తాను ఆమరణ నిరాహార దీక్ష చేపడతానని ఆదివారం అంటే.. డిసెంబర్ 29వ తేదీన ప్రశాంత్ కిషోర్ ప్రకటించారు.


మరోవైపు పాట్నాలోని గాంధీ మైదానంలో విద్యార్థులను నిరసన చేసేందుకు ప్రేరేపించారనే ఆరోపణల నేపథ్యంలో ప్రశాంత్ కిషోర్‌తోపాటు పలువురిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

ఇక ఆదివారం రాత్రి పోలీసులు నిరుద్యోగులపై లాఠీఛార్జి చేస్తున్న సమయంలో ప్రశాంత్ కిశోర్ అక్కడి నుంచి వెళ్లి పోతున్న వీడియోలు.. సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ నేపథ్యంలో అటు విద్యార్థులకు, ఇటు ప్రశాంత్ కిషోర్ మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. తమపై పోలీసులు లాఠీఛార్జి చేస్తున్నప్పుడు అక్కడి నుంచి ఎందుకు వెళ్లిపోయారంటూ ప్రశాంత్ కిషోర్‌ని నిరుద్యోగులు సూటిగా ప్రశ్నించారు.

ఆ క్రమంలో నిరసన ప్రాంతం నుంచి వెంటనే వెళ్లిపోవాలని డిమాండ్ చేస్తూ.. ప్రశాంత్ కిశోర్‌కి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున వారు నినాదాలు చేపట్టారు. అయితే అభ్యర్థుల ఆరోపణలపై ప్రశాంత్ కిషోర్ స్పందించారు. వారి ఆరోపణలను ఆయన ఖండించారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
3
హైదరాబాద్
శుక్రవారం
03 । జనవరి । 2025

# ప్రార్థనా స్థలాల చట్టం అమలుపై ఎంపీ



**న్యూఢిల్లీ-నవభూమి::** 1991 నాటి ప్రార్థనా స్థలాల చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కోరుతూ ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఓవైసీ దాఖలు చేసిన పిటీషన్‌పై విచారణ చేపట్టేందుకు సుప్రీంకోర్టు ఇవాళ అంగీకారం తెలిపింది. 1947, ఆగస్టు 15వ తేదీ నాడు మతపరమైన స్థలాల అంశంలో ఎటువంటి చట్టం అమలులో ఉందో,



అదే తరహా విధానాన్ని మెయిన్‌టేన్ చేయాలని ఆ పిటీషన్‌లో కోరారు. చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేసులో విచారణ చేపట్టింది. ప్రార్థనా స్థలాలకు చెందిన కేసులతో లింకున్న వాటికి అసద్ పిటీషన్‌ను జోడించాలని సుప్రీం ఆదేశించింది. ఫిబ్రవరి 17వ తేదీ ఆ పిటీషన్‌పై విచారణ జరిగే అవకాశాలు ఉన్నాయి. ఎంపీ అసదుద్దీన్ తరపున అడ్వకేట్ నిజాం పాషా వాదించారు.

## శరద్ పవార్, తన కుమారుడు కలవాలని దేవుడ్ని ప్రార్థించా: అజిత్ పవార్ తల్లి



**ముంబై - నవభూమి:** మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ తల్లి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎన్సీపీ (ఎస్పీ) చీఫ్ శరద్ పవార్, తన కుమారుడు మళ్లీ కలవాలని దేవుడ్ని ప్రార్థించినట్లు తెలిపారు. తన ప్రార్థనలు ఫలిస్తాయని ఆశిస్తున్నట్లు చెప్పారు. కొత్త ఏడాది తొలి రోజైన బుధవారం అజిత్ పవార్ తల్లి ఆశా-తాయ్ పవార్, పంధర్‌పూర్‌లోని ప్రసిద్ధ విఠల్, రుక్మిణీ ఆలయాన్ని సందర్శించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. తన కుమారుడు, విడిపోయిన శరద్ పవార్ మధ్య మళ్లీ సయోధ్య కుదరాలని విఠల్ స్వామిని ప్రార్థించినట్లు తెలిపారు. 'పవార్ కుటుంబంలో ఉన్న మనస్తాపాలన్నీ తొలగిపోవాలని నేను ప్రార్థించా. అజిత్, శరద్ పవార్ మళ్లీ కలవాలని నేను ప్రార్థించా. నా ప్రార్థనలు ఫలిస్తాయని ఆశిస్తున్నా' అని అన్నారు.కాగా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో సత్తా చాటిన తర్వాత అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ, ప్రత్యర్థి శరద్ పవార్ వర్గాన్ని ఏకతాటిపైకి తెచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో శరద్ పవార్‌తో తన కుమారుడు మళ్లీ కలవాలని అజిత్ పవార్ తల్లి ఆశా-తాయ్ పవార్ బహిరంగంగా ప్రస్తావించడం ప్రాధాన్యత సంతరించుకున్నది. ఎన్సీపీలో కీలక నేత ప్రఫుల్ పటేల్ కూడా దీనిపై స్పందించారు. 'శరద్ పవార్ మాకు దేవుడు లాంటివారు. పవార్ కుటుంబం ఏకమైతే నేను చాలా సంతోషిస్తా' అని మీడియాతో అన్నారు.

## బెంగాల్‌లో చొరబాట్లకు కేంద్రం పాత్ర.. బంగ్లాదేశీయులను బీఎస్ఎఫ్ అనుమతిస్తోంది: మమతా బెనర్జీ




**కోల్‌కతా-నవభూమి:** పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ సంచలన వ్యాఖ్యలు చేశారు. తమ రాష్ట్రంలోకి చొరబాట్లకు కేంద్ర ప్రభుత్వం ముఖ్య పాత్ర పోషిస్తున్నదని విమర్శించారు. అందుకే బంగ్లా దేశీయుల చొరబాట్లను బీఎస్ఎఫ్ అనుమతిస్తున్నదని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వానిది 'నీచమైన బ్లూప్రింట్' అని మండిపడ్డారు. బంగ్లాదేశ్ నుంచి చొర బాట్లు బెంగాల్‌లో శాంతికి విఘాతం కలిగిస్తోందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇటీవల ఆరోపిం చారు. అలాగే ఓటు బ్యాంకు కోసం బంగ్లాదేశీయులకు సంబంధిత పత్రాలను టీఎంసీ అందజేస్తున్నదని, వారి చొరబాట్లకు సహకరిస్తున్నదని బీజేపీ విమర్శిం చింది.కాగా, గురువారం అధికారులతో సమావేశం సందర్భంగా సీఎం మమతా బెనర్జీ ఈ ఆరోపణలపై స్పందించారు. రాష్ట్రాన్ని అస్థిరపరిచేందుకు బంగ్లాదేశ్ నుంచి చొరబాట్లను కేంద్ర బలగాలు అనుమతిస్తు న్నాయని ఆరోపించారు. కేంద్రం 'నీచమైన బ్లూప్రింట్' అమలు చేస్తున్నదని విమర్శించారు. 'వివిధ ప్రాంతాల నుంచి బెంగాల్‌లోకి చొరబాట్లను బీఎస్ఎఫ్ అనుమతిస్తోంది. మహిళలను చిత్రహింసలకు గురిచేస్తోంది. సరిహద్దులను టీఎంసీ కాపాడటం లేదు. సరిహద్దు మా చేతుల్లో లేదు. కాబట్టి చొరబాట్లను టీఎంసీ అనుమతించిందని ఎవరైనా ఆరోపిస్తే, అది బీఎస్ఎఫ్ బాధ్యత అని నేను ఎత్తి చూపుతా' అని అన్నారు.మరోవైపు సరిహద్దులో చొరబాట్ల గురించి రాష్ట్ర పోలీసులతో పాటు కేంద్రం వద్ద కూడా సమాచారం ఉందని మమతా బెనర్జీ తెలిపారు. డీజీపీ రాజీవ్ కుమార్‌తోపాటు స్థానిక వర్గాల నుంచి తనకు సమాచారం అందిందని చెప్పారు. దీని గురించి కేంద్రానికి ఘాటుగా లేఖ రాస్తానని అన్నారు. అలాగే చొరబాట్లను బీఎస్ఎఫ్ అనుమతించే ప్రాంతాలను గుర్తించి దర్యాప్తు చేయాలని డీజీపీని ఆదేశిస్తానని స్పష్టం చేశారు.కాగా, పొరుగున ఉన్న బంగ్లాదేశ్‌లో శాంతి నెలకొనాలని ఆశిస్తున్నట్లు మమతా బెనర్జీ తెలిపారు. 'మాకు శత్రుత్వం లేదు. కానీ గూండాలను ఇక్కడకు అనుమతిస్తున్నారు. వారు నేరాలకు పాల్పడి సరిహద్దు దాటి తిరిగి వస్తున్నారు. ఈ చొరబాట్లను బీఎస్ఎఫ్ అనుమతిస్తోంది. ఇందులో కేంద్రం పాత్ర కూడా ఉంది' అని అన్నారు. బెంగాల్‌లో ఉగ్రవాద కార్యకలాపాలకు ఆజ్యం పోసే ప్రయత్నం ఎవరైనా చేస్తే నిరసనలు తప్పవంటూ కేంద్రాన్ని హెచ్చరించారు.

## శబరిమలలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు.. 3.4 లక్షల చెట్లు కూల్చేస్తేనే !



**తిరువనంతపురం:నవభూమి:**శబరిమల సమీపంలో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాన్ని నిర్మించేందుకు ప్రణాళికలు వేశారు. అయితే ఆ విమానాశ్రయం కోసం సుమారు 3.4 లక్షల చెట్లను తొలగించాల్సి ఉంటుందని కొట్టాయం జిల్లాశాఖ ఓ నివేదికను తయారు చేసింది. దీని కోసం సోషల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ నివేదికను రూపొందించారు. ఒకవేళ ఎయిర్‌పోర్టు నిర్మిస్తే సుమారు 353 కుటుంబాలను తరలించాల్సి వస్తుందని రిపోర్టులో పేర్కొన్నారు.
ఎయిర్‌పోర్టు నిర్మాణం కోసం 3.3 లక్షల రబ్బరు, 2492 టేకు, 2247 వైల్డ్ జాక్, 1131 జాక్‌ఫ్రూట్, 828 మహోగని, 184 మామిడి చెట్లను తొలగించాల్సి ఉంటుంది. చెట్లతో పాటు ఆ ప్రాంతంలో ఉన్న ఏడు మతపరమైన ప్రదేశాలను మార్చాల్సి వస్తోందని రిపోర్టులో తెలిపారు. శబరిమల గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టు ద్వారా 347 కుటుంబాలు నేరుగా నష్టపోనున్నారు. దీంట్లో 238 కుటుంబాలు చెరువెల్లి ఎస్టేట్‌లో పనిచేస్తున్నారు. ఇక్కడే చెరువెల్లి జాతి ఆవు కూడా కనిపిస్తుంది. ఒకవేళ ఎస్టేట్‌ను మార్చేస్తే, అప్పుడు ఆవుల పరిస్థితి దయనీయంగా ఉంటుందని రిపోర్టులో వెల్లడించారు. శబరిమల విమానాశ్రయం కోసం 1039.876 హెక్టార్ల భూమి అవసరం ఉంటుంది. ఆ భూమిని మణిమాల, ఎరుమేలి సౌత్ గ్రామాల నుంచి సేకరించనున్నారు. శబరిమల యాత్రికులు, ఎన్ఆర్ఐలు, పర్యాటకులు, ఇతర ప్రయాణికుల ఉద్దేశంతో కేఎస్ఐడీసీ ప్రాజెక్టును చేపట్టనున్నట్లు తెలిపారు. శబరిమల ఎయిర్‌పోర్టుతో ట్రావెన్‌కోర్ యాత్రా స్థలాలకు వెళ్లే మార్గాలకు దారి సులువు అవుతుంది. వావరు మసీదు, మారమన్ కన్వెన్షన్, ఎటుమన్నూర్ మహాదేవ ఆలయం లాంటి ప్రదేశాలకు యాక్సిస్ పెరుగుతుంది. స్థానికంగా ఆర్థిక వ్యవస్థ బలపడనున్నది. టూరిస్టుల సంఖ్య పెరగనున్నది. కుమరొక్కం బ్యాక్‌వాటర్స్, మున్నార్ హిల్ స్టేషన్స్, గావి ఫారెస్ట్, టెక్కడీ వైల్డ్‌లైఫ్ సాంక్చురీ, పెరియార్ టైగర్ రిజర్వ్, ఇడుక్కి డ్యామ్‌కు లింకు రోడ్డు ఈజీ అవుతుంది.

## చిన్మయ్ కృష్ణ దాస్‌కు బెయిల్ నిరాకరించిన బంగ్లాదేశ్ కోర్టు



**న్యూఢిల్లీ-నవభూమి:** బంగ్లాదేశ్ ఇస్కాన్ నేత చిన్మయ్ కృష్ణ దాస్ బ్రహ్మచారికి బెయిల్ నిరాకరించారు. చిట్టగ్రామ్ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి మహమ్మద్ సైఫుల్ ఇస్లామ్ బెయిల్‌ను తిరస్కరిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఇరు పక్షాల నుంచి సుమారు 30 నిమిషాల పాటు వాదనలు విన్న తర్వాత ఆయన తీర్పు వెలువరించారు. బెయిల్ కోసం హైకోర్టులో అప్పీల్ చేసుకోనున్నట్లు చిన్మయ్ తరపు న్యాయవాది అపూర్వ కుమార్ భట్టాచార్జీ తెలిపారు.అపూర్వ నేతృత్వంలోని సుమారు 11 మంది సుప్రీంకోర్టు లాయర్లు.. ఇవాళ మెట్రోపాలిటన్ కోర్టుకు వెళ్లారు. న్యాయ బృందం తమ వాదనలను బలంగానే వినిపించినా.. కోర్టు మాత్రం చిన్మయ్‌కు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది. నవంబర్ 25వ తేదీన చిన్మయ్ కృష్ణ దాస్‌పై దేశద్రోహం కేసు నమోదు అయ్యింది. ఆయన్ను హజ్రత్ షాజలాల్ అంతర్జాతీయ విమానాశ్రయంలో అరెస్టు చేసిన విషయం తెలిసిందే.

## మహా కుంభమేళాలో భక్తులే లక్ష్యంగా బెదిరింపులు.. అప్రమత్తమైన యూపీ పోలీసులు



**న్యూఢిల్లీ-నవభూమి:** జనవరి 13 నుంచి ప్రారంభమయ్యే మహా కుంభమేళా కు ఉత్తర ప్రదేశ్‌లోని గంగ, యమున, సరస్వతి (అంతర్వాహిని) నదుల సంగమ ప్రదేశం ప్రయాగ్‌రాజ్ ముస్తాబవుతోంది. మహా కుంభమేళాకు తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. అయితే, ఈ కుంభమేళాకు బాంబు బెదిరింపులు రావడం ప్రస్తుతం కలకలం రేపుతోంది. ఓ ఎక్స్ యూజర్ ఈ బెదిరింపులకు పాల్పడ్డాడు. మతపరమైన ఈ కార్యక్రమానికి హాజరయ్యే కనీసం 1,000 మందిని లక్ష్యంగా చేసుకొని బెదిరింపులకు పాల్పడ్డాడు. వెంటనే అప్రమత్తమైన యూపీ పోలీసులు సదరు ఎక్స్ యూజర్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ మేరకు దర్యాప్తు చేపట్టారు.కాగా, మహా కుంభమేళాకు ప్రయాగ్‌రాజ్ సిద్ధమవుతోంది. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకూ 45 రోజుల పాటు నిర్వహించనున్న ఈ ఉత్సవానికి పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కుంభమేళాలో 45 కోట్లమంది భక్తులు పాల్గొని గంగాస్నానం ఆచరిచేం అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో యూపీ ప్రభుత్వం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తోంది. దీనిలో పాల్గొనే భక్తుల సౌకర్యం కోసం 1,60,000 టెంట్లు, 1,50,000 మరుగుదొడ్లను ఏర్పాటు చేస్తున్నారు. 15,000 మంది పారిశుద్ధ్య కార్మికులు పని చేస్తారు. 1,250 కిలోమీటర్ల పైప్‌లైనును సిద్ధం చేస్తున్నారు. 67 వేల ఎల్ఈడీ లైట్లు, 2 వేల సోలార్ లైట్లు, 3 లక్షల మొక్కలు ఏర్పాటవుతున్నాయి. కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత కెమెరాలు, ఆర్ఎఫ్ఐడీ రిస్ట్‌బ్యాండ్స్, యాప్ ట్రాకింగ్‌లతో భక్తులను లెక్కిస్తారు.

## ట్రాఫిక్‌జామ్‌లో ఆసియాలోనే బెంగళూరు టాప్..
# ఏడాదికి 132 గంటలు రోడ్డుపైనే..!



**బెంగళూరు-నవభూమి:** మన దేశంలో ట్రాఫిక్ జామ్ అంటే ముందుగా గుర్తొచ్చేది కర్ణాటక రాజధాని బెంగళూరు మహానగరమే. స్వల్ప దూరానికే గంటలు గంటలు వేచి చూడటం నగర పౌరులకు నిత్యం అనుభవమే. వాహనాల ట్రాఫిక్‌తో ప్రయాణం నరకప్రాయంగా ఉండే నగరాల జాబితాలో బెంగళూరుది దేశంలోనే అగ్రస్థానం. ఇప్పుడు ట్రాఫిక్ జామ్ పరంగా ఆసియాలోనే టాప్ 10 నగరాల జాబితాలో బెంగళూరు మొదటి స్థానంలో నిలిచింది. టామ్‌టామ్ ట్రాఫిక్ ఇండెక్స్ 2023 ప్రకారం.. ఆసియాలోనే అత్యంత రద్దీగా ఉండే టాప్ 10 నగరాల జాబితాలో బెంగళూరు తొలి స్థానంలో నిలిచింది. ఇక్కడ పీక్ అవర్స్‌లో కేవలం 10 కిలోమీటర్ల దూరానికే ఏకంగా 28 నిమిషాల 10 సెకన్ల సమయం పడుతుంది. అంటే ఈ టెక్‌హబ్‌లోని నివాసితులు ఏటా దాదాపు 132 గంటలపాటు ట్రాఫిక్ జామ్‌లోనే చిక్కుకుపోతారు.అందుకు కారణంగా బెంగళూరులో రద్దీకి తోడు నగరం వేగంగా విస్తరిస్తుండటమే. దక్షిణ, ఉత్తర భారతదేశంలోని చాలా రాష్ట్రాల ప్రజలు ఎక్కువగా బెంగళూరుకే వెళ్తుంటారు. ఐటీ కంపెనీల్లో ఉద్యోగాలు చేస్తూ అక్కడే నివసిస్తుంటారు. దీంతో పట్టణం కూడా బాగా విస్తరిస్తోంది. మరోవైపు ఈ సిలికాన్ సిటీలో ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టేందుకు పాలకులు ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలితం రావడం లేదు. నగర రోడ్లలో ప్రయాణం నరకయాతంగా మారిపోయింది. ఇక పీక్స్ అవర్స్, హాలిడేస్‌లో ట్రాఫిక్‌ను తప్పించుకోవడం పెద్ద టాస్క్‌గా మారింది.ఇక ఈ జాబితాలో బెంగళూరు తర్వాత పూణె రెండో స్థానంలో నిలిచింది. ఇక్కడ 10 కిలోమీటర్ల దూరానికి 27 నిమిషాల 50 సెకన్ల సమయం పడుతోంది. ఆ తర్వాత ఫిలిప్పీన్స్‌లోని మనీలా (27 నిమిషాల 20 సెకన్లు) , తైవాన్‌లోని తైచుంగ్ (26 నిమిషాల 50 సెకన్లు), జపాన్‌లోని సప్పోరో (26 నిమిషాల 50 సెకన్లు), తైవాన్‌లోని (26 నిమిషాలు), జపాన్‌లోని నగోయా (24 నిమిషాల 20 సెకన్లు), ఇండొనేషియాలోని జకార్తా (23 నిమిషాల 20 సెకన్లు) తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.టామ్‌టామ్ ట్రాఫిక్ సూచిక 6 ఖండాల్లోని 55 దేశాల్లో ఉన్న 387 నగరాల మీద రీసెర్చ్ చేసి నివేదిక విడుదల చేసింది. నగరాల్లో సగటు ప్రయాణ సమయం, ఇంధన ఖర్చులతోపాటు మరికొన్ని అంశాలను ఆధారంగా చేసుకొని నివేదికను సిద్ధం చేసింది. ఇక ప్రపంచ వ్యాప్తంగా చూస్తే యూకేలోని లండన్ అత్యంత నెమ్మదిగా వాహనాలు కదిలే నగరంగా నిలిచింది. ఇక్కడ సగటున 10 కిలోమీటర్ల దూరానికి 37 నిమిషాల 20 సెకన్ల సమయం పడుతుంది.

## బీహార్ గవర్నర్‌గా ఆరిఫ్ మొహమ్మద్ ఖాన్ ప్రమాణ స్వీకారం



**న్యూఢిల్లీ-నవభూమి:** బీహార్, కేరళ రాష్ట్రాలకు కొత్తగా నియమితులైన గవర్నర్లు ఇవాళ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకూ కేరళ గవర్నర్‌గా బాధ్యతలు నిర్వర్తించిన ఆరిఫ్ మొహమ్మద్ ఖాన్ .. తాజాగా బీహార్ గవర్నర్‌గా ప్రమాణం చేశారు. అదేవిధంగా ఇన్ని రోజులూ బీహార్ గవర్నర్ గా పనిచేసిన రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ కేరళ గవర్నర్‌గా గురువారం ప్రమాణం చేశారు.

దేశ రాజధాని ఢిల్లీ లో దట్టమైన పొగమంచు ఆవహించింది. గురువారం ఉదయం ఢిల్లీ సహా పొరుగు రాష్ట్రాల్లో దట్టంగా పొగ కమ్మేసింది. దీంతో విజిబిలిటీ దాదాపు సున్నాకి పడిపోయింది. ముందు వెళ్తున్న వాహనాలు కనిపించని పరిస్థితి. వాహనదారులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

## ఢిల్లీని కమ్మేసిన పొగమంచు.. 80కిపైగా విమానాలు ఆలస్యం



**న్యూఢిల్లీ-నవభూమి:**ప్రమాదకర స్థాయిలో కొనసాగుతున్న వాయు కాలుష్యానికి తోడు పొగమంచు రాజధాని వాసులను మరింత ఇబ్బందులకు గురిచేస్తోంది. ఉదయం 10 గంటలైనా సూర్యుడు కనిపించని పరిస్థితి. గురువారం ఉదయం ఢిల్లీలో ఉష్ణోగ్రతలు 7.6 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయాయి. పొగమంచు వల్ల ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌లో విమాన రాకపోకలపై తీవ్ర ప్రభావం పడింది . సాధారణంగా రన్‌వే విజిబిలిటీ 200 నుంచి 500 మీటర్ల మధ్య ఉంటుంది. అయితే, సాధారణ దృశ్యమానత ఇవాళ ఉదయం సున్నాకు పడిపోయింది. దీంతో ఢిల్లీకి రాకపోకలు సాగించే దాదాపు 80కిపైగా విమాన సర్వీసులకు అంతరాయం ఏర్పడుతోంది. ఫ్లైట్‌రాడార్24 ప్రకారం.. కనీసం 80 విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. ఇప్పటి వరకూ ఐదు విమానాలు రద్దయ్యాయి.

## 2026 తర్వాత కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం కొనసాగడం కష్టమే : సంజయ్ రౌత్



**ముంబై - నవభూమి:** కేంద్రంలోని ఎన్డీయే సర్కార్‌పై శివసేన (యూబీటీ) ఎంపీ సంజయ్ రౌత్ కీలక వ్యాఖ్యలు చేశారు. 2026 తర్వాత కేంద్రంలో మోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం మనుగడ కొనసాగించడం కష్టమేనని వ్యాఖ్యానించారు. మోదీ తన పదవీకాలాన్ని కూడా పూర్తి చేసుకోలేకపోవచ్చని అనుమానం వ్యక్తం చేశారు.గురువారం ఉదయం మీడియాతో సంజయ్ రౌత్ మాట్లాడుతూ.. '2026 తర్వాత కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం మనుగడ సాగిస్తుందో..? లేదో..? అనే సందేహం నా మదిలో ఉంది. మోదీ తన పదవీకాలాన్ని పూర్తి చేయకపోవచ్చని నేను భావిస్తున్నాను. కేంద్ర ప్రభుత్వంలో అస్థిరత ఏర్పడితే.. మహారాష్ట్రలోనూ ఆ ప్రభావం కనిపిస్తుంది' అని సంజయ్ రౌత్ వ్యాఖ్యానించారు.

## ఢిల్లీ రైల్వే స్టేషన్‌లో వీల్‌చైర్ సేవలకు ఎన్నారై నుంచి రూ.10వేలు వసూలు.. పోర్టర్ లైసెన్స్ రద్దు




నడవలేని స్థితిలో ఉన్న వారికి, వృద్ధులకు రైల్వే స్టేషన్లలో వీల్‌చైర్ సదుపాయం ఉచితంగా ఉంటుందన్న విషయం తెలిసిందే. అయితే, ఓ ఎన్నారైకు వీల్‌చైర్ సేవలు అందించినందుకు గానూ ఓ పోర్టర్ రూ.10 వేలు వసూలు చేసిన ఘటన తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ ఘటన డిసెంబర్ 28వ తేదీన చోటు చేసుకుంది. ఈ వ్యవహారంపై నార్తర్న్ రైల్వే తీవ్రంగా స్పందించింది. సదరు పోర్టర్ లైసెన్స్‌ను రద్దు చేయడంతోపాటు విచారణకు ఆదేశించింది. అంతేకాకుండా ఎన్నారై ప్రయాణికుడి నుంచి వసూలు చేసిన డబ్బుల్లో 90 శాతం వెనక్కి ఇచ్చేయాల్సిందిగా ఆదేశించింది.
ఢిల్లీలోని హజ్రత్ నిజాముద్దీన్ రైల్వే స్టేషన్‌లో (%ఖుఓతీఫ్ చీఱఓఖుఎబఎఎఱఅ తీఖుఅశ్రీఖుఎ ర్ఫ్‌ఆశీఅ%) వీల్‌చైర్ సేవలు అందించినందుకు గానూ ఎన్నారై నుంచి పోర్టర్ రూ.10 వేలు వసూలు చేశాడుఅయితే, రైల్వే స్టేషన్లలో వీల్‌చైర్ సేవలు ఉచితం అని తెలుసుకున్న ఎన్నారై కుమార్తె పాయల్ రైల్వే అధికారులకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదును స్వీకరించిన రైల్వే అధికారులు సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా సదరు పోర్టర్‌ను గుర్తించారు. అతడు వసూలు చేసిన సొమ్ములో 90 శాతం అంటే.. రూ.9వేలు వెనక్కి తీసుకుని ఎన్నారై ప్రయాణికుడికి అందించారు.ఈ మేరకు పోర్టర్ లైసెన్స్‌ను కూడా రద్దు చేశారు. ఇలాంటి ఘటనలు సహించబోమని నార్తర్న్ రైల్వేస్ స్పష్టం చేసింది. పోర్టర్ నుంచి బ్యాడ్జ్‌ను ఢిల్లీ డివిజన్ వెనక్కి తీసుకున్నట్లు వెల్లడించింది. ప్రయాణికుల ప్రయోజనాలకే తమ మొదటి ప్రాధాన్యత అని స్పష్టం చేసింది. ఇలాంటి ఘటనలు రైల్వే ప్రతిష్ఠను దిగజారుస్తాయని, ప్రయాణికుల నమ్మకాన్ని వమ్ముచేస్తాయని పేర్కొంది. ఇలాంటి సమస్యలు ఏవైనా ఎదురైతే 139 ద్వారా తమకు ఫిర్యాదు చేయాలని ప్రయాణికులకు సూచించింది.

## భార్యతో గొడవ.. బావిలో పడ్డ భర్త.. కాపాడబోయి మరో నలుగురు మృతి



**హజారీబాగ్:-నవభూమి:**జారండ్‌లోని హజారీబాగ్ జిల్లాలో భార్యాభర్తల ఘర్షణ ఐదుగురి ప్రాణాలు తీసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, బిష్ణుగఢ్ సమీపంలోని చర్హిలో సుందర్ కుర్మలి (27) తన భార్య రూపా దేవితో ఘర్షణ పడ్డారు. కోపోద్రిక్తుడైన సుందర్ తన బైక్‌ను వేగంగా నడుపుకుంటూ వెళ్లి, బావిలో పడిపోయారు.ఆయనను కాపాడటం కోసం ఒకరి తర్వాత మరొకరు నలుగురు బావిలో దిగారు. సుందర్‌తోపాటు ఆ నలుగురు కూడా ప్రాణాలు కోల్పోయారు. వీరి మృతదేహాలను పోస్ట్‌మార్టంకు పంపించారు.

## ట్రక్కును ఢీ కొట్టిన బస్సు.. 30 మందికి గాయాలు



**న్యూఢిల్లీ-నవభూమి:** రాజస్థాన్ ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. దౌసా జిల్లాలో ఓ బస్సు ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో 30 మందికి గాయాలయ్యాయి. ఢిల్లీ - ముంబై ఎక్స్‌ప్రెస్‌వేపై గురువారం తెల్లవారు జామున ఈ ఘటన చోటు చేసుకుంది.బస్సు 45 మంది ప్రయాణికులతో ఉజ్జయిని నుంచి ఢిల్లీకి వెళ్తోంది. ఈ క్రమంలో దౌసా జిల్లాలోకి రాగానే బస్సు ప్రమాదానికి గురైంది. ఓ ట్రక్కును బలంగా ఢీ కొట్టింది . ఈ ఘటనలో 30 మందికి గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. వారిలో 10 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. దట్టమైన పొగ మంచు కారణంగానే ఈ ప్రమాదం సంభవించినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఒక్కడినే ప్రేమించిన ఇద్దరు అమ్మాయిలు.. విషయం తెలిసి ఏం చేశారంటే?




**లక్నో- నవభూమి:**ఇద్దరు అమ్మాయిలుఒకే అబ్బాయిని ప్రేమించారు. ఆలస్యంగానైనా విషయం వారికి తెలిసింది. ఇంకేముంది నా లవర్‌ను వల్లో వేసుకుంటామా అంటూ జుట్లుజుట్లు పట్టుకుని కొట్టుకున్నారు. పిడిగుద్దులు గుద్దుకున్నారు. వారిని ఆపేందుకు స్నేహితులు ప్రయత్నించినా ఫలించలేదు. చివరికి పెద్దలు జోక్యం చేసుకుని అతి కష్టంమీద వారిద్దరిని విడిపించిన ఘటన ఉత్తరప్రదేశ్‌లోని బాఘ్‌పట్ జిల్లా సరాయ్ ప్రాంతంలో జరిగింది.సింఘౌలి పోలీస్ స్టేషన్ పరిధిలోని సరాయ్ ప్రాంతంలో ఉన్న ఓ స్కూల్‌కు చెందిన ఇద్దరు అమ్మాయిలు.. అదే పాఠశాలలో చదువుతున్న ఒకే అబ్బాయిని ప్రేమించారు. తామిద్దరం ఒక్కడినే ప్రేమిస్తున్నామని తెలుసుకున్న వారు.. స్కూల్ నుంచి ఇంటికి వెళ్తూ గొడవకు దిగారు. స్కూల్ యూనిఫామ్ ఉన్నామన్న విషయాన్ని మరికి ఒకరిపై ఒకరు పిడిగుద్దులతో విరుచుకుపడ్డారు. జుట్లు పట్టుకుని కొట్టుకున్నారు. తోటి విద్యార్థినులు వారిని ఆపేందుకు ప్రయత్నించినా వారి తరం కాలేదు. దీంతో ఇదంతా చూస్తున్న స్థానికులు వారిని విడిపించారు. విషయం తెలుసుకుని నవ్వుకున్నారు. ఇదంతా అక్కడి ఓ షాప్‌లో ఉన్న సీసీటీవీ కెమెరాలో రికార్డయింది. మంగళవారం సాయంత్రం ఈ ఘటన చోటుచేసుకున్నది. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నది.కాగా, అమ్మాయిల గొడవపై సింఘౌలి పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వో స్పందిస్తూ.. ఇప్పటివరకు తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని చెప్పారు. ఈ వీడియో ఘటనపై దర్యాప్తు చేస్తున్నామని, కారణం ఏంటో తెలుసుకుంటామని వెల్లడించారు. ఎవరైనా ఫిర్యాదు చేస్తే బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు.

## ఆస్ట్రేలియా పేరెంట్ వీసాకు 31 ఏండ్ల నిరీక్షణ

**న్యూఢిల్లీ-నవభూమి:** ఆస్ట్రేలియా పేరెంట్ వీసాలకు రోజురోజుకూ డిమాండ్ పెరుగుతున్నది. దీనితో పాటు దాని నిరీక్షణ సమయం కూడా అనూహ్యంగా పెరిగిపోయింది. ఆస్ట్రేలియా జనరల్ పేరెంట్ వీసా కోసం 31 ఏండ్లు, కాంట్రిబ్యూటరీ పేరెంట్ వీసా కోసం 14 ఏండ్లు నిరీక్షించాల్సి ఉందని తాజా నివేదిక తెలియజేసింది. దీంతో ఈ వీసా




కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో గత మూడేండ్లలో 2300 మంది మరణించినట్టు ఆస్ట్రేలియా హోం శాఖ తెలిపింది. ఆస్ట్రేలియా పేరెంట్ వీసాలకు డిమాండ్ బాగా పెరగడంతో దీని సంఖ్యను ఏడాదికి 4500 నుంచి 8500కు పెంచారు. అయితే ఇవి ఏ మూలకూ సరిపోవడం లేదు. వీటి కోసం వచ్చే దరఖాస్తులు మాత్రం అనూహ్యంగా పెరిగిపోతున్నాయి. 2023లో వీటి దరఖాస్తులు 1.5 లక్షలకు చేరుకున్నట్టు అధికారులు తెలిపారు.



## ధనుర్మాసంలో శివ వ్రతం

ధనుర్మాసంలో 'తిరుప్పావై' పాశురాలకు ఉన్న ప్రాధాన్యత సర్వవిదితం. ఆండాళ్ పాడిన ఆ పాశురాలను వైష్ణవ సంప్రదాయానికి పట్టుకొమ్మలుగా భావిస్తారు. కాగా అదే కోవలోకి వచ్చే శైవ పాశురాలు కూడా ఉన్నాయి. అవే మాణిక్య వాచకర్ రచించిన 'తిరువెంబావై' పాశురాలు. మాణిక్య వాచకర్ శివుడికి మహా భక్తుడు. దివ్య భక్తిపూరితమైన 'తిరువాసగం'ను ఆయన చెబుతూ ఉంటే... సాక్షాత్తూ శివుడే వాటిని రాశాడని ప్రతీతి. తిరుప్పావై – మార్గళి (శ్రీ) వ్రతం గురించి వివరిస్తే, తిరువెంబావై 'శివవ్రతా'న్ని ప్రబోధిస్తుంది. ధనుర్మాస ఉషోదయ కాలంలో... శివవ్రతంలో భాగంగా చల్లని నీటిలో స్నానం చేయడానికి కొందరు యువతులు ఇంటింటికీ వెళ్ళి, తోటి చెలులను మేలుకొలుపడానికి పాడిన పాశురాలు దీనిలో చోటు చేసుకున్నాయి. ఈ కావ్యం సారాంశం వైష్ణవులు ఆచరించే మార్గళి వ్రతాన్ని పోలి ఉంటుంది. ఇందులోని పాశురాలు కూడా... ఆండాళ్ తన చెలికత్తెలను మేలుకొలపడానికి వెళ్ళినప్పుడు పాడిన రీతిలోనే ఉంటాయి. తిరుప్పావై... వైష్ణవ గ్రంథరాజమైన నాలాయిర ప్రబంధంలో చోటు చేసుకోగా, తిరువెంబవై... మాణిక్యవాచకార్ 'తిరువాసగం'లో చోటు దక్కించుకుంది. తిరుప్పావైలో ముప్ఫై పాశురాలు ఉండగా, తిరువెంబావైలో ఇరవై పాశురాలు, వాటికి అనుబంధంగా మరో పది గీతాలు ఉంటాయి. అయితే తిరుప్పావై అంతటి ప్రాచుర్యం తిరువెంబావై పొందలేదు.

**పోలికలు, తేడాలు...**

తిరుప్పావై, తిరువెంబావై పాశురాల్లో చాలా పోలికలు కనిపిస్తాయి. రెండిటిలోనూ ప్రకృతి వర్ణన, భక్తి, జ్ఞాన మార్గాలను సూచించడం, ఉపనిషత్తుల సారాన్ని పొందుపరచడం జరిగింది. శ్రీరంగనాథుణ్ణి ఉద్దేశించి ఆండాళ్ పాడిన పాశురాలు... తిరుప్పావై కాగా, చిదంబరేశ్వరుణ్ణి కీర్తిస్తూ మాణిక్య వాచకర్ ఆలపించిన పాశురాలు... తిరువెంబావై. వీటిలో ఇరవై పాశురాలను తిరువణ్ణామలైలో కొలువుతీరి ఉన్న అరుణాచలేశ్వరుని సన్నిధిలో, మరో పది గీతాలను మదురైకి సమీపంలోని తిరుప్పరుందరైలో ఆయన గానం చేశారని చెబుతారు. తిరుప్పావైలో ఆండాళ్ తన స్నేహితురాళ్ళతో మార్గళి వ్రతం ఆచరించడం కోసం ఉషఃకాలంలో ఇంటింటికీ వెళ్ళి వారిని మేలుకొలుపుతుంది. తిరువెంబావైలో కూడా కొందరు యువతులు తమతోటి వారిని ఇదే విధంగా మేలుకొలపడం కనిపిస్తుంది. అయితే ఈ రెంటికీ తేడా ఉంది. తిరుప్పావైలో యువతులు శ్రీరంగనాథుణ్ణి కీర్తించినట్టు... తిరువెంబైవైలో యువతులు శివుణ్ణి ప్రార్థిస్తారు. అక్కడ వారు శ్రీరంగనాథుణ్ణి భౌతికమైన కోరికలు కోరుకుంటే... ఇక్కడ వీరు శివుడి అనుగ్రహాన్ని ఆకాంక్షిస్తారు. తిరుప్పావైలో శ్రీరంగనాథుణ్ణి చేరుకోవడానికి నీలాదేవి అనుగ్రహం కోసం ఆమెను స్తుతించినట్టే... తిరువెంబావైలో యువతులు పరాశక్తి అయిన ఉమాదేవి అనుగ్రహం కోరుతారు, తమకు శివ సాన్నిధ్యాన్ని అందించాలని ప్రార్థిస్తారు. జీవులను 'మనోన్మని, సర్వభూతదమని, బలప్రమథని, బలవికరణి, కలవికరణి, కాళీ, రౌద్రి, జ్యేష్ట, వామ' అనే తొమ్మిది రకాల తామస శక్తులు ఆవహించి ఉంటాయి. వాటిని పారద్రోలి, అజ్ఞానం నుంచి మానవులను మేలుకొలిపి, మాలిన్యం నుంచి బయటపడడానికి 'జ్ఞానం' అనే చన్నీటి స్నానం చేయడమే మార్గం అనే భావాన్ని తిరువెంబావై పాశురాల్లో అంతర్లీనంగా చెప్పడం జరిగింది.

**పరమాచార్యుల ద్వారా ప్రాచుర్యం**

శాస్త్రానుసారం శివ కేశవులకు ప్రీతికరమైనది ధనుర్మాసం. ఈ మాసంలోని ఆరుద్ర నక్షత్రం రోజున పరమ శివుడు అరుణాచలంలో అగ్నిలింగంగా ఆవిర్భించాడని శివపురాణంతో సహా పలు గ్రంథాలు పేర్కొంటున్నాయి. శివ పార్వతుల కల్యాణాన్ని ఈ మాసంలోని ఏదో ఒక సోమవారం నిర్వహించే సంప్రదాయం ఉంది. ధనుర్మాసంలో ఉషఃకాల వ్రతంగా 'శివవ్రతం' ఆచరిస్తారు. ఈ వ్రతం ఆచరించే సమయంలో తిరువెంబావైని పఠించడం ఆనవాయితీగా వస్తోంది. శ్రీమద్రామానుజుల పరంపర ద్వారా దక్షిణాదిలో తిరుప్పావై ప్రాచుర్యం పొందింది. ఈ విధానం తెలుగునాట కుడా ఆనవాయితీగా మారింది. కానీ తమిళ శైవాచార్యులు తగిన ప్రచారాన్ని కల్పించకపోవడంతో మన ప్రాంతాల్లో తిరువెంబావై గురించి ఎక్కువమందికి తెలియదు. ధనుర్మాసంలో తిరుప్పావై, తిరువెంబావై... ఈ రెండూ అవశ్య పఠనీయాలుగా పేర్కొని, వాటికి ప్రాచుర్యం కల్పించినవారు కంచి పరమాచార్యులు శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి మహాస్వామి. మహా మహిమాన్వితమైన 'తిరువాసగం' గురించి, దానిలో పొందుపరిచి ఉన్న తిరువెంబావై, దాని ఆవిర్భావం గురించి భగవాన్ శ్రీ మహర్షి విపులంగా వివరించారు.

# ఆరోగ్యానికి శారీరక మానసిక శ్రేయస్సే మహాభాగ్యం !



**జనవరి 3 అంతర్జాతీయ శారీరక, మానసిక శ్రేయస్సు దినోత్సవం**

శారీరక ఆరోగ్యానికి, మానసిక ఆరోగ్యానికి దగ్గర సంబంధం ఉంది. శారీరకంగా ఆరోగ్యం మానసిక ఆరోగ్యాన్ని కలిగిస్తుంది. అలాగే మానసిక దృఢత్వం అనేక రకాల శారీరక అనారోగ్యాలను దూరం చేస్తుంది. మానసిక అనారోగ్యం జీవసంబంధ వృద్ధాప్యాన్ని వేగవంతం చేస్తుందని అనేక అధ్యయనాలు కనుగొన్నాయి. సుస్థిరమైన మనస్సు సుస్థిర శరీరంలో ఉంటుంది. ఆరోగ్యం అంటే " కేవలం ఏదైనా ఒక వ్యాధి లేకపోవడమే కాదని, శారీరక, మానసిక, సాంఘిక, ఆధ్యాత్మిక కుశలత " అని ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్వచించింది.


మానసిక శ్రేయస్సు:

జనవరి 3 అంతర్జాతీయ శారీరక, మానసిక శ్రేయస్సు దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా జరుపుతారు.

ఆరోగ్యకరమైన మనస్సు, భావోద్వేగాలు శరీరాన్ని ఎలా ప్రభావితం చేస్తాయో ఈ రోజున చర్చిస్తారు. మనస్సు, శరీరం మొత్తం ఆరోగ్యం శ్రేయస్సులో సమగ్ర పాత్ర పోషిస్తుంది. మన భావోద్వేగాలు, ఉద్దేశ్యాలు, ఆధ్యాత్మికత, అనుభవాలు, లక్ష్యాలు, నమ్మకాలు, అలవాట్లు, చర్యలు అన్నీ మనస్సు, శరీర సామరస్యం మొత్తం ఆరోగ్యంపై ముఖ్యమైన ప్రభావాన్ని చూపుతాయి. అందుకే ప్రతి సంవత్సరం ప్రారంభంలో ఈ ఈరోజును జరుపుతారు.

**శరీరం మనసు ఒకటేనా ?**

శరీరం కొన్ని అవయవ నిర్మాణాల సముదాయం. మన కళ్ళకు భౌతికంగా కనబడుతుంది. మనసు అనేది వ్యక్తి యొక్క భావోద్వేగాలు, అనుభూతులు, కోరికలు కలిగించేది. ఏదైనా వస్తువు లేదా జీవరాశిపై ప్రేమ లేదా ద్వేషం కలిగించే ఒక అంతరాళం. ప్రతి మనిషి యొక్క భావాలు, అనుభూతులు, అభిప్రాయాలు వారి వారి మనసు, అది ఆలోచించే విధానంపై ఆధారపడి ఉంటుంది. అందుకే ఎవరి ఆలోచనలు వారివి. మనిషి ప్రవర్తన, నడవడి వారి



మానసిక స్థితిని తెలియజేస్తుంది. మంచి మానసిక ఆరోగ్యం ఒత్తిడిని నిర్వహించడానికి, ఇతరులతో సంబంధం కలిగి ఉండటానికి, సరైన నిర్ణయాలు తీసుకోడానికి వ్యక్తులకు సహాయపడుతుంది. ఆధునిక జీవితంలో అనేక ఒత్తిడిలు ఉంటున్నాయి. ఇది తరచుగా మన మానసిక ఆరోగ్యాన్ని దెబ్బ తీయడానికి అవకాశం ఎక్కువగా ఉంది.

**దేశాభివృద్ధిలో కీలక పాత్ర:**

దేశాభివృద్ధిలో ఆ దేశ ప్రజల శారీరక ఆరోగ్యంతోపాటు మానసిక ఆరోగ్యం కీలకపాత్రను పోషిస్తుందనేది నిస్సందేహం. మానవుడు సంఘ జీవి. ఇప్పుడు పరుగు ఉరుకుల జీవితంలో ఇంటి కంటే పనిచేసే ప్రదేశంలోనే ఎక్కువగా ఉంటున్నాం. పనిచేసే ప్రదేశంలో ప్రత్యేకంగా మహిళలు వివక్షత, వేధింపులకు గురవకుండా సురక్షితమైన ఆరోగ్యకరమైన పనివాతావరణం కల్పించి ఉద్యోగులు మానసిక ఆరోగ్యం కాపాడాల్సిన బాధ్యత అక్కడ యాజమాన్యం మీద ఉంది. ఆరోగ్యకరమైన పని వాతావరణం మరింత ఉత్సాహంగా పనిచేసే వీలుకల్పిస్తుంది. ఆరోగ్యంలో మానసిక ఆరోగ్యం ఒక భాగం. మానవ శ్రేయస్సులో ప్రధాన అంశం. ఆరోగ్యకరమైన, సంతృప్తికరమైన జీవితాన్ని గడపడానికి ఇది దోహదపడే కారణాన మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వడం చాలా ముఖ్యం. శారీరక ఆరోగ్యం ఎంత ముఖ్యమో మానసిక ఆరోగ్యం కూడా అంతే ముఖ్యం. మంచి మానసిక ఆరోగ్యం లేకుండా రోజువారీ ఒత్తిళ్లు, సవాళ్లను ఎదుర్కోవడం కష్టంతో కూడుకున్న పని. జీవితంలో ప్రతికూల పరిణామాలు లేకుండా ఉండేందుకు మానసికంగా ఆరోగ్యం ప్రధానమైనది. ఇది వ్యక్తి మానసిక శ్రేయస్సుకు పునాదిలాంటిది. ఇది జ్ఞానం, అవగాహన, ప్రవర్తనలను ప్రభావితం చేస్తుంది. సామాజికంగా ఒక వ్యక్తి సవాళ్లను ఎదుర్కోడానికి, జీవనవృద్ధికి, సానుకూల సంబంధాలు ఏర్పాటుకు, సరైన నిర్ణయాలు తీసుకోడానికి మానసిక ఆరోగ్యం అంత్యంతావశ్యకం. మానసిక అనారోగ్యం గుండె, నాడీ సంబంధిత వ్యాధులను కలుగజేస్తుంది. వ్యాధినిరోధక శక్తిని క్షీణింపజేస్తుంది. సాంఘిక సమస్యలతోపాటుగా ఒత్తిడి, నిరాశ, నిస్పృహ, ఆందోళనలకు కారణమవుతుంది. జాతీయ నేర గణాంక రికార్డు బ్యూరో ప్రకారం మనదేశంలో 2022లో 1,71,000 ఆత్మహత్యలు నమోదయ్యాయి. ఆత్మహత్య ద్వారా మరణించే వ్యక్తులలో 50 నుండి 90 శాతం మంది ఆందోళన, నిరాశకు ఒత్తిడికి గురైన వారే ఉంటున్నారు.

**కారణాలు :**

తొంభై శాతం మానసిక అనారోగ్యాలకు ఒత్తిడే కారణమని అంతర్జాతీయ పరిశోధనలు తెలుపుతున్నాయి. అన్యాయానికి హింసకు చీత్కారాలకు గురవడం, పేదరికం, అసమానతలు, వివక్షతలు, లింగ అసమానతలు, ఆస్తుల దురాక్రమణ, బెదిరింపులు, ఆర్థికమాంద్యం, వ్యాధులవ్యాప్తి, బలవంతపు వలసలు, వాతావరణ సంక్షోభాలు, పట్టణీకరణ, వలసలు, శారీరక దండన, దీర్ఘకాలిక అనారోగ్యాలు, వ్యాపార నష్టాలు, అప్పులు, కుటుంబ నిర్లక్ష్యం, అధికపని ఒత్తిడి మానసిక అనారోగ్యాన్ని కలిగించే కారకాలు.

మానసిక అనారోగ్య ఫలితాలు :

పనిచేసే వ్యక్తి సామర్థ్యానికి తీవ్రంగా ఆటంకం కలిగిస్తుంది. మానవ సంబంధాలపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. ఇతరులకు హాని కలిగించే పరిస్థితులు కలిగి ఉంటారు. విద్యార్థులలో జ్ఞాపకశక్తి లోపిస్తుంది. నేర ప్రవృత్తి పెరుగుతుంది. మత్తుకు బానిసలవుతారు. మానసిక ఆరోగ్య సమస్యలున్న వారు వ్యక్తిగతంగా నష్టపోవడమే కాకుండా సమాజం మీద కూడా పడుతుంది. వారి పనితీరు తగ్గడం మూలాన గణనీయమైన ఉత్పాదకత నష్టాలకు దారితీస్తాయి. ఇది దేశ జిడిపి తగ్గడానికి అవకాశం ఉంటుంది. కుటుంబ ఆరోగ్య సంరక్షణ ఖర్చులు పెరిగి పేదరికంలోకి నెట్టబడతారు. సామాజిక, ఆర్థిక అభివృద్ధికి ఆటంకం కలుగుతుంది. అత్యంత తీవ్రమైన స్థితిలో ఆత్మహత్యలుకు కూడా పాల్పడతారు. జీవితకాలం తగ్గుతుంది.

**పరిష్కారాలు :**

చిన్న చిన్న విజయాలను ఆస్వాదించాలి. మన పరిధిలో లేనిదాని కోసం ఆలోచించ గూడదు. అపరాధ భావన లేకుండా కొంత మందికి "నో" చెప్పాలి. శారీరక వ్యాయామాలుతో పాటు యోగ, ధ్యానం వంటి మానసిక వ్యాయామాలు కూడా చేయాలి. అధిక ఒత్తడిని తగ్గించుకోవాలి. మద్యం, డ్రగ్స్ వాటి జోలికి వెళ్ళకూడదు. కుటుంబంతో కొంత సమయం గడపాలి. సరైన నిద్ర, తగినంత విశ్రాంతి ఉండాలి. పోషకాహారం తీసుకోవాలి. ఇక సామాజికంగా ప్రభుత్వాలు, స్వంచంద సంస్థలు

వివిధ మానసిక ఆరోగ్య పరిస్థితులు వాటి నిర్వహణ గురించి ప్రజలకు అవగాహన కల్పించాలి. మానసిక ఆరోగ్యం కూడా ముఖ్యమని ప్రజలకు తెలియజేయాలి. మానసిక రుగ్మతలతో బాధ పడుతున్న వారిపై వివక్ష చూపకుండా తగిన వైద్యాన్ని అందించాలి. వీటన్నింటికీ సమాజం, కుటుంబం సహకరించాలి.


**జనక మోహన రావు దుంగ**
**ఫోన్: 8247045230**


# బీదలకు సహాయం చేస్తే, దేవతలకు చేసినట్లే!



**సిరిగల వాని కెయ్యేడల చేసిన మేలది నష్టలం బగున్**
**నెటీ గుటీ గాదు పేదలకు నేర్పిన చేసిన సత్ఫలంబగున్**
**వరపున వచ్చి మేఘు డొక వర్షము వాడినచేలమీదటన్**
**కురిసిన గాక అంబుధుల కుర్వగ నేమి ఫలంబు భాస్కరా!**

**దీని అర్థం:**

ధనవంతునికి మనం చేసే మేలు వ్యర్థం. అదే పేదవానికి మేలు చేస్తే ప్రయోజనం కలుగుతుంది. వర్షాలు లేకుండా, వర్షాభావంతో ఎండిపోతున్న నేల (చేను ) మీద మేఘుడు వాన కురిస్తే ఫలితం ఉంటుంది కానీ సముద్రం మీద కురిస్తే ప్రయోజనం ఏమిటి? ఈ చక్కని నీతిని 16వ శతాబ్దంలోనే మరద వెంకయ్య తన భాస్కర శతకంలో స్పష్టం చేశారు. ఈయన కళింగకవి, నీతి బద్దమైనవిగా ఉండటం వలన ఈ పద్యాలు బాగా ప్రాశస్త్యం పొందాయి. ఇవన్నీ అక్షర సత్యాలే! పూటుగ, ఫుల్లుగా తిన్న వాడికి హైద్రాబాదీ బిర్యానీ పెడితే ఏం ప్రయోజనం? అదే ఆకలితో ఉన్నవాడికి గంజినీరు కూడా అమృతంగా ప్రశస్తమైనదిగా ఉంటుంది. ఒక మనిషి మరొక అవసరత ఉన్న మనిషికి సహాయపడటం మానవతాలక్షణం. ఆపదల్లో, అవసరతల్లో ఉన్న వారిని ఆదుకొనే వారు దేవతలతో సమానం.

సొంత లాభం కొంత మానుకో, పొరుగు వాడికి తోడుపడవోయ్. అంటూ గురజాడ ఏనాడో చెప్పారు కదా! నిజంగా అవసరత, ఆపదల్లో ఉన్నవారికి సహాయం చేస్తే పంచభూతాలు, దేవతలు సంతోషిస్తారు. అదే రీతిల్లో, సహాయం చేసిన వారికి వారు ఇతోధికంగా తోడ్పడతారు.

దీనికి ఉదాహరణగ నేనెక్కడో చదివిన వాస్తవిక



సంఘటనను మీ ముందు ఉంచుతున్నాను. ఒకానొక ప్రాంతంలో పూర్తిస్థాయి కర్ఫ్యూ రోజులకొద్దీ ఉన్న సమయంలో ఆ ప్రాంతంలో నివసిస్తున్న ఓ బీద కుటుంబంలో ఆహార పదార్థాలన్నీ పూర్తిగ అడుగంటుకు పోతాయి. తినడానికి ఏమీ లేని దుర్భర పరిస్థితుల్లో పిల్లలు తమ తల్లిని ఆహారం కోసం అడిగితే తల్లి ఏడుస్తూ నిస్సహాయ స్థితిలో భయపడకండి భగవంతుడే కాపాడుతాడు. మీకు అవసరమైన ఆహార పదార్థాలన్నింటినీ రాస్తూ దేవుడికి ఒక లేఖ రాయమంటుంది. లేఖ రాసి కిటికీ పైన పెట్టండి అంటుంది. చిన్నారులు అదే విధంగా లేఖ రాసి దేవుని పేరున కిటికీ పైన పెడితే, గాలికి ఆ లేఖ వెళ్లి వీధిలో పడుతుంది. సెంట్రీ డ్యూటీ చేస్తున్న మిలటరీ సిపాయి ఆ లేఖను చూసి చలించిపోయి, తన కోటా కింద మిలటరీ స్టోర్స్ నుండి అన్నీ తెచ్చి వారి గడప ముందు పెడతాడు. ఇదే ప్రయోజనకరమైన మేలు. ఇది కథ కాదు వాస్తవ సంఘటన. సదరు సిపాయికి ధన్యవాదాలు! అసలు బీదరికం అనేది సరైన జీవనోపాధి దొరకక, సరైన జీవన విధానములను కలిగియుండక, విచ్చలవిడిగ ప్రవర్తించడం వలన, సరైన విద్య, విలువలు లేకపోవడం వలన, అమితమైన భోగాలు, మితిమీరిన అప్పులు, విచ్చలివిడి బ్రతుకులు, విచ్ఛినమైన, విభిన్నమైన జీవన సరళి, కుటుంబ వ్యవస్థ ఇలా అనేకంగా ఆయా కారణాలుగా ఉంటాయి. కారణం ఏదైనా, పేదరికాన్ని జయించాలంటే, పద్ధతి గల బ్రతుకుతో, విద్యను పొందటం ఒక్కటే మార్గం. విద్య ద్వారానే అన్నింటినీ జయించగలం. అందుకే, బీదల పట్ల ఔదార్యం చూపుట అనేది మానవుల కనీస కర్తవ్యంగా ఉండాలి.

నిజంగా బీదరికంతో ఉన్నవారికి సహాయం చేయడం అనేది కచ్చితంగా పుణ్యకార్యమే. అందుకే దాతృత్వము ధన్యకరమైనదిగా భావించబడింది. కడు బీదలకు సహాయం చేయడం అంటే దేవునికి సహాయం చేసినట్లే! దీనిలో చిన్న కథ గమనించండి. ఒక భక్తుడు చాల తీక్షనంగా తపస్సు ( ప్రార్థన ) చేస్తున్న క్రమంలో దేవుడు ప్రత్యక్షమై ఏం కావాలో కోరుకో అంటాడు. దానికి భక్తుడు వచ్చే ఆదివారం మధ్యాహ్నం తనతో కూడా దేవున్ని సహభోజనం చేయమని కోరుతాడు. దేవుడే సరే అంటాడు. దీంతో రెట్టించిన ఉత్సాహంతో సదరు భక్తుడు పంచభక్ష పరమన్నాలను సిద్ధం చేసి, ఆ ఆదివారం దేవుని కోసం ఎదురు చూస్తుంటాడు. అట్టి సమయానికి, అటుగా ఒక పండు ముసలివాడు, తర్వాత కడు బీదవాడు, వస్తే సదురు భక్తుడు, వారిని చూసి విసుక్కుంటూ, త్వరగా వెళ్లిపొండంటాడు. చీకటైన తర్వాత తిరిగి భక్తుడు తన ప్రార్థనలో దేవుణ్ని ప్రశ్నిస్తాడు. మీరు కోరినట్లే అన్నీ సిద్ధం చేశాను, మీరు మాత్రం నాతో సహ భోజనం చేయడానికి రాలేదంటూ ఉక్రోషిస్తాడు. దానికి దేవుడు చాలా కూల్ గా నేనే రెండుసార్లు మీ ఇంటి వద్దకు వచ్చాను. నీవే నన్ను ఎరుగక వెళ్లి పొమ్మంటూ గద్దించావంటాడు. వాస్తవాన్ని తెలుసుకున్న సదరు భక్తుడు జ్ఞానోదయం కలిగి విలపిస్తాడు. ఇది కథే కావచ్చు. కానీ వాస్తవానికి ప్రతిబింబం.

కడు బీదలను కనికరించేవారు కచ్చితంగా ధన్యులు, దేవదూతల సమానులు. అయితే ప్రస్తుత సమాజంలో నిజమైన, ఖచ్చితమైన బీదలను గుర్తించడం అంటే కొంత చొరవ చూపించాల్సిందే! అసలైన బీదలకు సహాయం చేస్తే దేవతలకు సహాయం చేసినట్లే! అది చక్కటి పుణ్యకార్యం కూడా! భగవంతుడు కనికర స్వరూపుడు కావున మానవులమైన మనం విధిగా కనికరం చూపవలెనని స్పష్టం చేయబడింది. బీదల పట్ల కనికరం, దయ, ప్రేమ చూపటం అనేది దైవకార్యంగా ఎంచబడింది. ఇది ఆత్మీయ అందానికి ప్రతీక, స్వర్గీయ మధర్ థెరిస్సా లో ఇది గ్రహించగలము. ఈ లోకంలోకి మనం వచ్చేటప్పుడు ఏమీ తేలేదు, అలాగే పోయేటప్పుడు ఏమి తీసుకుపోలేము. ఈ వాస్తవాన్ని తెలిసి కూడా? ఎందుకీ తాపత్రయం?? దయచేసి ఆలోచించండి. అవసరంలో ఉన్న దీనులను ఆదరించడం అనేది దైవత్వానికి ప్రతీక. కనికరం, ప్రేమ, దయ, తధానుభూతి లాంటి సుగుణాలను మనం కలిగి ఉంటూ, పిల్లల్లో, విద్యార్థుల్లో పెంపొందింప చేస్తే విలువల విద్య పరిమళిస్తుంది. విద్య విలువలతో కూడినదై ఉన్నప్పుడే అన్ని దిశల్లో, దశల్లో ప్రకాశిస్తుంది. సరైన ప్రగతిని సూచిస్తుంది.


**డాక్టర్ యం. ప్రభు దయాల్**
**మాజీ సెనెట్ మెంబర్ – కాకతీయ యూనివర్సిటీ**
**శాశ్వత సభ్యుడు – ఐఏటిఈ**
**మండల విద్యాశాఖాధికారి – కొత్తగూడెం.**





## ధనుర్మాసంలో శివ వ్రతం

భక్తి

ధనుర్మాసంలో 'తిరుప్పావై' పాశురాలకు ఉన్న ప్రాధాన్యత సర్వవిదితం. ఆండాళ్ పాడిన ఆ పాశురాలను వైష్ణవ సంప్రదాయానికి పట్టుకొమ్మలుగా భావిస్తారు. కాగా అదే కోవలోకి వచ్చే శైవ పాశురాలు కూడా ఉన్నాయి. అవే మాణిక్య వాచకర్ రచించిన 'తిరువెంబావై' పాశురాలు. మాణిక్య వాచకర్ శివుడికి మహా భక్తుడు. దివ్య భక్తిపూరితమైన 'తిరువాసగం'ను ఆయన చెబుతూ ఉంటే... సాక్షాత్తూ శివుడే వాటిని రాశాడని ప్రతీతి. తిరుప్పావై – మార్గళి (శ్రీ) వ్రతం గురించి వివరిస్తే, తిరువెంబావై 'శివవ్రతా'న్ని ప్రబోధిస్తుంది. ధనుర్మాస ఉషోదయ కాలంలో... శివవ్రతంలో భాగంగా చల్లని నీటిలో స్నానం చేయడానికి కొందరు యువతులు ఇంటింటికీ వెళ్ళి, తోటి చెలులను మేలుకొలుపడానికి పాడిన పాశురాలు దీనిలో చోటు చేసుకున్నాయి. ఈ కావ్యం సారాంశం వైష్ణవులు ఆచరించే మార్గళి వ్రతాన్ని పోలి ఉంటుంది. ఇందులోని పాశురాలు కూడా... ఆండాళ్ తన చెలికత్తెలను మేలుకొలపడానికి వెళ్ళినప్పుడు పాడిన రీతిలోనే ఉంటాయి. తిరుప్పావై... వైష్ణవ గ్రంథరాజమైన నాలాయిర ప్రబంధంలో చోటు చేసుకోగా, తిరువెంబవై... మాణిక్యవాచకార్ 'తిరువాసగం'లో చోటు దక్కించుకుంది. తిరుప్పావైలో ముప్ఫై పాశురాలు ఉండగా, తిరువెంబావైలో ఇరవై పాశురాలు, వాటికి అనుబంధంగా మరో పది గీతాలు ఉంటాయి. అయితే తిరుప్పావై అంతటి ప్రాచుర్యం తిరువెంబావై పొందలేదు.


పోలికలు, తేడాలు...

తిరుప్పావై, తిరువెంబావై పాశురాల్లో చాలా పోలికలు కనిపిస్తాయి. రెండిటిలోనూ ప్రకృతి వర్ణన, భక్తి, జ్ఞాన మార్గాలను సూచించడం, ఉపనిషత్తుల సారాన్ని పొందుపరచడం జరిగింది. శ్రీరంగనాథుణ్ణి ఉద్దేశించి ఆండాళ్ పాడిన పాశురాలు... తిరుప్పావై కాగా, చిదంబరేశ్వరుణ్ణి కీర్తిస్తూ మాణిక్య వాచకర్ ఆలపించిన పాశురాలు... తిరువెంబావై. వీటిలో ఇరవై పాశురాలను తిరువణ్ణామలైలో కొలువుతీరి ఉన్న అరుణాచలేశ్వరుని సన్నిధిలో, మరో పది గీతాలను మదురైకి సమీపంలోని తిరుప్పరుందరైలో ఆయన గానం చేశారని చెబుతారు. తిరుప్పావైలో ఆండాళ్ తన స్నేహితురాళ్ళతో మార్గళి వ్రతం ఆచరించడం కోసం ఉషఃకాలంలో ఇంటింటికీ వెళ్ళి వారిని మేలుకొలుపుతుంది. తిరువెంబావైలో కూడా కొందరు యువతులు తమతోటి వారిని ఇదే విధంగా మేలుకొలపడం కనిపిస్తుంది. అయితే ఈ రెంటికీ తేడా ఉంది. తిరుప్పావైలో యువతులు శ్రీరంగనాథుణ్ణి కీర్తించినట్టు... తిరువెంబైవైలో యువతులు శివుణ్ణి ప్రార్థిస్తారు. అక్కడ వారు శ్రీరంగనాథుణ్ణి భౌతికమైన కోరికలు కోరుకుంటే... ఇక్కడ వీరు శివుడి అనుగ్రహాన్ని ఆకాంక్షిస్తారు. తిరుప్పావైలో శ్రీరంగనాథుణ్ణి చేరుకోవడానికి నీలాదేవి అనుగ్రహం కోసం ఆమెను స్తుతించినట్టే... తిరువెంబావైలో యువతులు పరాశక్తి అయిన ఉమాదేవి అనుగ్రహం కోరుతారు, తమకు శివ సాన్నిధ్యాన్ని అందించాలని ప్రార్థిస్తారు. జీవులను 'మనోన్మని, సర్వభూతదమని, బలప్రమథని, బలవికరణి, కలవికరణి, కాళీ, రౌద్రి, జ్యేష్ట, వామ' అనే తొమ్మిది రకాల తామస శక్తులు ఆవహించి ఉంటాయి. వాటిని పారద్రోలి, అజ్ఞానం నుంచి మానవులను మేలుకొలిపి, మాలిన్యం నుంచి బయటపడడానికి 'జ్ఞానం' అనే చన్నీటి స్నానం చేయడమే మార్గం అనే భావాన్ని తిరువెంబావై పాశురాల్లో అంతర్లీనంగా చెప్పడం జరిగింది.

పరమాచార్యుల ద్వారా ప్రాచుర్యం

శాస్త్రానుసారం శివ కేశవులకు ప్రీతికరమైనది ధనుర్మాసం. ఈ మాసంలోని ఆరుద్ర నక్షత్రం రోజున పరమ శివుడు అరుణాచలంలో అగ్నిలింగంగా ఆవిర్భించాడని శివపురాణంతో సహా పలు గ్రంథాలు పేర్కొంటున్నాయి. శివ పార్వతుల కల్యాణాన్ని ఈ మాసంలోని ఏదో ఒక సోమవారం నిర్వహించే సంప్రదాయం ఉంది. ధనుర్మాసంలో ఉషఃకాల వ్రతంగా 'శివవ్రతం' ఆచరిస్తారు. ఈ వ్రతం ఆచరించే సమయంలో తిరువెంబావైని పఠించడం ఆనవాయితీగా వస్తోంది. శ్రీమద్రామానుజుల పరంపర ద్వారా దక్షిణాదిలో తిరుప్పావై ప్రాచుర్యం పొందింది. ఈ విధానం తెలుగునాట కుడా ఆనవాయితీగా మారింది. కానీ తమిళ శైవాచార్యులు తగిన ప్రచారాన్ని కల్పించకపోవడంతో మన ప్రాంతాల్లో తిరువెంబావై గురించి ఎక్కువమందికి తెలియదు. ధనుర్మాసంలో తిరుప్పావై, తిరువెంబావై... ఈ రెండూ అవశ్య పఠనీయాలుగా పేర్కొని, వాటికి ప్రాచుర్యం కల్పించినవారు కంచి పరమాచార్యులు శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి మహాస్వామి. మహా మహిమాన్వితమైన 'తిరువాసగం' గురించి, దానిలో పొందుపరిచి ఉన్న తిరువెంబావై, దాని ఆవిర్భావం గురించి భగవాన్ శ్రీ మహర్షి విపులంగా వివరించారు.

## ఇంట్లో స్నేక్ ప్లాంట్ పెంచవచ్చా?



ఇంటి అందాన్ని పెంచే ఇండోర్ ప్లాంట్స్ అంటే అందరికీ ఇష్టమే. అందులోనూ ఆరోగ్యాన్ని, అదృష్టాన్ని తెచ్చే మొక్కలకు విపరీతమైన ఆదరణ ఉంటోంది. ఈ కోవలోనే ఇటీవల స్నేక్ ప్లాంట్‌ని పెంచేవారి సంఖ్య పెరుగుతోంది. ఇంటి వాతావరణాన్ని పరిశుభ్రం చేసి సానుకూల శక్తిని పెంచడంతోపాటు వాస్తు ప్రకారం అదృష్టాన్ని, సంపదను అందిస్తుంది ఈ మొక్క. స్నేక్ ప్లాంట్‌ను ఇంట్లో పెంచితే కలిగే ఇతర ప్రయోజనాల గురించి తెలుసుకుందాం!ఇంట్లో గాలి శుభ్రం: స్నేక్ ప్లాంట్‌కి గాలిని శుభ్రం చేసే గుణం ఉందని నాసా ప్రకటించింది. ఈ మొక్కని ఇంట్లో పెంచడం వల్ల మనం తరచూ ఉపయోగించే రూం ఫ్రెషనర్స్, మస్కిటో కాయిల్స్ నుంచి వెలువడే రసాయనాలను పీల్చుకుని లోపలి గాలి విషపూరితం కాకుండా చేస్తుంది. పరిశ్రమల నుంచి వెలువడే ఫార్మాల్డిహైడ్, బెంజీన్, కార్బన్‌డయాక్సైడ్ వంటి వాయువులను కూడా సులభంగా గ్రహిస్తుంది.ఆక్సిజన్‌ని ఇస్తుంది: శీతాకాలంలో చలిగా ఉంటుందనీ ఎండాకాలంలో దోమలు వస్తాయనీ మనం గది కిటికీలు, తలుపులు వేసుకుని నిద్రిస్తుంటాం. గదికి వెంటిలేషన్ లేని పక్షంలో మనం పీల్చే గాలిలో ఆక్సిజన్ శాతం తగ్గి ఇబ్బంది కల్గుతుంది. ఇలాంటి సమస్యలు ఎదురవకుండా ఉండాలంటే గదిలో కనీసం ఎనిమిది అంగుళాల పొడవున్న ఉన్న స్నేక్ ప్లాంట్‌ని ఉంచుకుంటే మంచి ఫలితం కనిపిస్తుంది. రాత్రిపూట మూసి ఉన్న గదిలో పెరిగే కార్బన్‌డయాక్సైడ్‌ని వేగంగా పీల్చుకుని అధిక మొత్తంలో ఆక్సిజన్‌ని విడుదల చేస్తుంది.పొడిగాలి నుంచి రక్షణ: వాతావరణంలో మార్పుల కారణంగా పొడిగాలులు వీస్తూ ఉంటాయి. ఇలాంటపుడు ఇంట్లో ఉండే గాలిలో తేమ శాతం తగ్గిపోతుంది. దీంతో చెవులు, ముక్కు గొంతు తడారిపోయి దురదగా అనిపిస్తుంటాయి.

# వీరు 'పవర్'ఫుల్ మహిళలు



ప్రతి ఒక్కరూ నెలనెలా ప్రభుత్వానికి పన్నులు, బిల్లులు సక్రమంగా చెల్లించినప్పుడే దేశ ఆర్థికవ్యవస్థ సక్రమంగా ముందుకు నడుస్తుంది. ముఖ్యంగా విద్యుత్ విషయంలో దేశవ్యాప్తంగా అక్రమాలు చోటు చేసుకుంటున్నాయనడంలో ఎలాంటి సందేహం లేదు. దీంతో విద్యుత్ రంగ సంస్థలకు తీవ్ర నష్టం వాటిల్లుతోంది. గ్రామీణ ప్రాంతాలు, నగరాల్లోని మురికివాడల్లో కొందరు యథేచ్ఛగా విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్నారు. ఇంకొందరైతే విద్యుత్ వినియోగించుకుంటూనే బిల్లు చెల్లించడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారు. ఇలాంటి చర్యల వల్ల ఏటా సుమారు 10 బిలియన్ డాలర్లను విద్యుత్తు సంస్థలు నష్టపోతున్నాయి. మరి ఇలాంటి చౌర్యాలకు అడ్డుకట్ట వేయడం, విద్యుత్ బకాయిలను రాబట్టడానికి ఏం చేయాలి? ఈ ఆలోచన నుంచే కార్యరూపం దాల్చింది 'అబాస్'. అబాస్ అంటే సంస్కృతంలో వెలుగు అని అర్థం. ఇంతకీ ఇది ఏం చేస్తుందంటే...!

టాటాపవర్, దిల్లీ రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా 'అబాస్' ఆలోచనతో ముందుకు వచ్చాయి. దిల్లీ డిస్ట్రిబ్యూషన్ లిమిటెడ్ 224 మురికివాడల్లోని 841 మంది మహిళలను బృందాలుగా ఏర్పరిచి వారితో విద్యుత్తు బిల్లులను వసూలు చేయిస్తోంది. వీరందరూ విద్యుత్ బిల్లులు చెల్లించని వారి ఇంటికెళ్లి నచ్చజెప్పి.. బుజ్జగించి.. మాటలతో ఆకట్టుకుని ఎలాగైనా బిల్లు చెల్లించేలా చేస్తారు. ముఖ్యంగా వీరంతా అక్కడి స్లమ్ వాసులే కావడంతో బిల్లులు చెల్లించని వారు మొహమాటం కోసమైనా బిల్లులు చెల్లిస్తున్నారట. ఈ ప్రయోగం ఫలితాన్ని ఇవ్వడమే కాదు. గత అయిదేళ్లలో 183 శాతం రెవెన్యూ పెరిగింది. విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న 56,000 గృహాలు ఇప్పుడు సక్రమంగా బిల్లులు చెల్లిస్తున్నాయి.

ఈ ప్రయోగం ఇప్పుడు ప్రపంచ దేశాలను కూడా ఆకర్షిస్తోంది. కెన్యా, జమైకా దేశాల్లో ఈ విధానాన్ని అమలు చేయాలని ప్రపంచబ్యాంకు యోచిస్తోంది. 'అబాస్' బృందంలోని ఒక్కొక్కరికి నెలకు సగటున రూ.4,000 చెల్లిస్తున్నారు. దీంతో పాటు పూర్తి బిల్ పేమెంట్ చేయించడం, లేదా కనీసం పాక్షికంగానైనా చెల్లించేలా చేయడం, కొత్త మీటర్ కనెక్షన్ ఇప్పించడం ద్వారా అదనంగా కొంత చెల్లిస్తారు. ఇలా నెలకు సుమారు రూ.12,000 వరకూ అబాస్‌లో పనిచేస్తున్న వారికి వేతనంగా లభిస్తోంది. ఇది దిల్లీలో ఒక బస్సు డ్రైవరుకు వచ్చే జీతంతో సమానం.

మరి ఇదంతా బాగున్నా, విద్యుత్ బిల్లులు వసూలు చేయాలంటే తమకు కత్తిమీద సామే అంటున్నారు అబాస్ సభ్యులు. ఎందుకంటే బకాయిలు చెల్లించమని ఇళ్లకు వెళ్లి వారిపై మురికివాడల్లోని వారు దాడికి దిగుతారట. కొందరికి ఎంత నచ్చజెప్పినా, బతిమిలాడినా బకాయిలు చెల్లించరని, ఇంకొందరి ఇంటికి వెళ్తే దుర్భాషలాడటం, రాళ్లు రువ్వడం, వేడినీళ్లు పోయడం చేస్తుంటారని అబాస్ సభ్యులు వాపోతున్నాయి. అయినా తాము ఎంతో సంయమనంతో వ్యవహరిస్తూ వారిని స్నేహితులుగా చేసుకునేందుకు యత్నిస్తామని అబాస్‌లోని వాద్వా బృందం చెబుతోంది.

# వంటింట్లో పచ్చదనం



వంటింట్లో చిన్న చిన్న మొక్కలు పెంచితే గది పచ్చదనంతో నిండి చూడ్డానికి ఎంతో బాగుంటుంది. వంటగది పరిసరాలు కూడా స్వచ్ఛంగా ఉంటాయి. మరి మీరు కూడా మీ వంటిల్లును పచ్చదనంతో నింపాలనుకుంటున్నారా.. అందుకు ఎలాంటి మొక్కలు వేయాలి? ఏం జాగ్రత్తలు తీసుకోవాలి అని ఆలోచిస్తున్నారా.. అయితే కొన్ని టిప్స్ ఇస్తున్నాం. మీరూ అలా చేసి చూడండి..

మొక్కలు వంటింట్లో పెంచుకోవాలనుకుంటే సూర్యరశ్మి ప్రసరించేలా వంటింట్లో కిటికీ ఉండాలి. దక్షిణ దిక్కుగా కిటికీ ఉంటే మంచిది.

కిటికీ ద్వారా వంటింట్లోకి సూర్యరశ్మి నేరుగా చేరకపోతే పరోక్షంగా సూర్యరశ్మిని గ్రహించే మొక్కలను వంటిట్లో పెంచాలి. మారుతున్న ఉష్ణోగ్రతలకు, ఎయిర్ కరెంటుకు అనుగుణంగా పెరిగే మొక్కలను వంటిట్లో వేసుకోవాలి. రకరకాల హెర్బ్స్ పెంచడానికి కూడా వంటిల్లు వీలైన ప్రదేశం. విండోసిల్ లేదా హ్యాంగింగ్ బాస్కెట్లలో వీటిని పెంచొచ్చు. ఈ మొక్కలు వంటింటికి అందం తేవడమే కాదు మీరు వండే పదార్థాలల్లో వీటిని వేస్తే తాజా ఘుమఘుమలను చిందిస్తాయి.

రోజ్‌మేరీ, లావెండర్, పుదీనా, కొత్తిమీర, తులసి, లెమన్‌గ్రాస్, లెమన్‌బామ్ వంటి హెర్బ్స్‌ను వంటింట్లో పెంచుకోవచ్చు. చిన్న చిన్న పూలమొక్కల్ని, మనీ ప్లాంట్స్‌ను కూడా హ్యాంగింగ్ బాస్కెట్లలో వేసి వంటింట్లో పెంచుకోవచ్చు. అలాగే వెల్లుల్లి, అల్లం, పాలకూర, ఉల్లికాడలు లాంటి చిన్న మొక్కల్ని కూడా కిచెన్ గార్డెన్‌లో పెంచొచ్చు. స్వచ్ఛమైన గాలిని అందించే చిన్న మొక్కలను అంటే లిల్లీ లాంటి మొక్కలను కూడా వంటింట్లో పెంచుకోవచ్చు. క్రోటన్స్‌లాంటి మొండి మొక్కలు కొన్ని ఉంటాయి. వాటిని కూడా వంటింటి కిటికీల్లో పెట్టుకోవచ్చు. హ్యాంగింగ్ బాస్కెట్లలో పెంచుకోవచ్చు. పెద్ద మొక్కల్ని వంటింట్లో పెంచకూడదు. అలాగే టాక్సిక్ స్వభావమున్న మొక్కలను కూడా వంటింట్లో పెంచకూడదు.

## ఇంట్లోనే 'లిప్‌బామ్'లు...



శీతాకాలంలో పెదవుల పట్ల కాస్త ఎక్కువగానే జాగ్రత్త వహించాలి. ఇందుకు రసాయనాలతో నిండిన లిప్‌బామ్, జెల్‌ల వంటివి వాడాల్సిన అవసరంలేదు. ఇంట్లోనే తయారుచేసుకుని వాడుకోవచ్చు.

తేనె, కొబ్బరి నూనె – ఒక్కో స్పూన్, బ్రౌన్ షుగర్ – అర టీస్పూన్ తీసుకోవాలి. ఈ మూడింటిని ఒక గిన్నెలోకి తీసుకుని బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని పెదవులపై పూసి నెమ్మదిగా రుద్దాలి. ఇలా చేయడం వల్ల పెదవులపై ఉన్న మృతచర్మం తొలగిపోయి పెదవులు మృదువుగా తయారవుతాయి. వీటిలో ఉండే యాంటీఆక్సిడెంట్, ఫ్యాటీ యాసిడ్స్ వల్ల పెదవులకి పోషణ అందుతుంది. ఇది మంచి బైండర్(బంధకం) కూడా. పెదవులపై ఉండే ప్రతీకణాన్ని, త్వచాన్ని బాగా బైండ్ చేస్తుంది. అదీకాకుండా ఇంట్లో తయారుచేసుకున్న స్క్రబ్ కావడం వల్ల ఎటువంటి దుష్ప్రభావాలు ఉండవు. దీన్ని ఎవరైనా వాడొచ్చు.

ఇదేకాకుండా మరికొన్ని జాగ్రత్తలు కూడా తీసుకోవచ్చు. అవి...

ఒక గిన్నెలో తేనె, కొబ్బరి నూనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమం స్క్రబ్ బేస్‌గా ఉపయోగపడుతుంది. అర టీస్పూన్ బ్రౌన్ షుగర్‌ను పెదవులపై రాసి నెమ్మదిగా రుద్దాలి. మృతచర్మం ఊడిపోయి పెదవులు మృదువుగా తయారవుతాయి.

పెదవులకు తేమ అందించేందుకు కొబ్బరినూనె, తేనెల మిశ్రమం బాగా పనిచేస్తుంది. శీతాకాలంలో పెదవులు పొడిబారడం సహజం. ఈ మిశ్రమం వాడడం వల్ల పెదవులు ఆరోగ్యంగా ఉంటాయి. అందంగా కనిపిస్తాయి.

# డిప్రెషన్ నుంచి 'వాకవుట్'



వాకింగ్ చేయడం వల్ల ఫిట్‌నెస్‌తో పాటు మరో లాభం కూడా ఉంది. అదేంటంటే వాకింగ్ ప్రభావవంతమైన యాంటీడిప్రెసెంట్‌గా కూడా పనిచేస్తుంది అంటున్నాయి పరిశోధనలు. రోజూ వాకింగ్ చేసే 97 శాతం మందిలో మానసిక ఆరోగ్యంతో పాటు భావోద్వేగాలకు సంబంధించిన పరిస్థితులు మెరుగుపడ్డాయని 'మ్యాక్స్‌బూపా ఫర్ హెల్త్' చేసిన సర్వేలో వెల్లడైంది. ఈ సర్వేను ఢిల్లీ, ముంబయి, బెంగళూరు, జైపూర్ నగరాల్లో నివసించే యువత, పెద్దవాళ్లపై చేశారు. కాగా పెద్దవాళ్లలో 42 శాతం ఒత్తిడిని అధిగమించామని చెప్తే, 50 శాతం యువత ఒత్తిడి, హైపర్‌టెన్షన్‌లు వాకింగ్ వల్ల తగ్గాయని చెప్పారు. ఈ అభిప్రాయం వ్యక్తంచేసిన యువత బెంగళూ రులో అధికంగా 68 శాతం ఉండగా ఢిల్లీ 66 శాతం, ముంబయిలో 53 శాతం, జైపూర్‌లో 48 శాతంగా ఉన్నారు.

మార్పు కోసం నడక... ఇందులో వెల్లడైన ఆసక్తికరమైన అంశం ఏమిటంటే... సర్వేలో పాల్గొన్న వాళ్లలో 40 శాతం యువత వాకింగ్ యాప్స్, గాడ్జెట్స్ ఆసక్తికరంగా ఉండడం వల్ల వాకింగ్ చేస్తున్నామని చెప్పడం. స్టడీలో పాల్గొన్న వాళ్లలో 60 శాతం మంది వాకింగ్ చేసేటప్పుడు పలు గాడ్జెట్స్ వాడుతున్నామన్నారు. వాటి వాడకం ఢిల్లీలో 70 శాతం, ముంబయిలో 72 శాతంగా ఉంది. రెగ్యులర్‌గా వాకింగ్ చేయని వాళ్లు డిప్రెషన్ బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్టు ఈ స్టడీలో వెల్లడైంది. వాకింగ్ చేయని వాళ్లలో 15 శాతం మంది డిప్రెషన్, అధిక ఒత్తిడులతో బాధపడుతున్నారని తెలిసింది. అదే అప్పటికే డిప్రెషన్‌తో బాధపడుతున్న వాళ్లలో 59 శాతం మంది క్రమం తప్పకుండా వాకింగ్ చేయడం వల్ల తమ అనారోగ్యాన్ని మర్చిపోయామన్నారు. సర్వేలో పాల్గొన్న వాళ్లలో 50 శాతం మంది రోజూవారీ జీవితంలో మార్పు కోసం వాకింగ్ చేశారు. సంతోషంగా అనిపిస్తుంది కాబట్టి వాకింగ్ చేస్తున్నామని 39 శాతం చెప్పారు. పని, వ్యక్తిగత జీవితాలకు మధ్య సమతుల్యాన్ని సాధించేందుకు వాకింగ్‌ని ఆయుధంగా ఎన్నుకున్న వాళ్లు 26 శాతం మంది.

మనసు తేలికపడుతుందని...

19 శాతం యువత ఆత్మశోధన చేసుకునేందుకు అంటే తమని తాము తెలుసుకునేందుకు వాకింగ్ ఉపయోగపడుతుంది అన్నారు. అదే పెద్ద వాళ్లలో చూసుకుంటే 21 శాతం మందికి తమలోని శక్తిని తెలుసుకునేందుకు వాకింగ్ ఉపయోగపడుతుందట. వాకింగ్ చేసేటప్పుడు కొత్త వ్యక్తులతో మాట్లాడడం వల్ల డిప్రెషన్ పేషెంట్ల మనసు తేలికపడుతుంది అనికూడా ఇందులో వెల్లడైంది. ఇది పెద్ద వాళ్లలో 12 శాతంగా ఉంటే యువతలో 20 శాతం ఉంది. సమయం లేకపోవడం వల్ల వాకింగ్ చేయలేకపోతున్నామని 43 శాతం మంది చెప్పారు. వాకింగ్ బోర్‌గా అనిపించడం వల్ల చేయడంలేదని 29 శాతం మంది చెప్పారు. వీళ్లే వాకింగ్ చేయడం వల్ల వ్యక్తిత్వం మీద సానుకూలమైన ప్రభావం ఏమీ ఉండదని నమ్ముతున్నారు. తోడు లేకపోవడం వల్ల వాకింగ్‌కి వెళ్లని వాళ్లు 21 శాతం. మానసిక ఆరోగ్యానికి వాకింగ్ వల్ల కలిగే లాభాలు తెలియకపోవడం వల్ల చేయని వాళ్లు 21 శాతం మంది. ఈ లెక్కలన్నీ పక్కన పెడితే మొత్తంమీద తేలిందేంటంటే వాకింగ్ చేయడం వల్ల శారీరక ఆరోగ్యంతో పాటు మానసికంగా కూడా ఉల్లాసంగా ఉండొచ్చని. ఇప్పటివరకు చేయకపోయినా పర్వాలేదు. కనీసం ఇవ్వాళ్టినుంచైనా మొదలుపెట్టి నడక వల్ల వచ్చే లాభాల్ని సొంతం చేసుకోండి.

## పనీర్ తినకపోతే.. ఈ ప్రయోజనాలు

# మిస్ అవుతారు తెలుసా..!



పాలతో తయారు చేసే పనీర్ గురించి చాలా మందికి తెలుసు. దీన్ని వెజ్, నాన్ వెజ్ ప్రియులు అందరూ ఇష్టపడతారు. పనీర్‌తో చాలా రకాల వంటకాలు చేసుకోవచ్చు. ఎలా చేసినా పనీర్‌తో చేసిన వంటకాలు చాలా మందికి నచ్చుతాయి. అయితే దీన్ని ఎలా తయారు చేస్తారో తెలుసా..? పాలకు నిమ్మరసం, వెనిగర్, సిట్రిక్ యాసిడ్ వంటి పదార్థాలను కలిపి పాలలో ఉండే పదార్థాలను వేరు చేస్తారు. ఆ పదార్థాలను అనంతరం వస్త్రంలో చుట్టి పిండుతారు. దీంతో అందులో ఉండే నీరు పోయి దృఢమైన పదార్థం పనీర్ ఏర్పడుతుంది. అయితే పనీర్ మన శరీరానికి మంచిదేనా..? దాన్ని తీసుకోవచ్చా..? తింటే ఏమవుతుంది..? అన్న వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం.

పాలతో తయారు చేసే పనీర్ తీసుకోవడం మంచిదే. దాన్ని తీసుకోవడం వల్ల పలు అనారోగ్య సమస్యలు రాకుండా చూసుకోవచ్చు. దీంతోపాటు మనకు పౌష్టికాహారం కూడా అందుతుంది. పనీర్ వల్ల కలిగే లాభాలు ఇవే...

1. పనీర్‌లో ఉండే పొటాషియం గుండె జబ్బులను రాకుండా చేస్తుంది. రెగ్యులర్‌గా పనీర్‌ను ఆహారంలో భాగం చేసుకుంటే దాంతో గుండె వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు. దీనికి తోడు బీపీ కూడా కంట్రోల్ అవుతుంది. రక్తంలో ఉండే లిపిడ్స్ శాతం తగ్గుతుంది.
2. పనీర్ లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది జీర్ణ సమస్యలైన గ్యాస్, అసిడిటీ, అజీర్ణం, మలబద్ధకం వంటి వాటిని పోగొడుతుంది. అంతేకాదు, శరీర జీవ క్రియలు క్రమబద్ధమవుతాయ. దీని వల్ల అధిక బరువు తగ్గుతారు.
3. పనీర్ లో కాల్షియం, ఫాస్పరస్ సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఎముకల సంబంధ సమస్యలను, దంత సమస్యలను పోగొడుతాయి. తద్వారా ఎముకలు, దంతాలు దృఢంగా మారుతాయి. పనీర్‌లో ఉండే విటమిన్ డి మన శరీరానికి ఎంతో మేలు చేస్తుంది. ఎముకలు దృఢంగా ఎదిగేలా చేస్తుంది. కీళ్ల నొప్పులు పోతాయి.
4. పిల్లలకు పనీర్ చాలా ఆరోగ్యకరమైన ఆహారం అని చెప్పవచ్చు. ఇందులో ప్రోటీన్లు, కొవ్వులు ఎక్కువగా ఉండడం వల్ల ఎదుగుతున్న పిల్లలకు మంచి ఆహారంగా పనీర్ ఉపయోగపడుతుంది. అంతేకాదు, పిల్లలకు చక్కని పోషణ లభిస్తుంది. శక్తి అందుతుంది. తద్వారా వారు అన్ని అంశాల్లోనూ రాణిస్తారు.
5. విటమిన్ బి, ఒమెగా 3, 6 ఫ్యాటీ యాసిడ్లు, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉండడం వల్ల జుట్టు సమస్యలు పోతాయి. వెంట్రుకలు దృఢంగా, ఒత్తుగా పెరుగుతాయి. చర్మ సమస్యలు రావు. చర్మం కాంతివంతంగా మారుతుంది.

జూజీనివవతీ

6. పలు రకాల క్యాన్సర్‌లను రాకుండా అడ్డుకునే గుణాలు పనీర్‌లో ఉన్నాయి. క్యాన్సర్ కణాలు వృద్ధి చెందకుండా చూసే గుణాలు ఇందులో ఉన్నాయి.
7. పనీర్‌లో ఉండే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు మధుమేహం ఉన్నవారికి మేలు చేస్తాయి. దీని వల్ల వారి రక్తంలో ఉండే గ్లూకోజ్ స్థాయిలు నియంత్రణలో ఉంటాయి.
8. గర్భిణీలు పనీర్‌ను తీసుకుంటే కడుపులో ఉన్న బిడ్డకు చక్కని పోషణ అందుతుంది. పుట్టబోయే బిడ్డలో జన్యు పరమైన సమస్యలు రావు.
9. మూత్రాశయ సంబంధ సమస్యలు పోతాయి. కిడ్నీలో రాళ్ల సమస్య రాదు.

## బొప్పాయి పండు తింటే

# గర్భస్రావం అవుతుందా?



గర్భం దాల్చినవారు బొప్పాయి పండు తినొద్దని ఇంట్లో పెద్దవారు, వృద్ధులు చెబుతుంటారు. గర్భవతులు బొప్పాయి పండు తింటే గర్భస్రావం అవుతుందని చెబుతారు. కానీ ఇది అపోహమాత్రమేనని వైద్యులు చెబుతున్నారు. బొప్పాయి పండు తింటే గర్భవతులకు ఎంతో మేలు చేస్తుందని చెబుతున్నారు. తల్లీతోపాటు కడుపులో ఉన్న బిడ్డకు కూడా అవసరమయ్యే విటమిన్లు బొప్పాయిలో ఉంటాయి. ఇందులో విటమిన్–ఎ, సిలతో పాటు ఎన్నో రకాల పోషకాలు ఉంటాయి.

బొప్పాయి పండును గర్భవతులు నిశ్చింతగా తినొచ్చు. కాకపోతే.. చిన్న జాగ్రత్త తీసుకోవాలి. బొప్పాయి అనంగనే ఏది పడితే అది తినొద్దు. బాగా పండిన బొప్పాయి పండును మాత్రమే గర్భినులు తినాలి. పచ్చిగా ఉన్నది, పూర్తిగా పండని బొప్పాయిని తినొద్దు. ఎందుకుంటే.. పండని బొప్పాయిలో పపాయిన్ అనే ఎంజైమ్ ఉంటుంది. ఇది గర్భసంచిని బాగా ముడుచుకుపోయేలా చేస్తుంది. దీనివల్ల కొన్నిసార్లు గర్భస్రావం అయ్యే ఛాన్స్ ఉంటుంది. కాబట్టి పచ్చిది, దోర దోరగా పండిన బొప్పాయిని గర్భినులు తినకూడదు.



# స్టాక్ మార్కెట్‌లో లాభాల జోరు.. 1,436 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్




**న్యూఢిల్లీ-నవభూమి:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుస లాభాల్లో దూసుకుపోతున్నాయి. నూతన సంవత్సరంలో వరుసగా రెండోరోజు గురువారం భారీ లాభాల్లో ముగిశాయి. వచ్చే వారం కంపెనీలు త్రైమాసిక ఫలితాలు వెల్లడించనున్న నేపథ్యంలో ఆటో, ఐటీ, ఫైనాన్స్ సెక్టార్‌లోని షేర్లలో కొనుగోళ్లు కనిపించాయి. ఉదయం సెన్సెక్స్ క్రితం సెషన్‌తో పోలిస్తే 78,657.52 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 78,542.37 కనిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. ఒక దశలో 80,032.87 పాయింట్ల మార్క్‌ని అధిగమించింది. చివరకు 1,436.30 పాయింట్ల లాభంతో 79,943.71 వద్ద స్థిరపడింది.ఇక నిఫ్టీ సైతం 445.75 పాయింట్లు పెరిగి.. 24,188.65 వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో దాదాపు 2312 షేర్లు పెరగ్గా.. 1,496 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో బజాజ్ ఫిన్‌సర్వ్, ఐషర్ మోటార్స్, బజాజ్ ఫైనాన్స్, మారుతీ సుజుకీ, శ్రీరామ్ ఫైనాన్స్ లాభపడ్డాయి. బ్రిటానియా ఇండస్ట్రీస్, సన్ ఫార్మా నష్టపోయాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు ఒక్కొక్కటి ఒకశాతం చొప్పున పెరిగాయి. అన్నిరంగాల సూచీలు ఆటో ఇండెక్స్ 3.5శాతం, ఐటీ ఇండెక్స్ 2శాతం పెరిగాయి. ఇక మరో వైపు అమెరికా డాలర్‌తో రూపాయి మారకం విలువ 9 పైసలు తగ్గి.. 85.75 పడిపోయింది.

# కష్టమర్లను ఆకట్టుకునేందుకు.. ఈవీలపై రాయితీల వర్షం



**న్యూఢిల్లీ-నవభూమి:** విద్యుత్తు ఆధారిత వాహన (ఈవీ) ధరలు దిగొస్తున్నాయి. మార్కెట్‌లోని టాప్ కంపెనీలు తమ పాపులర్ మాడళ్లపై భారీ రాయితీలను ప్రకటించాయి. టాటా, మహీంద్రా, హీరో, ఏథర్ సంస్థలు ఆయా ఈవీలపై ఏకంగా రూ.3 లక్షలదాకా రేట్లను తగ్గించడం విశేషం. డిస్కౌంట్లున్న ఈవీల్లో కార్లు, బైకులు కూడా ఉండటం గమనార్హం. సంప్రదాయ ఇంధన (పెట్రోల్ లేదా డీజిల్) ఆధారిత వాహనాలు కాలుష్యానికి దారి తీస్తున్న నేపథ్యంలో అటు వాహనదారులు, ఇటు ప్రభుత్వాలు ఈవీల కొనుగోళ్లను ప్రోత్సహిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే గత కొన్నేండ్లుగా ఆటో అమ్మకాల్లో ఈవీల వాటా సైతం పెరిగింది. అయినప్పటికీ ఈవీలపై తయారీదారులు పెద్ద ఎత్తున డిస్కౌంట్లు ప్రకటించడం మారిన మార్కెట్ పరిస్థితులకు అద్దం పడుతున్నది.

**ఇదీ సంగతి..**

డిమాండ్‌కు మించి పెరిగిన ఉత్పత్తి, డీలర్ల వద్ద పేరుకుపోయిన వాహన నిల్వలు, తగ్గిన విడిభాగాల ధరలు.. మార్కెట్‌లో ఎలక్ట్రిక్ వెహికిల్స్ రేట్లపై డిస్కౌంట్లకు కారణమయ్యాయి. కొత్తగా వచ్చిన కార్పొరేట్ యావరేజ్ ఫ్యూయెల్ ఎఫిషియెన్సీ (కేఫ్) రెగ్యులేషన్లు కూడా ఇప్పుడున్న మాడళ్లపై ధరల తగ్గింపు దిశగా కంపెనీలను నడిపించాయని ఇండస్ట్రీ వర్గాలు చెప్తున్నాయి. ఈ క్రమంలోనే టాటా నెక్సాన్, మహీంద్రా ఎక్స్‌యూవీ400, హీరో వీ1 ప్రో-వీ1 ప్లస్, ఏథర్ 450-రిజ్టా మాడళ్లు చౌకయ్యాయని పేర్కొంటున్నాయి. చివరకు ఆన్‌లైన్ మార్కెటీర్ ఫ్లిప్‌కార్ట్ కూడా ఎలక్ట్రిక్ టూవీలర్లపై రూ.2,500-5,000 మేర ధరల్ని తగ్గించేసింది. ఇక ఈ డిస్కౌంట్లలో ఎక్కువ భాగం వాహన తయారీ సంస్థలు భరిస్తుండగా, మిగతా వాటాను డీలర్లు మోస్తున్నారు. ఎక్సేంజ్ బోనస్‌లు రూ.15,000 వరకు ఇస్తుండగా, ట్రేడ్ డిస్కౌంట్లు రూ.3,000-5,000 మధ్య ఉన్నాయి. మొత్తానికి దసరా, దీపావళి, క్రిస్మస్, న్యూ ఇయర్ జోష్‌ను అందిపుచ్చుకున్న వాహన రంగ కంపెనీలు.. పొంగల్, సంక్రాంతి ఉత్సాహాన్నీ క్యాష్ చేసుకోవాలని చూస్తున్నాయి.

ఈ ఏడాది 15 కొత్త మాడల్స్..ఈ ఏడాది దేశీయ మార్కెట్‌లోకి ఏకంగా 15 కొత్త ఈవీలు రావచ్చని సమాచారం. అందులో మారుతీ సుజుకీ నుంచి ఈ-విటారా కూడా ఉండొచ్చని తెలుస్తున్నది. ఇక ఇప్పటికే దేశీయ ఈవీ మార్కెట్‌ను శాసిస్తున్న టాటా మోటర్స్ నుంచి సఫారీ, హారియర్ ఈవీ రకాలు రావచ్చని అంటున్నారు. అలాగే సియెర్రా ఈవీ పరిచయం కాబోతున్నట్టు చెప్తున్నారు. ఈ రెండు నెలల్లోనే ఇవి మార్కెట్‌కు వస్తాయని అంచనా. గత ఏడాది పంచ్, కర్వ్ ఈవీలను మార్కెట్‌లోకి టాటా తీసుకొచ్చిన సంగతి విదితమే. మరోవైపు మహీంద్రా నుంచి ఎక్స్‌యూవీ700, ఎక్స్‌యూవీ4ఎక్స్‌వో ఈవీలు రావచ్చని తెలుస్తోంది. ఇక హ్యుందాయ్ పాపులర్ మాడల్ క్రెటా కూడా ఈవీగా అందుబాటులోకి రాబోతున్నది. కియా ఈవీ5, ఎంజీ సైబర్‌స్టార్ వంటివి కూడా ఈ లిస్టులో ఉన్నాయి. కాగా, 2030 నాటికి భారతీయ మార్కెట్‌లో ఎలక్ట్రిక్ టూవీలర్ల వాటా దాదాపు 25 శాతానికి, ఈవీ ప్యాసింజర్ కార్ల వాటా 15 శాతానికి చేరవచ్చని ఇండస్ట్రీ నిపుణులు అంచనా వేస్తున్నారు. మారుతీ, టయోట, హ్యుందాయ్, హీరో, బజాజ్, టీవీఎస్, హోండా తదితర ప్రధాన సంస్థలు ఈవీ మార్కెట్‌పై దృష్టి పెడితే దేశీయ ఈవీ మార్కెట్ పరుగులు పెడుతుందని కూడా వారు విశ్లేషిస్తున్నారు.

# రికార్డుస్థాయికి ప్యాసింజర్ వాహనాల సేల్స్.. టాప్‌గేర్‌లో మారుతి సుజుకీ



**న్యూఢిల్లీ-నవభూమి:** దేశవ్యాప్తంగా ప్యాసింజర్ వాహన విక్రయాలు టాప్‌గేర్‌లో దూసుకుపోతున్నాయి. గడిచిన సంవత్సరానికిగాను దేశీయంగా 43 లక్షల యూనిట్ల ప్యాసింజర్ వాహనాలు అమ్ముడయ్యాయి. వాహన దిగ్గజాలైన మారుతి సుజుకీ, హ్యుందాయ్, టాటా మోటర్స్, టయోటా కిర్లోస్కర్ మోటర్, కియాలు అత్యధిక వార్షిక వృద్ధిని నమోదు చేసుకోవడం ఇందుకు కలిసొచ్చింది. పీవీల విక్రయాలు దూసుకోవడానికి ప్రధానంగా గ్రామీణ ప్రాంత మార్కెట్ చాలా కీలక పాత్ర పోషించిందని, 2023లో అమ్ముడైన 41.1 లక్షల యూనిట్లతో పోలిస్తే రెండంకెల వృద్ధి నమోదైందని మారుతి సుజుకీ సీనియర్ ఎగ్జిక్యూటివ్ అధికారి పార్థో బెనర్జీ తెలిపారు. గతేడాదిలో మారుతి అత్యధికంగా 17,90,977 యూనిట్ల ప్యాసింజర్ వాహనాలను విక్రయించింది. చిన్న స్థాయి నగరాలు, పట్టణాల్లో సైతం రిటైల్ అవుట్‌లెట్లను తెరవడానికి తీసుకున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయని,

**గత ఏడాది కంపెనీల వాహన విక్రయాలు**

మారుతి సుజుకీ 17,90,977 యూనిట్ల వాహనాలను విక్రయించింది.
హ్యుందాయ్ మోటర్ ఇండియా అత్యధికంగా 6,05,433 యూనిట్ల అమ్మకాలు జరిపింది. వీటిలో ఎస్‌యూవీ వాహనాల వాటా 67.6 శాతంగా ఉన్నది.
టాటా మోటర్స్ 5.65 లక్షల వాహనాలను విక్రయించింది.
టయోటా కిర్లోస్కర్ మోటర్ రికార్డు స్థాయిలో గతేడాది 3,26,329 యూనిట్ల వాహన అమ్మకాలు జరిపింది. 2023లో విక్రయించిన 2,33,346 యూనిట్లతో పోలిస్తే 40 శాతం అధికం.

# భారతదేశంలో కేంబ్రిడ్జ్ కనెక్షన్ బ్రిడ్జ్ కోర్సును ప్రారంభించిన కేంబ్రిడ్జ్

CAMBRIDGE cambridgeinternational.o

**న్యూఢిల్లీ-నవభూమి:** విద్య, పరిశోధన, మూల్యాంకనం, విద్యా సంబంధిత ప్రచురణలో కేంబ్రిడ్జ్ యూనివర్శిటీ ప్రెస్ అండ్ అసెస్‌మెంట్ ప్రపంచంలో అగ్రగామిగా ఉంది. విద్యలో విజయం, భవిష్యత్తులో ఉపాధి అవకాశాలకు అవసరమైన నైపుణ్యాలతో అభ్యాసకులను సన్నద్ధం చేసేందుకు కేంబ్రిడ్జ్ కనెక్షన్ బ్రిడ్జ్ కోర్సును ప్రారంభించామని సంస్థ ప్రకటించింది. అభ్యాసకులు %రుజువీ% విభాగాలలో అభివృద్ధి చెందేందుకు మరియు భారతీయ పోటీ పరీక్షలలో రాణించడంలో సహాయపడటమే ఈ కార్యక్రమం లక్ష్యం. పోటీ పరీక్షల సన్నద్ధత కోసం డిమాండ్ పెరుగుతూనే ఉండడంతో, ఈ కోర్సు విద్యార్థులకు విస్తృతమైన విద్యా అవకాశాలను అందుకునేలా చేయడంలో శక్తినిస్తుంది.దీన్ని 9 నుంచి 12 తరగతుల విద్యార్థుల కోసం రూపొందించగా, అభ్యాసకుల ప్రత్యేక అవసరాలను తీర్చేందుకు ప్రత్యేకంగా భారతీయ మార్కెట్‌కు అనుగుణంగా రూపొందించారు. ప్రస్తుతం విద్యార్థుల కోసం 9 మరియు 10 తరగతులకు కోర్సు అందుబాటులో ఉండగా, బ్రిడ్జ్ కోర్సు భారతదేశం పోటీతత్వ విద్యా వాతావరణంలో అభివృద్ధి చెందేందుకు అవసరమైన నైపుణ్యాలు, జ్ఞానాన్ని అభ్యాసకులకు అందిస్తుంది. బ్రిడ్జ్ కోర్సు భారతదేశంలోని అభ్యాసకులకు మద్దతు ఇచ్చేందుకు కేంబ్రిడ్జ్ దీర్ఘకాలంగా నిబద్ధతను కలిగి ఉంది. ఇందులో మార్చి సిరీస్ పరీక్షల వంటి కార్యక్రమాలతో సహా, విద్యార్థులు స్థానిక ప్రవేశ అవసరాలను తీర్చేందుకు వారి ఫలితాలను సకాలంలో స్వీకరించేందుకు అనుమతిస్తుంది.కేంబ్రిడ్జ్ అర్హతలు విభిన్నమైన అనుకూలమైన కెరీర్ అవకాశాలను అందిస్తూనే విశ్వవిద్యాలయంలో అభివృద్ధి చెందేందుకు అవసరమైన నైపుణ్యాలను అభ్యాసకులను సిద్ధం చేస్తే, సన్నద్ధం చేస్తాయి. క్లిష్టమైన ఆలోచనా నైపుణ్యాలు, స్వతంత్ర పరిశోధన సామర్థ్యాలు, లోతైన విషయ పరిజ్ఞానంతో అభ్యాసకు లను భవిష్యత్తుకు సిద్ధంగా ఉండేలా చేసే కేంబ్రిడ్జ్ అర్హతలను ప్రపంచంలోని అత్యుత్తమ ఉన్నత విద్యా సంస్థలు గుర్తించాయి. కేంబ్రిడ్జ్ కనెక్షన్ బ్రిడ్జ్ కోర్సు అంతర్జాతీయ కేంబ్రిడ్జ్ పాఠ్యాంశాల ద్వారా పొందిన జ్ఞానాన్ని జాతీయ పాఠ్యాంశాల మధ్య సమయోచిత అంతరాలను తగ్గించడం ద్వారా పోటీ పరీక్షల కోసం ఆశించే అభ్యాసకులకు కోర్ భావనలను బలోపేతం చేస్తుంది. ఈ ప్రోగ్రామ్ అభ్యాసకులకు విద్యా పనితీరును బలోపేతం చేయడమే కాకుండా సబ్జెక్టులపై దృష్టి సారించి ప్రవేశ పరీక్షలను లక్ష్యంగా చేసుకునే వారికి మద్దతు ఇస్తుంది. ఇది అభ్యాసకుల శ్రేయస్సుపై దృష్టి సారించడం, భవిష్యత్తు-సన్నద్ధమైన నైపుణ్యాలను రూపొందించడం ద్వారా కెరీర్ ఆకాంక్షలతో అభ్యాసాన్ని సమలేఖనం చేస్తుంది.దక్షిణా సియాలోని కేంబ్రిడ్జ్ యూనివర్శిటీ ప్రెస్ అండ్ అసెస్‌మెంట్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ వినయ్ శర్మ మాట్లాడుతూ, "భారతదేశంలో ప్రపంచవ్యాప్తంగా విద్యకు పెరుగుతున్న డిమాండ్‌తో, కేంబ్రిడ్జ్ కనెక్షన్ బ్రిడ్జ్ కోర్సు అభ్యాసకులను ఈ రంగంలో కెరీర్‌లో రాణించేందుకు, పోటీ పరీక్షలను ఎదుర్కొనేందుకు వారిని సిద్ధం చేస్తుంది. ఇది జాతీయ పాఠ్యాంశాల మధ్య వారధిగా పని చేస్తుంది. అయితే పోటీ పరీక్షలకు అవసరమైన కోర్ భావనలను బలోపేతం చేస్తుంది. అభ్యాసకులను అకడమిక్ మూల్యాంకనాలు, పోటీ పరీక్షలకు సిద్ధం చేసే పునాదితో వారిని సన్నద్ధం చేయడమే లక్ష్యం" అని వివరించారు.జాబ్ ట్రెండ్‌లు, నివేదికల ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా అత్యధికంగా చెల్లింపులు ఉన్న ఉద్యోగాలలో 70% అత్యధిక నైపుణ్యం కలిగిన గ్రాడ్యుయేట్లు అవసరం. వాస్తవానికి, కూడా ఐటి, సైబర్‌సెక్యూరిటీపై పెరుగుతున్న ఆసక్తితో ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు సబ్జెక్టులను, ముఖ్యంగా ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్, డేటా సైన్స్ ఏఐలను ఎంచుకుంటున్నారని వెల్లడించిం ది. అదే విధంగా సబ్జెక్టుల వైపు ఈ మార్పు, పోటీ పరీక్షలలో బాగా రాణించాల్సిన అవసరంతో పాటు ప్రోగ్రామ్ అభివృద్ధికి దారితీసింది. పోటీ పరీక్షా మార్గాలను అనుసరించడానికి సౌలభ్యాన్ని కొనసాగించేటప్పుడు అభ్యాసకులు కఠినత నుంచి ప్రయోజనం పొందేలా ఇది నిర్ధారిస్తుంది.కేంబ్రిడ్జ్ కనెక్షన్ బ్రిడ్జ్ కోర్సు అభ్యాసకులకు వారు ప్రత్యేకంగా నిలబడటానికి అవసరమైన సాధనాలను అందిస్తుంది. అభ్యాసకులు స్థానిక జాతీయ విద్యా మార్గాలలో అభివృద్ధి చెందడానికి సిద్ధంగా ఉన్నారని నిర్ధారిస్తూ, విస్తృత శ్రేణి కెరీర్ ఎంపికలను అన్‌లాక్ చేస్తుంది. ఇది అనుకూలీకరించిన కంటెంట్‌తో బెస్పోక్ వనరులను, 70 గంటల నిపు ణుల వీడియో ఉపన్యాసాలు, 15,000 కన్నా ఎక్కువ ప్రశ్నలను ప్రామాణిక సామర్థ్యాలకు సమలేఖనం చేస్తుంది. ఈ కోర్సు గణితం, భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం జీవశాస్త్రాలను కవర్ చేస్తుంది. అయితే సన్నాహక సాధనాలు, వ్యూహాత్మక వనరులు, ప్రపంచ స్థాయిలో విద్యార్థుల సంసిద్ధతను మెరుగుపరచేందుకు, కీలక భావనలను బలోపేతం చేయడానికి ప్రామాణిక అంచనాలను అందిస్తుంది.

# కీలక మైలురాయి సాధించిన సీఆర్ఐ పంప్స్: 25,000 సోలార్ పంపింగ్ సిస్టమ్స్ కోసం ఎంఎస్ఇడిసిఎల్, ముంబయి, మహారాష్ట్ర నుంచి రూ.754 కోట్ల ఆర్డర్



**న్యూఢిల్లీ-నవభూమి:** సుస్థిరత మరియు పునరుత్పాదక ఇంధన పరిష్కారాలపై ఉన్న నిబద్ధతలో కీలక మైలురాయిని సాధించామని (సీఆర్ఐ) పంప్స్ సగర్వంగా ప్రకటించింది. మగేల్ త్యాలా సౌర్ కృషి పంప్ పథకం కింద 754 కోట్ల విలువైన 25,000 సోలార్ పంపింగ్ సిస్టమ్స్ సరఫరా చేసేందుకు ముంబయికి చెందిన మహారాష్ట్ర స్టేట్ ఎలక్ట్రిసిటీ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ లో పంప్స్ అధికారికంగా ఎంప్యానెల్ అయింది. ఈ ఎంప్యానెల్ మెంట్‌తో పునరుత్పాదక ఇంధన పరిష్కారాలు ప్రోత్సహించడం, మహారాష్ట్ర వ్యవసాయ భూభాగాన్ని శక్తివంతం చేయడం, పచ్చదనంతో కూడిన స్థిరమైన భవిష్యత్తుకు దోహదం చేయడంలో కీలక పాత్ర పోషించడానికి (సీఆర్ఐ) పంప్స్ సిద్ధంగా ఉంది.ఈ కీలక మైలురాయిని చేరుకున్న సందర్భంగా (సీఆర్ఐ) గ్రూప్ ఛైర్మన్ జి. సౌందరరాజన్ మాట్లాడుతూ, "సోలార్ పంపింగ్స్ సిస్టమ్స్ సరఫరా చేసేందుకు MSED-CL మమ్మల్ని ఎంచుకున్నందుకు మేము గర్వపడుతున్నాం. విశ్వసనీయమైన, సమర్థవంతమైన ఇంధన సుస్థిర పంపింగ్ పరిష్కారాలను అభివృద్ధి చేయడంలో (సీఆర్ఐ) అచంచలమైన నిబద్ధతను ఈ భారీ ఆర్డరు స్పష్టం చేస్తుంది. పనులు చేయడంలో మా బలమైన సామర్థ్యం, పరిశ్రమకు సంబంధించిన లోతైన నైపుణ్యం, వివిధ ప్రాంతాల్లో ఉన్న విస్తృతమైన నెట్‌వర్క్ ద్వారా, (సీఆర్ఐ) పంపులు వీటిని నిరంతరా యంగా పంపిణీ చేసి ఇన్‌స్టాలేషన్స్ సకాలంలో జరిగేలా నిర్ధారిస్తాం. ప్రపంచవ్యాప్తంగా రెన్యువబుల్ ఎనర్జీకి పెరుగుతున్న ఆదరణను దృష్టిలో ఉంచుకొని రాబోయే తరాలకు స్థిరమైన భవిష్యతును నిర్ధారించేందు కు పర్యావరణ పరిరక్షణ కోసం సోలార్ పంపులు అందించేందుకు CRI (సీఆర్ఐ) పంప్స్ కట్టుబడి ఉంది" అని అన్నారు. 170,000 లకు పైగా సోలార్ పంపింగ్ సిస్టమ్స్, ఆధారిత స్మార్ట్ పంపులు విజయవం తంగా ఇన్‌స్టాల్ చేసిన C.R.I. (సీఆర్ఐ) పంప్స్ సుస్థిర ఆవిష్కరణలలో సరికొత్త ప్రమా ణాలు నెలకొల్పడం కొనసాగిస్తూనే ఉంది. ఇది తన ఆధునిక పంపింగ్ సాంకేతిక పరిజ్ఞానాల ద్వారా సుమారు 5,200 మిలియన్ యూనిట్ల kWh ఇంధన పొదుపు, 4.13 మిలియన్ టన్నుల కర్బన ఉద్గారాల తగ్గింపు సహా అనేక గణనీయమైన విజయాలను (సీఆర్ఐ) పంప్స్ అందుకుంది. ఇవన్నీ ఇంధన ఆదా, పర్యావరణ సుస్థిరతకు అందిస్తున్న తోడ్పాటును నొక్కి చెప్తున్నాయి.

**కంపెనీ గురించి**

అంతర్జాతీయంగా విస్తృతమైన ఉనికితో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఫ్లూయిడ్ మేనేజ్‌మెంట్ సొల్యూషన్ ప్రొవైడర్లలో ఉన్నత స్థానంలో (సీఆర్ఐ) ఉంది. పంపులు, మోటార్లు, నడిచే పంపులు - కంట్రోలర్లు, సోలార్ పంపింగ్ సిస్టమ్స్, పైపులు, వైర్లు - కేబుల్స్ . (సీఆర్ఐ) అందిస్తుంది. వైవిధ్యభరితమైన 9,000 ఉత్పత్తుల పోర్ట్‌ఫోలియోతో, 100% స్టెయిన్‌లెస్ స్టీల్ పంపులను ఉత్పత్తి చేసే ప్రపంచంలోని అతికొద్ది తయారీదారులలో . (సీ.ఆర్.ఐ) ఒకటి. 120 దేశాల్లోని 30,000ల ఔట్‌లెట్స్‌తో కూడిన నెట్‌వర్క్ ద్వారా (సీఆర్ఐ) ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయి. దీనికి తోడ్పాటు అందించేందుకు ప్రపంచవ్యాప్తంగా 1,500 సర్వీస్ సెంటర్లు అందుబాటులో ఉన్నాయిఆరు దశాబ్దాల తయారీ అనుభవంతో పంపింగ్ పరిశ్రమలో ఒక విశ్వసనీయ బ్రాండ్‌గా (సీఆర్ఐ) ఖ్యాతి గాంచింది. "ఫ్లూడిన్ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్"గా పేరుగాంచిన కంపెనీకి చెందిన అత్యాధునిక ఆర్ -డీ విభాగానికి భారత ప్రభుత్వపు సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ నుంచి గుర్తింపు లభించింది.తయారీ నైపుణ్యంతోపాటు, ప్రతిష్ఠాత్మక ఇంజినీరింగ్ ఎక్స్‌పోర్ట్స్ ప్రమోషన్ కౌన్సిల్ అవార్డు 20సార్లు, భారత ప్రభుత్వపు నేషనల్ ఎనర్జీ కన్సర్వేషన్ ) అవార్డు 8 సార్లు (సీఆర్ఐ) గెలుచుకుంది.

# తోళ్ల పరిశ్రమ అభివృద్ధికి సీఎల్ఆర్ఐతో జట్టు.. రాష్ట్రంలో ఆరు లెదర్ పార్క్‌లు



**హైదరాబాద్-నవభూమి:** రాష్ట్రంలో ఆరు లెదర్ పార్క్‌ల ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నది. ఇందులో భాగంగా సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వశాఖ పరిధిలోని కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసర్చ్(సీఎస్ఐఆర్) అనుబంధ సంస్థ సెంట్రల్ లెదర్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్(సీఎల్ఆర్ఐ-చెన్నై)తో తెలంగాణ లెదర్ ఇండస్ట్రీస్ ప్రమోషన్ కార్పొరేషన్(టీజీఎల్ఐపీసీ)తో ఒప్పందాన్ని కుదుర్చుకున్నది. ఈ ఆరు లెదర్ పార్క్‌ల ఏర్పాటునకు సంబంధించి అవసరమైన సమగ్ర ప్రాజెక్టు నివేదికలను కూడా రూపొందించారు. ఈ లెదర్ పార్క్‌ల్లో తోలు వస్తువులు, దుస్తులు, ఫర్నీచర్, ఫుట్‌వేర్ తదతర ఉత్పత్తులు చేయాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో తాజాగా పోలేపల్లి(మహబూబ్‌నగర్), దండేపల్లి(నల్గొండ), మందమర్రి(మంచిర్యాల), జింకుంట(నాగర్‌కర్నూల్), రుక్మాపూర్(కరీంనగర్), మల్లెమడుగు(ఖమ్మం) తదితర ఆరు లెదర్‌పార్క్‌ల అభివృద్ధికి ప్రభుత్వం సీఎల్ఆర్ఐతో అవగాహనా ఒప్పందాన్ని కుదుర్చుకున్నది. పీపీపీ పద్ధతిన వీటిని ఏర్పాటు చేస్తున్నారు.బీఆర్ఎస్ హయాంలోనే ప్రణాళికలు..బీఆర్ఎస్ హయాంలోనే రాష్ట్రంలో పశువులు, గొర్రెల జనాభా గణనీయంగా పెరిగిన విషయం విధితమే. దీంతో మాంస వినియోగం, ఉత్పత్తిలో భారీగా వృద్ధి నమోదైంది. ముడి సరుకు కొరత లేకపోవడంతో తోళ్ల పరిశ్రమను అభివృద్ధి చేయడం ద్వారా వివిధ తోలు ఉత్పత్తులు ఇక్కడే తయారు చేయాలని గత బీఆర్ఎస్ సర్కారు నిర్ణయించింది. దీంతో వేలాదిమందికి ఉపాధి లభించే అవకాశం ఉండటంతో టీజీఎల్ఐపీసీవో ఆధ్వర్యంలో పీపీపీ పద్ధతిలో లెదర్‌పార్క్‌లను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ క్రమంలోనే నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో 53 ఎకరాల్లో మెగా లెదర్ క్లస్టర్‌తోపాటు భూమి లభ్యత ఉన్న 12ప్రాంతాల్లో లెదర్‌పార్క్‌లను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందించింది గత సర్కారు. వీటికి అవసరమైన భూములను కూడా సిద్ధం చేసింది.

# త్వరలో భారత్ మార్కెట్లోకి హ్యుండాయ్ క్రెటా ఈవీ.. సింగిల్ చార్జింగ్‌తో 473 కి.మీ ప్రయాణం..!




**న్యూఢిల్లీ-నవభూమి:** దక్షిణ కొరియా ఆటోమొబైల్ మేజర్ హ్యుండాయ్ మోటార్ ఇండియా త్వరలో తన ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ క్రెటా ఈవీ కారును ఆవిష్కరించనున్నది. భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్ పో-2025లో దీన్ని ప్రదర్శించే అవకాశాలు ఉన్నాయి. హ్యుండాయ్ నుంచి భారత్ మార్కెట్లోకి వస్తున్న మూడో ఎలక్ట్రిక్ వెహికల్ ఇది. మార్కెట్ నుంచి ఉపసంహరించిన కోనా ఎలక్ట్రిక్ స్థానంలో క్రెటా ఈవీ వస్తోంది. మార్కెట్లో ఇప్పటికే ఉన్న ఐయానిక్ 5 తోపాటు టాటా మోటార్స్ ఎలక్ట్రిక్ కార్లకు హ్యుండాయ్ క్రెటా ఈవీగట్టి సవాల్ విసురుతుందని భావిస్తున్నారు.హ్యుండాయ్ క్రెటా -2024 మాదిరిగానే హ్యుండాయ్ క్రెటా ఎలక్ట్రిక్ వస్తోంది. ఎలక్ట్రిక్ వర్షన్ కారు కోసం కొన్ని కీలక మార్పులు చేశారు. ఫ్రంట్‌లో బ్లాంక్డ్ ఔట్ గ్రిల్లె విత్ ఏ సెంటర్ మౌంటెడ్ చార్జింగ్ పోర్ట్, రేర్‌లో రీడిజైన్డ్ బంపర్, టెయిల్ లైట్స్, న్యూ 17- అంగుళాల ఏరో అల్లాయ్ వీల్స్ ఉంటాయని భావిస్తున్నారు. క్యాబిన్‌లో ఇన్ఫోటైన్ మెంట్ అండ్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్ కోసం డ్యుయల్ స్క్రీన్ సెటప్, ఇంటర్నల్ కంబుస్టన్ ఇంజిన్ (ఐసీఈ) కౌంటర్ పార్ట్, ఐయానిక్ 5 లో మాదిరిగా న్యూ స్టీరింగ్ వీల్ డిజైన్, లెథరెట్టే డాష్ బోర్డ్, వైర్ లెస్ ఆపిల్ కార్ ప్లే, ఆండ్రాయిడ్ ఆటో కనెక్టివిటీ, ఎలక్ట్రిక్ పనోరమిక్ సన్ రూఫ్, సేఫ్టీ కోసం లెవల్ 2 అడాస్ ఫీచర్లు ఉంటాయి.
హ్యుండాయ్ క్రెటా ఈవీ రెండు బ్యాటరీ ప్యాక్‌లతో వస్తున్నది. 51.4 కిలోవాట్ల బ్యాటరీ ప్యాక్ గల ఇంజిన్ సింగిల్ చార్జింగ్ చేస్తే 473 కి.మీ, 42 కిలోవాట్ల బ్యాటరీ చార్జింగ్ చేస్తే 390 కి.మీ దూరం ప్రయాణిస్తుంది. డీసీ ఫాస్ట్ చార్జింగ్ సాయంతో కేవలం 58 నిమిషాల్లో 10-80 శాతం చార్జింగ్ అవుతుంది. 11కిలోవాట్ల స్మార్ట్ కనెక్టెడ్ వాల్ బాక్స్ చార్జర్ సాయంతో చార్జింగ్‌కు నాలుగు గంటల సమయం పడుతుంది. 7.9 సెకన్లలో గంటకు 100 కి.మీ దూరం దూసుకెళ్తుంది. ఎకో, నార్మల్ స్పోర్ట్స్ డ్రైవింగ్ మోడ్‌ల్లో క్రెటా ఈవీ లభిస్తుంది. హ్యుండాయ్ క్రెటా ఈవీ కారు ధర రూ.20-30 లక్షల మధ్య ఉంటుందని భావిస్తున్నారు. ఎంజీ జడ్ఎస్ ఈవీ, టాటా కర్వ్ ఈవీ, మారుతి సుజుకి ఈ-విటారా, బీవైడీ అట్టో3 మోడల్ కార్లకు గట్టి పోటీనిస్తుంది.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రతిపక్ష నేత సంచలన ఆరోపణలు

**బెంగళూరు -నవభూమి:** కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై అసెంబ్లీలో ప్రతిపక్ష నేత ఆర్ అశోక్ సంచలన ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో సంభవి స్తున్న ప్రసూతి మరణాల వెనుక డ్రగ్ మాఫియా ఉందని.. దీనికి కాంగ్రెస్ పార్టీకి సంబంధాలున్నాయని ఆయన ఆరోపించారు. గురువారం బెంగళూరులో ప్రతిపక్ష నేత, బీజేపీ నాయకుడు ఆర్ అశోక్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో పెరుగుతోన్న ప్రసూతి మరణాలపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వీటిని నియంత్రించేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని ప్రభుత్వానికి ఆయన సూచించారు.రాష్ట్రంలో చోటు చేసుకొంటున్న ఈ ప్రసూతి మరణాలపై ఆవేదన వ్యక్తం చేశారు. రాయచూర్ లో 11 మంది మహిళలు, బెళగావిలో రాధిక అనే మహిళ, తిప్తుతూర్ లో ముస్లిం మహిళ మరణించారని ఆయన సోదాహరణగా వివరించారు. గతేడాది కర్ణాటకలో 736 ప్రసూతి మరణాలు సంభవించాయని గుర్తు చేశారు. వైద్య శాఖ విభాగం వినియోగిస్తున్న 462 మందుల్లో నాణ్యత లేదని విమర్శించారు. ప్రభుత్వం తీసుకొంటున్న ఈ తరహా చర్యల వల్ల వేలాది కుటుంబాలు ఇబ్బందులకు గురవుతున్నాయన్నారు.ఇటువంటి పరిస్థితుల్లో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రిని మార్చాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. సమర్థవంతంగా పని చేసే వారికి ఆ పదవి అప్పగించాలని ప్రభుత్వానికి సూచించారు. అలాగే ఈ ప్రసూతి మరణాలపై నిజ నిర్ధారణ కమిటీ వేసి.. నిజా నిజాలను వెలుగులోకి తీసుకు రావాలన్నారు. రాష్ట్రంలోని జిల్లాల వారీగా ఎన్ని ప్రసూతి మరణాలు సంభవించాయో.. లెక్క తేల్చాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.ఈ అంశాన్ని సీబీఐతో లేదా జ్యూడిషియల్ కమిటీతో కానీ దర్యాప్తు చేయించాలని ప్రభుత్వానికి సూచించారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఇవేమీ చేయకుండా.. నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. రాష్ట్రంలోని ఆరోగ్య శాఖ పూర్తిగా మెడికల్ మాఫియా చేతుల్లోకి వెళ్లిపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అంశాన్ని అసెంబ్లీలో సైతం లేవనెత్తుతామని ప్రతిపక్ష నేత అశోక్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.



# జామ్ నగర్ అంటే ఇంక పెండ్లిండ్లకే కాదు.. ఆకాశ్ అంబానీ ఏమన్నారంటే..?!



**న్యూఢిల్లీ-నవభూమి:** రిలయన్స్ ఇండస్ట్రీస్ డైరెక్టర్ ఆకాశ్ అంబానీ కీలక ప్రకటన చేశారు. గుజరాత్‌లోని జామ్ నగర్ రిఫైనరీని అడ్వాన్స్‌డ్ ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కేంద్రంగా రూపుదిద్దుతామని తెలిపారు. 'రిలయన్స్ కుటుంబ రత్నం'గా పేరొందిన జామ్ నగర్‌ను ప్రపంచంలోనే అత్యున్నత ప్రమాణాలు గల ఏఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కేంద్రంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. రిలయన్స్ జామ్ నగర్ రిఫైనరీ ఏర్పాటై 25 ఏండ్లు పూర్తయిన సందర్భంగా సోదరి ఈషా అంబానీ, సోదరుడు అనంత్ అంబానీలతో కలిసి జామ్ నగర్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆకాశ్ అంబానీ మాట్లాడుతూ ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును 24 నెలల్లో పూర్తి చేస్తామని ప్రతీన బూనారు. రిలయన్స్ వృద్ధికి సమిష్టి విజన్ ఉందని ప్రకటించారు.
ఇందుకోసం జామ్‌నగర్‌లో భవన నిర్మాణం కూడా ప్రారంభమైంది. 24 నెలల్లోనే ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తామని చెప్పారు. ఈషా అంబానీ, అనంత్ అంబానీలతోపాటు తాను రిలయన్స్ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లడానికి కట్టుబడి ఉన్నాం%-% అని చెప్పారు. రిలయన్స్ వృద్ధికి తాము నిబద్ధతతో కలిసి పని చేస్తున్నామని తెలిపారు. ఎల్లవేళలా జామ్ నగర్ రిలయన్స్ కు రత్నం వంటిదన్నారు. ఇది తమ తల్లిదండ్రులతోపాటు యావత్ రిలయన్స్ కుటుంబం నిబద్ధత అని చెప్పారు. ఐటీ రంగ ప్రపంచంలో జామ్ నగర్‌ను గ్లోబల్ లీడర్‌గా తీర్చి దిద్దుతామని తెలిపారు. 1999 డిసెంబర్ 28న రిలయన్స్ జామ్ నగర్ రిఫైనరీ స్థాపించారు. ప్రస్తుతం ప్రపంచంలోనే అతిపెద్ద రిఫైనింగ్ హబ్‌గా ఎదిగింది. ప్రారంభంలో దీని భవిష్యత్ మీద పలువురు అనుమానాలు వ్యక్తం చేశారు. రోడ్లు, విద్యుత్, తాగునీరు వంటి మౌలిక వసతుల్లేవని అంతర్జాతీయ నిపుణులు పెదవి విరిచారు.



# మంచివారిని దేవుడు పరీక్షిస్తాడు: రజనీకాంత్



**చెన్నై-నవభూమి:** సూపర్‌స్టార్ రజనీకాంత్‌రాష్ట్ర ప్రజలకు, అభిమానులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జనవరి ఒకటో తేదీ బుధవారం ఉదయం నుంచే పోయెస్ గార్డెన్(లోని తన నివాసం ముందు వేచివున్న అభిమానులకు ఆయన శుభాకాంక్షలు చెప్పారు. అలాగే, తన ఎక్స్ ఖాతాలో ఓ ట్వీట్ చేస్తూ, 'మంచి వారిని దేవుడు పరీక్షిస్తాడు. చెడ్డవారికి దేవుడు అపరిమితంగా ఇస్తారు. కానీ, చేయి వదిలేస్తాడు. నూతన సంవత్సర శుభాకాంక్షలు, వెల్‌కమ్2025' అంటూ పేర్కొన్నారు. కాగా, రజనీకాంత్ ప్రస్తుతం యంగ్ డైరెక్టర్ లోకేష్ కనకరాజ్ దర్శకత్వంలో 'కూలీ' సినిమాలో నటిస్తున్న విషయం తెల్సిందే. మరోవైపు అగ్రహీరో అజిత్ కుమార్ తన భార్యాపిల్లలతో కలిసి సింగపూర్‌లో నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు. స్టార్ హీరోయిన్ నయనతార ఆమె భర్త, దర్శకుడు విఘ్నేష్ శివన్, దర్శక హీరో ఆర్.మాధవన్ దుబాయ్‌లో కొత్త సంవత్సర వేడుకల్లో పాల్గొని ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేశారు.

## బైడెన్ దేశద్రోహానికి పాల్పడ్డారు: ఎలన్ మస్క్



**వాషింగ్టన్-నవభూమి:** అమెరికా అధ్యక్షుడు జో బైడెన్.. దేశ ద్రోహానికి పాల్పడినట్లు బిలియనీర్ ఎలన్ మస్క్‌ఆరోపించారు. అక్రమ వలసదారులు దేశంలోకి చొరబడేలా చేశారన్నారు. అమెరికా, మెక్సికో బోర్డర్ గోడ నిర్మాణం కోసం తెచ్చిన సామాగ్రిని అమ్మేసుకున్నట్లు బైడెన్‌పై మస్క్ విమర్శలు చేశారు. అమెరికా సరిహద్దుల్ని భద్రపరచడంలో బైడెన్ విఫలమైనట్లు దేశాధ్యక్షుడిగా ఎన్నికైన ట్రంప్, రిపబ్లికన్లు విమర్శిస్తూనే ఉన్నారు. బోర్డర్ వాల్ నిర్మాణం కోసం తెచ్చిన సామాగ్రిని అమ్ముతున్నట్లు డిసెంబర్‌లో వార్తలు వ్యాపించడంతో.. బైడెన్ సర్కార్‌పై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సరిహద్దుల్ని రక్షించుకోలేకపోవడం దేశద్రోహం అవుతుందని ఓ వ్యక్తి చేసిన ట్వీట్‌కు మస్క్ రియాక్ట్ అయ్యారు. అవును అది నూరు శాతం దేశద్రోహమే అవుతుందని తన ట్విట్టర్ ఖాతాలో మస్క్ పేర్కొన్నారు.

## ట్రాఫిక్‌జామ్‌లో ఆసియాలోనే బెంగళూరు టాప్.. ఏడాదికి 132 గంటలు రోడ్డుపైనే..!



**బెంగళూరు -నవభూమి:** మన దేశంలో ట్రాఫిక్ జామ్ అంటే ముందుగా గుర్తొచ్చేది కర్ణాటక రాజధాని బెంగళూరు మహానగరమే. స్వల్ప దూరానికే గంటలు గంటలు వేచి చూడటం నగర పౌరులకు నిత్యం అనుభవమే. వాహనాల ట్రాఫిక్‌తో ప్రయాణం నరకప్రాయంగా ఉండే నగరాల జాబితాలో బెంగళూరుది దేశంలోనే అగ్రస్థానం. ఇప్పుడు ట్రాఫిక్ జామ్ పరంగా ఆసియాలోనే టాప్ 10 నగరాల జాబితాలో బెంగళూరు మొదటిస్థానంలో నిలిచింది. టామ్‌టామ్ ట్రాఫిక్ ఇండెక్స్ 2023 ప్రకారం.. ఆసియాలోనే అత్యంత రద్దీగా ఉండే టాప్ 10 నగరాల జాబితాలో బెంగళూరు తొలి స్థానంలో నిలిచింది. ఇక్కడ పీక్ అవర్స్‌లో కేవలం 10 కిలోమీటర్ల దూరానికే ఏకంగా 28 నిమిషాల 10 సెకన్ల సమయం పడుతుంది. అంటే ఈ టెక్‌హబ్‌లోని నివాసితులు ఏటా దాదాపు 132 గంటలపాటు ట్రాఫిక్ జామ్‌లోనే చిక్కుకుపోతారు. అందుకు కారణంగా బెంగళూరులో రద్దీకి తోడు నగరం వేగంగా విస్తరిస్తుండటమే. దక్షిణ, ఉత్తర భారతదేశంలోని చాలా రాష్ట్రాల ప్రజలు ఎక్కువగా బెంగళూరుకే వెళుంటారు. ఐటీ కంపెనీల్లో ఉద్యోగాలు చేస్తూ అక్కడే నివసిస్తుంటారు. దీంతో పట్టణం కూడా బాగా విస్తరిస్తోంది. మరోవైపు ఈ సిలికాన్ సిటీలో ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టేందుకు పాలకులు ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలితం రావడం లేదు. నగర రోడ్లలో ప్రయాణం నరకయాతంగా మారిపోయింది. ఇక పీక్స్ అవర్స్, హాలిడేస్‌లో ట్రాఫిక్‌ను తప్పించుకోవడం పెద్ద టాస్క్‌గా మారింది. ఇక ఈ జాబితాలో బెంగళూరు తర్వాత పూణె రెండో స్థానంలో నిలిచింది. ఇక్కడ 10 కిలోమీటర్ల దూరానికి 27 నిమిషాల 50 సెకన్ల సమయం పడుతోంది. ఆ తర్వాత ఫిలిప్పీన్స్‌లోని మనీలా (27 నిమిషాల 20 సెకన్లు) , తైవాన్‌లోని తైచుంగ్ (26 నిమిషాల 50 సెకన్లు), జపాన్‌లోని సప్పోరో (26 నిమిషాల 50 సెకన్లు), తైవాన్‌లోని %ఖుశీస్త్రంఅబఅస్త్ర జఊఎ% (26 నిమిషాలు), జపాన్‌లోని నగోయా (24 నిమిషాల 20 సెకన్లు), ఇండొనేషియాలోని జకార్తా (23 నిమిషాల 20 సెకన్లు) తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. టామ్‌టామ్ ట్రాఫిక్ సూచిక 6 ఖండాల్లోని 55 దేశాల్లో ఉన్న 387 నగరాల మీద రీసెర్చ్ చేసి నివేదిక విడుదల చేసింది. నగరాల్లో సగటు ప్రయాణ సమయం, ఇంధన ఖర్చులతోపాటు మరికొన్ని అంశాలను ఆధారంగా చేసుకొని నివేదికను సిద్ధం చేసింది. ఇక ప్రపంచ వ్యాప్తంగా చూస్తే యూకేలోని లండన్ అత్యంత నెమ్మదిగా వాహనాలు కదిలే నగరంగా నిలిచింది. ఇక్కడ సగటున 10 కిలోమీటర్ల దూరానికి 37 నిమిషాల 20 సెకన్ల సమయం పడుతుంది.

## కొత్త ఏడాది వేళ ఉలిక్కిపడ్డ అమెరికా.. నిన్న ట్రక్కు బీభత్సం.. ఇవాళ పేలుడు, కాల్పులు



**న్యూఢిల్లీ-నవభూమి:** కొత్త ఏడాది వేళ వరుస ప్రమాదాలతో అగ్రరాజ్యం అమెరికా వణికిపోయింది. ఇప్పటికే న్యూ ఓర్లీన్స్‌లో పికప్ ట్రక్ బీభత్సం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో మృతుల సంఖ్య 15కు చేరింది. ఈ ఘటన మరవకముందే మరో రెండు ఘటనలు చోటు చేసుకున్నాయి.

టెస్లా సైబర్ ట్రక్కు పేలుడు..లాస్ వేగాస్‌లో పేలుడు సంభవించింది. అమెరికాకు కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు చెందిన ఇంటర్నేషనల్ హొటల్ వద్ద భారీ పేలుడు చోటు చేసుకుంది. హొటల్ వెలుపల ఉన్న టెస్లా సైబర్ ట్రక్కు కారులో ఈ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ఒకరు ప్రాణాలు కోల్పోయారు. సుమారు ఏడుగురు గాయపడ్డారు. న్యూ ఓర్లీన్స్‌లో ట్రక్ బీభత్సం సృష్టించిన గంటల వ్యవధిలోనే ఈపేలుడు సంభవించడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ రెండు ఘటనలకు లింక్ ఉందని.. ఉగ్రవాద చర్యగా అనిపిస్తోందని టెస్లా సీఈవో ఎలాన్ మస్క్ అనుమానం వ్యక్తం చేశారు.

**న్యూయార్క్ నైట్ క్లబ్‌లో కాల్పులు..**

ఇక బుధవారం రాత్రి న్యూయార్క్ నైట్ క్లబ్‌లో కాల్పుల ఘటన కలకలం సృష్టించింది. క్వీన్స్ కౌంటీకి చెందిన అమజురా నైట్‌క్లబ్‌లో చోటు చేసుకున్న ఈ కాల్పుల ఘటనలో 11 మంది గాయపడ్డారు. దీని వెనుక ఇద్దరు దుండుగులు ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. కొత్త ఏడాది వేళ వరుస ఘటనలతో అమెరికా ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.

# లాలు ప్రసాద్ యాదవ్ వ్యాఖ్యలపై స్పందించిన సీఎం నితీష్ కుమార్



**పాట్నా-నవభూమి:** మహాఘట్ బంధన్ లో జేడీ(యూ) అధినేత, సీఎం నితీష్ కుమార్ చేరేందుకు ద్వారాలు తెరిచి ఉన్నాయంటూ ఆర్జేడీ అధినేత, మాజీ సీఎం లాలూ ప్రసాద్ యాదవ్ బుధవారం పాట్నాలో ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఈ వ్యాఖ్యలపై గురువారం బిహార్ రాజధాని పాట్నాలో విలేకర్లు ప్రశ్నించగా.. సీఎం నితీష్ కుమార్ తనదైన శైలిలో స్పందించారు. ఆయన నవ్వుతూ.. మీరు దేని గురించి మాట్లాడుతున్నారంటూనే.. దానిని వదిలి వేయండన్నారు. ఇక లాలూ ప్రసాద్ యాదవ్ వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి లలాన్ సింగ్ సైతం స్పందించారు. తాము ఎన్డీయేతో కలిసి ఉన్నామని స్పష్టం చేశారు. దీనిపై స్పందించాల్సిన అవసరం అయితే లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రజలు ఏం కావాలో వారు చెబుతారని పేర్కొన్నారు. ఇంతకీ ఆ ఇంటర్వ్యూలో లాలూ ప్రసాద్ యాదవ్ ఏం మాట్లాడారంటే.. జేడీ యూ అధినేత నితీష్ కుమార్ తమతో చేరవచ్చునన్నారు. అలాగే తమతో కలిసి ఆయన పని చేయవచ్చని సూచించారు. నితీష్ కుమార్ తోపాటు అతడి వర్గానికి సైతం మహా ఘట్ బంధన్ లో చేరేందుకు తలుపులు తెరిచి ఉన్నాయని పునరుద్ఘాటించారు. నితీష్ తిరిగి రావాలని నిర్ణయించుకొంటే.. అతడికి స్వాగతం పలుకుతామని పేర్కొన్నారు. మళ్లీ కలిసి పని చేయడంలో.. తమకు ఎలాంటి సమస్యలు ఉండవని స్పష్టం చేశారు.

మరోవైపు లాలూ ప్రసాద్ యాదవ్ చేసిన వ్యాఖ్యలపై ఆయన కుమారుడు తేజస్వి యాదవ్ ఇలా స్పందించారు. ఈ ఇంటర్వ్యూలో అప్పటి పరిస్థితిని దాట వేయడానికి లాలూ ఇలా మాట్లాడి ఉండవచ్చునన్నారు. అయితే నితీష్ వ్యవహారంలో తేజస్వీ యాదవ్ గతంలో కీలక వ్యాఖ్యలు చేశారు. నితీష్ కుమార్ తిరిగి రావాలని కోరుకున్నా.. ఆయన్ని తీసుకోబోమని గతంలో స్పష్టం చేశారు. ఆయన్ని తిరిగి మహాఘట్ బంధన్ లోకి తీసుకోవడమంటే.. తమను తాము బాధించుకోవడంతో సమానమని స్పష్టం చేశారు.

ఇక ఇటీవల బిహార్ సీఎం ఢిల్లీ పర్యటనకు వెళ్లారు. ఆయన పర్యటనలో భాగంగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో భేటీ కావాల్సి ఉంది. కానీ జేపీ నడ్డాతో భేటీ కాకుండి తిరిగి బిహార్ కు వచ్చేశారు. అలాంటి వేళ.. లాలూ ప్రసాద్ యాదవ్ చేసిన తాజా వ్యాఖ్యలు.. బిహార్ రాజకీయల్లో ఊహాగానాలు ఊపందుకొన్నాయి. ఇంకోవైపు బిహార్ అసెంబ్లీ ఎన్నికలు ఈ ఏడాదిలోనే జరగనున్నాయి.

అదీకాక గతంలో నితీష్ కుమార్.. మహాఘట్ బంధన్ తో కలిసి ఎన్నికల్లో గెలిచారు. కానీ ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలకు కొద్ది రోజుల ముందు.. ఆయన ఆ కూటమి నుంచి బయటకు వచ్చి.. బీజేపీతో చేతులు కలిపారు. తద్వారా.. మరోసారి రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. బిహార్ అసెంబ్లీలో బీజేపీకి 84 స్థానాల బలం ఉంటే.. జేడీయూకి 48 మంది సభ్యుల బలం ఉంది.

# బీఎస్ఎఫ్‌పై సీఎం మమత ఆరోపణలు.. స్పందించిన బీజేపీ



**కోల్ కతా-నవభూమి:** బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్(బీఎస్ఎఫ్)పై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సంచలన ఆరోపణలు చేశారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రాన్ని అస్థిర పరచేందుకు బీఎస్ఎఫ్ దేశంలోని చొరబాటుదారులను ప్రోత్సహిస్తుందని ఆరోపించారు. ఇస్లాంపూర్ లోకి చొరబాటుదారులను బీఎస్ఎఫ్ దళాలు పంపుతున్నాయన్నారు. తద్వారా సితాయి, చోప్రా గుండా వారు రాష్ట్రంలోని ప్రవేశిస్తున్నారని తెలిపారు. అందుకు సంబంధించి సమాచారం తమ వద్ద ఉందన్నారు. అయితే సరిహద్దు భద్రతను పర్యవేక్షిస్తున్న బీఎస్ఎఫ్ వారిని ఎందుకు నియంత్రించడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలోని తొరబడి అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీపై దుష్ప్రచారం చేస్తే.. సహించేది లేదని ఈ సందర్భంగా సీఎం మమతా బెనర్జీ స్పష్టం చేశారు. మరోవైపు ఈ అంశంపై విచారణ జరపాలని బీఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్ రాజీవ్ కుమార్?ను సీఎం మమతా బెనర్జీ కోరారు.

**సీఎం అరోపణలపై స్పందించిన బీజేపీ..**

సీఎం మమత ఆరోపణలపై బీజేపీ స్పందించింది. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఒక్కే.. బీఎస్ఎఫ్ పై ఆరోపణలు గుప్పిస్తున్నారని విమర్శించారు. సీఎం మమతా బెనర్జీతోపాటు ఆమె మేనల్లుడు అభిషేక్ బెనర్జీతో బీఎస్ఎఫ్ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుందన్నారు. ఎందుకంటే.. మాదక ద్రవ్యాలు, మనుషులు, పశువుల అక్రమ రవాణాను బీఎస్ఎఫ్ దళాలు నియంత్రిస్తున్నాయని తెలిపారు. అయితే ఈ వ్యవహారంలో టీఎంసీ నేతల ప్రమేయం ఉందని బీజేపీ నేత అనిర్బన్ గంగూలీ వెల్లంచారు.

**బంగ్లాదేశ్‌లో పరిస్థితులు..**

ఇక బంగ్లాదేశ్ లో ప్రస్తుత పరిస్థితులు ఏం మాత్రం అనుకూలంగా లేవని.. ఈ నేపథ్యంలో బీఎస్ఎఫ్ కు సహకరించాలని ఈ సందర్భంగా తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి, సీఎం మమతా బెనర్జీకి బీజేపీ నేత గంగూలీ సూచించారు. బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు భారత్ ఆశ్రయం ఇచ్చిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. దీంతో ఇరు దేశాల మధ్య సంబంధాలు కొంత ఇబ్బందికరంగా మారాయని వివరించారు. అదీకాక.. బంగ్లాదేశ్ల లో హిందువులపై దాడులను నిలిపివేయాలని ఇప్పటికే బంగ్లాదేశ్ లోని తాత్కాలిక ప్రధాని మహమ్మద్ యూనస్ కి భారత్ విజ్ఞప్తి చేసిందని గుర్తు చేశారు.

**సర్కార్ హత్య.. స్పందించిన సీఎం మమత**

ఇక బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ముఖ్య అనుచరుల్లో ఒకరైన దుయల్ సర్కార్ ను గురువారం ఉదయం ఆగంతకులు కాల్చి చంపారు. మాల్డాలో జిల్లాలో అతడు తృణమూల్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గా ఎన్నికయ్యాడు. సర్కార్ హత్యను సీఎం మమతా బెనర్జీ ఖండించారు. ఈ హత్యకు పాల్పడిన నిందితులను వెంటనే పట్టుకోవాలని ఉన్నతాధికారులను సీఎం మమతా బెనర్జీ ఆదేశించారు.

## ఏకరూపంలోకి.. మనుషుల మధ్య రంగు, ఆకారంలో తేడాలు మాయమవుతాయా?



**వాషింగ్టన్-నవభూమి:** భవిష్యత్తులో మనుషులు ఇప్పుడున్నట్టు కనిపించరా? మనుషుల మధ్య రంగు, ఆకారంలో తేడాలు మాయమవుతాయా? అంటే అవుననే అభిప్రాయపడుతున్నారు జన్యు శాస్త్రవేత్తలు. మనుషుల్లో జన్యుపరమైన పరివర్తన రావడానికి 50 వేల ఏండ్లు సరిపోతాయని అంచనా వేస్తున్నారు. 30 ఏండ్లకు ఒక తరంగా లెక్కిస్తే 50 వేల ఏండ్లలో 1,667 తరాలు మారతాయని, ఈ కాలంలో మనుషుల్లో శారీరకంగా చాలామార్పు సంభవించవచ్చని యూకేలోని ఆంగ్లియా రస్కిన్ యూనివర్సిటీ జెనెటిసిస్ట్ జేసన్ హాడ్జసన్ తెలిపారు. రానున్న కాలంలో ప్రపంచ జనాభా మధ్య సారూప్యత పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. ఇప్పుడు ఒక ప్రాంతం వారు ఆ ప్రాంతానికి చెందిన వారితోనే పిల్లలను కంటుండటం వల్ల ప్రాంతాలను బట్టి మనుషుల రంగు, ఆకారంలో మార్పులు కనిపిస్తున్నాయని చెప్పారు. మనుషుల వలసలు పెరిగిపోవడం, భాగస్వామి ఎంపికలో వైవిధ్యత వల్ల మరో 50 వేల ఏండ్ల తర్వాత మనుషుల్లో ఏకరూపత కనిపించవచ్చని, రంగు, ఆకారంలో తేడా పెద్దగా ఉండదని అంచనా వేశారు.

# అన్నాడీఎంకే సమన్వయకర్తను నేనే..



**చెన్నై-నవభూమి:** అన్నాడీఎంకే( 2021లో చేసిన తీర్మానం ప్రకారం, సమన్వయకర్తగా తానే కొనసాగుతున్నానని, అందువల్ల పార్టీని తనకే అప్పగించాలని, రెండాకుల చిహ్నం ఎడప్పాడి పళనిస్వామి వినియోగించడంపై నిషేధం విధించాలని మాజీ ముఖ్యమంత్రి ఒ.పన్నీర్‌సెల్వంకేంద్ర ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన ఈసీ ముందు తాజాగా అఫిడవిట్ దాఖలు చేశారు. మాజీ ముఖ్యమంత్రి జయలలిత మరణానంతరం పార్టీలో తలెత్తిన విభేదాల కారణంగా ఒ.పన్నీర్‌సెల్వం బృందం పార్టీకి దూరం కాగా, అనంతరం జరిగిన పరిణామాల్లో ఆయన పార్టీలో విలనమైన విషయం తెలిసిందే. ఆ సమయంలో పన్నీర్‌సెల్వం సమన్వయకర్తగా, పళనిస్వామి ఉప సమన్వయకర్తగా ఎంపికయ్యారు. అలాగే, ముఖ్యమంత్రిగా ఎడప్పాడి కొనసాగేలా పార్టీ నిర్ణయం తీసుకుంది. అనంతరం జరిగిన ఎన్నికల్లో పార్టీ పరాజయం కావడంతో, మళ్లీ పార్టీలో లుకలుకలు చోటుచేసుకున్నాయి. ఒ.పన్నీర్‌సెల్వం ఆయన మద్దతుదారులను పార్టీ నుంచి తొలగించి, పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎడప్పాడి పళనిస్వామిని ఎంపిక చేశారు. ప్రస్తుతం పార్టీ, చిహ్నం ఆయన ఆధీనంలోనే ఉన్నాయి. దీనిని సవాల్ చేస్తూ పన్నీర్‌సెల్వం న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో, ఎన్నికల సంఘం అన్నాడీఎంకేకు రెండాకుల చిహ్నం కేటాయించడంపై నిషేధం విధించాలని కోరుతూ దిండుగల్‌కు చెందిన సూర్యమూర్తి మద్రాసు హైకోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్ విచారించిన న్యాయస్థానం, ఎన్నికల సంఘం 4 వారాల్లో నిర్ణయం తీసుకోవాలని ఉత్తర్వులు జారీచేసింది. అనంతరం గత నెల 23, 24 తేదీల్లో పళనిస్వామి, పుహళేంది, న్యాయవాది రామ్‌కుమార్ ఆదిత్యన్, సూర్యమూర్తి తదితరుల తరఫున ఎన్నికల సంఘంలో వినతిపత్రాలు సమర్పించారు. రెండాకుల చిహ్నం కేటాయింపుపై ఒ.పన్నీర్‌సెల్వం ఎన్నికల సంఘానికి సమర్పించిన వినతిపత్రంలో… 2021 తీర్మానం ప్రకారం, ప్రస్తుతం పార్టీ సమన్వయకర్తగా తాను వ్యవహరిస్తున్నానని తెలిపారు. ప్రస్తుతం అందుకు సంబంధించిన కేసు న్యాయస్థానంలో విచారణలో ఉన్నందున, పళనిస్వామికి పార్టీ, చిహ్నాన్ని అప్పగించిన ఎన్నికల సంఘం, తన నిర్ణయం వెనక్కి తీసుకోవాలని ఓపీఎస్ పేర్కొన్నారు. స్థానిక గ్రీమ్స్ రోడ్డులోని ఓ అపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్ అద్దెకు తీసుకుని వున్న ఓపీఎస్.. జ్యోతిష్యుల సూచన మేరకు ఇల్లు మారే యోచనలో వున్నట్లు తెలుస్తోంది. రోజురోజుకు ఆయన రాజకీయంగా బలహీనపడుతుండడం, ఆయన ప్రత్యర్థి ఈపీఎసకు పార్టీ, చిహ్నం కేటాయించడం తదితరాలు ఓపీఎస్?ను ఆలోచనలో పడేశాయి. గత పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ() మద్దతుతో ఇండిపెండెంట్‌గా పోటీచేసి విజయం సాధించి, మళ్లీ పార్టీ తన చేతుల్లోకి తీసుకోవాలని ఓపీఎస్ భావించినా, ఆయన ఘోరపరాజయంతో దానికి ఫుల్‌స్టాప్ పడింది. ఈ నేపథ్యంలో, ప్రస్తుత ఉంటున్న ఇల్లు మారిస్తే మంచిదని ఓ జ్యోతిష్యుడు ఓపీఎసకు సలహా ఇచ్చినట్లు సమాచారం. దీంతో, మరో ఇంటికి మారడంపై ఓపీఎస్ తన సహచరులతో చర్చించినట్లు తెలిసింది.

## మాకు విదేశీ నిపుణులు అక్కర్లేదు! హెచ్1బీ వీసాపై అమెరికన్ల మనోగతం



**వాషింగ్టన్-నవభూమి:** అగ్రరాజ్యం అమెరికాలో హెచ్-1బీ వీసాలపై అటు రాజకీయ నేతల్లో, ఇటు పౌర వర్గాల్లో జోరుగా చర్చ సాగుతున్నది. వాస్తవానికి హెచ్-1బీ వీసా ద్వారా విదేశీయులను రప్పించాల్సిన స్థితిలో అమెరికా లేదని ఆ దేశానికి చెందిన మెజార్టీ ప్రజలు అభిప్రాయపడుతున్నారు. తక్కువ స్థాయిలో నైపుణ్యం గల గ్రాడ్యుయేట్లను అమెరికా తయారు చేస్తున్నదన్న వాదనను వారు కొట్టిపారేస్తున్నారు. రాస్మూసేన్ అనే సంస్థ తాజా నివేదిక ప్రకారం వైట్ కాలర్ ఉద్యోగాలకు శిక్షణ ఇవ్వడానికి, నియమించడానికి నిపుణులైన ఉద్యోగులు, కార్మికులు ఇప్పటికే దేశంలో తగినంత మంది ఉన్నారని, కొత్తగా నిపుణులైన విదేశీయులను రప్పించాల్సిన అవసరం లేదని మెజార్టీ అమెరికన్లు స్పష్టం చేస్తున్నారు.

ఇటీవల జరిపిన ఈ సర్వేలో అధిక శాతం హెచ్-1బీ వీసా కార్యక్రమాన్ని విస్తృతం చేయాల్సిన అవసరం లేదని తెగేసి చెప్పారు. ఇప్పటికే అమెరికా కావల్సినంత మంది నిపుణులను కలిగి ఉందని 60 శాతం పౌరులు అభిప్రాయపడ్డారు. కొత్తగా విదేశాల నుంచి రప్పించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఈ దృక్పథం రిపబ్లికన్లలో బలంగా ఉంది. 65 శాతం స్వింగ్ ఓటర్లు, 47 శాతం డెమొక్రాట్లు కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేయగా, 26 శాతం మాత్రమే కొత్త నైపుణ్యాన్ని తీసుకురావాలని పేర్కొన్నారు.


**నిపుణులను రప్పించాల్సిందే**

అమెరికాలో ప్రధాన కంపెనీలైన అమెజాన్, గూగుల్, టెస్లాల్లో ప్రధాన ఉద్యోగాల్లో నియామకానికి ఈ హెచ్-1బీపైనే ఎక్కువగా ఆధారపడి ఉన్నాయి. స్థానికంగా తమకు సరిపడా నిపుణులైన సిబ్బంది లభ్యం కావడం లేదని, తమ సంస్థలు పూర్తి స్థాయిలో పనిచేయాలంటే విదేశాల నుంచి రప్పించే వారిపైనే ఆధారపడక తప్పదని, కార్మిక అంతరాలను ఈ విధానం పూరిస్తుందని ఇవి పేర్కొంటున్నాయి. అయితే వీరి కారణంగా స్థానికులైన అమెరికన్లు వేతన అణచివేతకు గురవుతున్నారని, చవకగా వచ్చే నిపుణుల కారణంగా వారి ఉపాధి అవకాశాలు దెబ్బతినడమే కాక, శ్రమదోపిడీకి గురవుతున్నారని మరికొందరు వాదిస్తున్నారు.

**ట్రంప్ పార్టీలోనే భేదాభిప్రాయాలు**

అమెరికాలోని కంపెనీలలో పనిచేయడానికి నిపుణులైన విదేశీ కార్మికులు, ఉద్యోగులను కంపెనీలు రప్పించుకునేందుకు హెచ్-1బీ వీసాలను ప్రభుత్వం జారీ చేస్తుంది. దీని కారణంగా భారత్, చైనా లాంటి దేశాల్లోని నిపుణులకు మంచి అవకాశాలు లభిస్తున్నాయి. ఇటీవల అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ గెలవడంతో ఈ వీసాల సంఖ్య తగ్గిస్తారని తొలుత ప్రచారం జరిగినా తన ముఖ్య సలహాదారులు, డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియన్సీ (డీఓజీఈ) సంయుక్త సారథులుగా నియమితులైన ఎలాన్ మస్క్, వివేక్ రామస్వామి లాంటి వారు ఈ వీసా విధానానికి మద్దతు ఇచ్చారు. టాలెంట్ ఎక్కడున్నా ప్రోత్సహించాలన్నది వారి వాదన. తర్వాత ట్రంప్ సైతం వారికి మద్దతుగా గళం కలిపారు. తాను ఎల్లప్పుడూ ఈ వీసా విధానానికి అనుకూలమేనని ప్రకటించారు. దీంతో ట్రంప్ పార్టీలోనే దీనిపై భేదాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

# అవయవదానంపై పెరుగుతున్న అవగాహన



**చెన్నై:-నవభూమి:** ప్రభుత్వ యంత్రాంగం చేపడుతున్న ప్రచారం, నిండుప్రాణాన్ని కాపాడాల్సిన ఆవశ్యకత తదితరాల నేపథ్యంలో అవయవదానంపై ప్రజల్లో అవగాహన పెరుగుతోంది. రాష్ట్రంలో గత ఏడాది 266 మంది అవయవదానం చేయడమే ఇందుకు నిదర్శనం. అలాగే, 1,484 అవయవమార్పిడి శస్త్రచికిత్సలు నిర్వహించినట్లు ఆరోగ్యశాఖ తెలిపింది. రోడ్డు నిబంధనలు అతిక్రమించిన వాహనాలతో ప్రతిరోజూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ ప్రమాదాల్లో అనేకమంది మృత్యువాతపడుతున్నారు. అదే సమయంలో రోడ్డు, అగ్ని ప్రమాదాల్లో చికిత్స పొందుతున్న వారికి అవయవాల మార్పిడి చేసి పునర్జన్మ ఇవ్వాల్సివస్తోంది. కానీ, అవయవదానం చేసే వారి సంఖ్య తక్కువగా ఉంటోంది. ఈ నేపథ్యంలో, రాష్ట్రంలో 2008లో కలైంజర్ అవయవదానం ప్రాజెక్ట్ ప్రారంభించారు. 2015లో ఆ ప్రాజెక్ట్ తమిళనాడు శరీర అవయవాల మార్పిడి శస్త్రచికిత్స కమిషనరేట్‌గా పేరు మారింది. ఆ ప్రకారం, మృతుల కుటుంబీకుల అంగీకారంతో అవయవాలను ప్రత్యేక శస్త్రచికిత్స ద్వారా వెలికితీసి అవసరమైన ఆసుపత్రులకు పంపిస్తున్నారు.

ఈ నేపథ్యంలో 2023లో అవయవదానం చేసే వారికి ప్రభుత్వ లాంఛనాలతో నివాళులర్పిస్తామని ముఖ్యమంత్రి స్టాలిన్(%జస్త్రఅవట వీఅఅఅర్‌వతీ ్ఘశ్రీఅఅ%) ప్రకటించారు. ఆ ప్రకారం, అవయవదానం చేసే వారి భౌతికదేహాలకు ప్రభుత్వం అధికారికంగా అంత్యక్రియలు నిర్వహిస్తోంది. ఈ విషయమై ఆరోగ్యశాఖ అధికారులు మాట్లాడుతూ… అవయవదానం చేసే వారి భౌతికదేహాలకు ప్రభుత్వ లాంఛనాలతో అంజలి ఘటిస్తామనే ప్రకటన నేపథ్యంలో, అవయవదానం చేసేవారి సంఖ్య క్రమంగా పెరుగుతోందన్నారు. గత ఏడాది 266 మంది అవయవదానం చేయగా, 1,484 అవయవ మార్పిడి శస్త్రచికిత్స నిర్వహించామని తెలిపారు. 2008లో ప్రారంభమైన ఈ ప్రాజెక్ట్‌లో ఇప్పటివరకు 2,053 మంది అవయవదానం చేయగా, 12,104 అవయవమార్పిడి శస్త్రచికిత్సలు చేసినట్లు తెలిపారు. అలాగే, 14,300 మంది అవయవాలు దానం చేసేందుకు పేర్లు నమోదుచేసుకున్నారన్నారు. 2021లో 14 ప్రభుత్వ వైద్యకళాశాల ఆస్పత్రుల్లో మాత్రమే అవయవమార్పిడి శస్త్రచికిత్సలకు అనుమతులివ్వగా, ప్రస్తుతం అన్ని ప్రభుత్వ వైద్యకళాశాల ఆసుపత్రులకు విస్తరించినట్లు అధికారులు తెలిపారు.

# పెళ్లి చేసుకున్న 'బుట్ట బొమ్మ' సింగర్ అర్మాన్ మాలిక్

బుట్ట బొమ్మ సాంగ్ ఫేం బాలీవుడ్ సింగర్ అర్మాన్ మాలిక్ పెళ్లి బంధంలోకి అడుగుపెట్టాడు. తన చిరకాల స్నేహితురాలు ఇన్ఫ్లుయెన్సర్ ఆష్నా ష్రాఫ్‌ను వివాహం చేసుకున్నాడు. అర్మాన్ మాలిక్ ఆగస్ట్ 2023లో ఆష్నా ష్రాఫ్‌కి ప్రపోజ్ చేశాడు. దీంతో ఆగష్టులోనే ఈ జంట నిశ్చితార్థం జరిగింది. అయితే తాజాగా ఈ జంట పెళ్లి చేసుకున్నట్లు అధికారికంగా ప్రకటించింది. కాగా వీరి పెళ్లికి



సంబంధించిన ఫొటోలను ఎక్స్ వేదికగా పంచుకున్నారు అర్మాన్. ఈ పోస్ట్‌కి 'నువ్వు నా ఇల్లు' అంటూ రాసుకొచ్చాడు. అల్లు అర్జున్ నటించిన అలా వైకుంఠపురంలో సినిమాలో బుట్ట బొమ్మ సాంగ్‌తో నేషనల్ వైడ్‌గా పాపులర్ అయ్యాడు అర్మాన్. ఇదే కాకుండా వరుణ్ తేజ్ నటించిన తొలిప్రేమ, నా పేరు సూర్య నా ఇల్లు ఇండియా తదితర సినిమాలలో పాటలు పాడాడు ఈ బాలీవుడ్ సింగర్.

నవచిత్ర





# గేమ్ ఛేంజర్.. బీటౌన్ వెయిటింగ్‌కు కారణమేంటో?

టాలీవుడ్ స్టార్ హీరో రామ్ చరణ్, కోలీవుడ్ ప్రముఖ దర్శకుడు శంకర్ కాంబినేషన్ లో తెరకెక్కిన గేమ్ ఛేంజర్.. మరో ఎనిమిది రోజుల్లో సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. మూవీలో బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ హీరోయిన్ గా నటించగా.. తెలుగమ్మాయి అంజలి మరో ఫిమేల్ లీడ్ రోల్ లో కనిపించనున్నారు. శ్రీకాంత్, ఎస్ జే సూర్య సహా పలువురు కీలక పాత్రలు పోషించగా.. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ పై స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు గ్రాండ్ గా నిర్మించారు. రూ.350 కోట్లకు పైగా బడ్జెట్ తో రూపొందించినట్లు సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. అయితే రిలీజ్ డేట్ దగ్గర పడుతున్నందున.. మేకర్స్ ఇప్పుడు ప్రమోషన్స్ తో బిజీగా ఉన్నారు. ఇప్పటికే సినిమా నుంచి మేకర్స్ టీజర్ తో పాటు జరగండి, రా మచ్చా మచ్చా, హైరానా, దోప్ సాంగ్స్ రిలీజ్ చేయగా.. సూపర్ రెస్పాన్స్ వచ్చింది. త్వరలో మరో రెండు సాంగ్స్ విడుదల చేయనున్నారు. ఇప్పుడు మరికొద్ది నిమిషాల్లో ట్రైలర్ ను మేకర్స్ రివీల్ చేయనుండగా.. మెగా అభిమానులు, సినీ ప్రియులు ఎదురుచూస్తున్నారు. వాటితో పాటు బాలీవుడ్ డిస్ట్రిబ్యూటర్స్ కూడా ఈగర్ గా వెయిట్ చేస్తున్నారు. ట్రైలర్ ఎలా ఉంటుందో.. మేకర్స్ ఎలా కట్ చేశారో.. ఎలాంటి బజ్ క్రియేట్ అవుతుందోనని ఎదురుచూస్తున్నారు. ఎందుకంటే థియేట్రికల్ ట్రైలర్.. ఎఫెక్ట్ ఆడియన్స్ పై కచ్చితంగా ఉంటుంది. వేరే లెవెల్ బజ్ ను క్రియేట్ అయ్యేందుకు తోడ్పడుతుంది. బుకింగ్స్ ఎలా ఉన్నాయంటే.. దాంతో పాటు హిందీ డిస్ట్రిబ్యూటర్లు.. సినిమాపై భారీగా పెట్టుబడి పెట్టారు. దీంతో ట్రైలర్ బలమైన ప్రభావం చూపించాలని కోరుకుంటున్నారు. అదే సమయంలో రీసెంట్ గా పుష్ప 2: ది రూల్.. నార్త్ లో ఎలాంటి హిట్ అయిందో అందరికీ తెలిసిందే. కనీవినీ ఎరుగని రీతిలో దూసుకుపోతూ సంచలనం సృష్టిస్తోంది. ఎన్నో రికార్డులు.. మరెన్నో ఘనతలు సాధించింది. దీంతో ఇప్పుడు గేమ్ ఛేంజర్ బీటౌన్ లో ఎలాంటి హిట్ అవుతుందోనని అంతా డిస్కస్ చేసుకుంటున్నారు. అదే సమయంలో మేకర్స్ కూడా నార్త్ లో ప్రమోషనల్ కార్యక్రమాలు ప్లాన్ చేస్తున్నారు. త్వరలో ముంబైలో సందడి చేయనున్నారు. మరి గేమ్ ఛేంజర్ మూవీ.. బీటౌన్‌లో ఎలాంటి విజయం సాధిస్తుందో వేచి చూడాలి.

# బన్నీతో మళ్లీ కొరటాల చర్చలు.. ఇప్పట్లో సాధ్యమేనా?

టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ రీసెంట్ గా పుష్ప 2: ది రూల్ మూవీతో ఎలాంటి హిట్ అందుకున్నారో అందరికీ తెలిసిందే. రిలీజ్ అయిన అన్ని సెంటర్స్ లో ఇప్పటికీ దూసుకుపోతోంది. బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లను రాబడుతోంది. రూ.1700 కోట్లకు పైగా కలెక్షన్ను సాధించి.. బాహుబలి-2, దంగల్ రికార్డ్స్ పై కన్నేసింది. బాలీవుడ్ లో పుష్ప-2 మూవీ ప్రభంజనం మామూలుగా లేదు. బీటౌన్ లో హైయెస్ట్ వసూళ్లు సాధించిన ఇండియన్ మూవీగా ఘనత సాధించింది. అలా బన్నీ క్రేజ్ వేరే లెవెల్ కు చేరింది. అదే సమయంలో ఆయన అప్ కమింగ్ చిత్రాలపై అందరి దృష్టి పడింది. కొత్త చిత్రాలతో ఎలా అలరిస్తారోనని అంద రూ ఎదురుచూస్తు న్నారు. అల్లు అర్జున్.. తన నెక్స్ట్ మూవీ డైరెక్టర్ త్రివిక్రమ్ తో చేయనున్నారని ఎప్పటి నుంచో టాక్ వినిపిస్తోంది. అఫీషియల్ అనౌన్స్మెంట్ రాకపోయినప్పటికీ నిర్మాత నాగవంశీ ఎప్పటికప్పుడు అప్డేట్స్ ఇస్తున్నారు. బన్నీ కాస్త ఫ్రీ అయ్యాక త్రివిక్రమ్-అల్లు అర్జున్ మూవీ షూటింగ్ స్టార్ట్ చేస్తామని రీసెంట్ గా తెలిపారు. స్క్రిప్ట్ వర్క్



పూర్తైనట్లు వెల్లడించారు. అదే సమయంలో ఇప్పుడు అల్లు అర్జున్ తో మాస్ డైరెక్టర్ కొరటాల శివ చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. రీసెంట్ గా దేవర మూవీతో సూపర్ హిట్ అందుకున్న ఆయన.. ప్రస్తుతం సీక్వెల్ పనులతో బిజీగా ఉన్నారు. ఇప్పుడు బన్నీతో మూవీ చేసేందుకు చర్చించినట్లు సమాచారం. అయితే ఈ కాంబినేషన్ ఇప్పటిది కాదన్న విషయం తెలిసిందే. కొన్నేళ్ల క్రితం కొరటాల, బన్నీ కలిసి ఓ సినిమా చేయాలనుకున్నారు. కాన్సెప్ట్ పోస్టర్ ను కూడా రిలీజ్ చేశారు. కానీ ఏమైందో తెలియదు.. ఆ ప్రాజెక్ట్ హోల్డ్ లోకి వెళ్ళిపోయింది. ఆ తర్వాత పుష్ప సిరీస్ చిత్రాల్లో బన్నీ నటించగా.. కొరటాల దేవర చేశారు. ఇప్పుడు మళ్లీ ఓ స్టోరీని అల్లు అర్జున్ కు కొరటాల శివ నెరేట్ చేశారని సమాచారం. అయితే ఒకవేళ బన్నీ.. కొరటాల స్టోరీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినా ఆ సినిమా తెరకెక్కడానికి కచ్చితంగా టైమ్ పడుతుంది. ఎందుకంటే త్రివిక్రమ్ తో సినిమా అయ్యాక.. ఎప్పుడో కమిట్ అయిన సందీప్ రెడ్డి వంగాతో వర్క్ చేయనున్నారు అల్లు అర్జున్. అలా త్రివిక్రమ్, సందీప్ చిత్రాలు పూర్తయ్యేసరికి ఏం లేదన్నా నాలుగేళ్లు కచ్చితంగా పడుతుంది. దాంతోపాటు పుష్ప-3 కూడా బన్నీ చేయాల్సి ఉంది. అటు కొరటాల చేతిలో దేవర-2 ఉంది. ఆ మూవీ ఎప్పుడు స్టార్ట్ అవుద్దో ఇంకా తెలియదు. కాబట్టి కొరటాల- బన్నీ ప్రాజెక్ట్ సెట్స్ పై వెళ్లడానికి టైమ్ పట్టడం పక్కా అనే చెప్పాలి. అన్నీ కుదిరితే 2030లో ఆ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉంది. మరి చూడాలి ఏం జరుగుతుందో..

# డాకు మహారాజ్- బిజినెస్ కూడా గట్టిగానే!



నందమూరి నటసింహం బాలకృష్ణ హీరోగా బాబీ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న 'డాకు మహారాజ్' జనవరి 12న థియేటర్స్ లోకి రాబోతోంది. బాలయ్య కెరియర్ లోనే భారీ బడ్జెట్ తో సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ శ్రీకర స్టూడియోస్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించాయి. ఇప్పటికే ఈ సినిమా నుంచి వచ్చిన టీజర్, సాంగ్స్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇదిలా ఉంటే మూవీ ప్రమోషన్స్ విషయంలో ఈ వారం నుంచి మరింత స్పీడ్ పెంచబోతున్నారు. ప్రీరిలీజ్ ఈవెంట్ ని ఏపీలో చేయడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇక సినిమా ప్రీరిలీజ్ బిజినెస్ ఇప్పటికే కంప్లీట్ అయినట్లు తెలుస్తోంది. తెలుగు రాష్ట్రాలతో పాటు ఓవర్సీస్ లో బిజినెస్ డీల్స్ క్లోజ్ అయ్యాయి. నైజాంలో ఈ సినిమా హక్కులు దిల్ రాజు సొంతం చేసుకున్నారు ఓవర్సీస్ లో శ్లోక ఎంటర్టైన్మెంట్స్, రాధాకృష్ణ ఎంటర్టైన్మెంట్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని రిలీజ్ చేస్తున్నారు. ఆంధ్రాలో 40 కోట్ల మేరకు బిజినెస్ జరిగింది. ఇక సీడెడ్ లో కూడా భారీ బిజినెస్ జరిగినట్లు టాక్ వినిపిస్తోంది. బాలయ్య కెరియర్ లోనే అత్యధిక ప్రీరిలీజ్ ఈ చిత్రానికి జరిగిందని టాక్. 'వాల్తేరు వీరయ్య' లాంటి బ్లాక్ బస్టర్ తర్వాత బాబీ దర్శకత్వంలో ఈ చిత్రం రాబోతోంది. అలాగే హ్యాట్రిక్ హిట్స్ తర్వాత బాలయ్య నుంచి 'డాకు మహారాజ్' వస్తోంది. అందుకే మూవీ పైన అంచనాలు భారీగా ఉన్నాయి. కచ్చితంగా సంక్రాంతి రేసులో బాలయ్య ఈ చిత్రంతో బ్లాక్ బస్టర్ అందుకుంటాడని ఫ్యాన్స్ బలంగా నమ్ముతున్నారు. మూవీ ట్రైలర్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ ట్రైలర్ తర్వాత సినిమాపైన అంచనాలు మరింత పెరిగే అవకాశం ఉందని అనుకుంటున్నారు. బాలయ్య ఈ చిత్రంలో కూడా డ్యూయల్ రోల్ లోనే కనిపించబోతున్నట్లు తెలుస్తోంది. ప్రగ్యా జైస్వాల్, శ్రద్ధా శ్రీనాథ్, ఊర్వశీ రౌతేలా ఈ చిత్రంలో హీరోయిన్స్ గా నటించారు. చాందిని చౌదరి కీలక పాత్రలో కనిపించబోతోంది. థమన్ ఈ సినిమాకి సంగీతం అందించారు. సంక్రాంతి అంటేనే బాలయ్యకి సెంటిమెంటల్ గా కూడా కలిసొచ్చే కాలం. గ్రామీణ ప్రాంతాలలో ప్రేక్షకులు ఈ సమయంలో ఎక్కువగా సినిమాలు చూడటానికి ఇష్టపడతారు. అందుకే 'డాకు మహారాజ్' ఈ సారి సంక్రాంతి రేసులో జోరు చూపించడం ఖాయం అనుకుంటున్నారు. దీంతో పాటు రామ్ చరణ్ 'గేమ్ చేంజర్', విక్టరీ వెంకటేష్ 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాలు సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకొస్తున్నాయి. వీటిలో ఏది ఫెస్టివల్ విన్నర్ గా నిలుస్తుందనేది ఆసక్తికరంగా మారింది.

# ఫిష్ వెంకట్‌కి పవన్ కళ్యాణ్ సహాయం!



కమెడియన్ ఫిష్ వెంకట్ గత కొంత కాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతోన్న సంగతి తెలిసిందే. సినిమా అవకాశాలు వచ్చినా వెళ్లలేని పరిస్థితులు. శరీరం ఏమాత్రం సహకరించకపోవడంతో ఇంటి దగ్గరే ఉంటున్నారు. దీనికి తోడు ఆర్థిక సమస్యలు చుట్టుముట్టాయి. సహాయం అంటూ ఇప్పటికే ఆయన చేసిన వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సహాయం అందించారు. రెండు లక్షల రూపాయలు సహాయం అందించారు. తన అనారోగ్య సమస్యను వివరించడంతో వెంటనే అన్ని విధాలా సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ విషయాన్ని వెంకట్ ఓ వీడియో ద్వారా తెలిపారు. కష్టకాలంలో ఆదుకున్న పవన్ కల్యాణ్, ఆయన కుటుంబం ఎప్పుడూ సంతోషంగా ఉండాలని వెంకట్ కోరుకున్నారు. ఈ వీడియోను పవన్ అభిమానులు షేర్ చేస్తున్నారు. ఫిష్ వెంకట్ కొంత కాలంగా డయాబెటిక్, బీపీ సమస్యలు తలెత్తడం, కాలు పూర్తిగా ఇన్ఫెక్షన్ కు గురికావడంతో పాటు రెండు కిడ్నీలు ఫెయిల్ అయ్యాయి. కమెడియన్‌గా, ఫైటర్ గా ఫిష్ వెంకట్ కి ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. ఇప్పటివరకూ ఎన్నో సినిమాల్లో నటించారు. ఒకప్పుడు స్టార్ హీరోల సినిమాల్లో కామెడీ విలన్ అంటే ఫిష్ వెంకట్ ఉండాల్సిందే. నటుడిగా అంత ఫేమస్ అయ్యాడు. తెరపై కనిపించేది కొన్ని నిమిషాలే అయినా ఫిష్ వెంకట్ కనిపిస్తే ప్రేక్షకుల నోట నవ్వు తన్నుకొచ్చేది. అమాయకమైన ఎక్స్ ప్రెషన్స్ తో తనకంటూ ప్రత్యేకమైన క్రియేట్ చేసుకున్న నటుడాయన. 'ఆది' సినిమాతో ఫిష్ వెంకట్ కెరీర్ ప్రారంభమైంది. అటుపై చాలా సినిమాల్లో నటించాడు. 2023 లో 'లింగొచ్చా' అనే సినిమాలోనూ నటించాడు. మళ్లీ ఆ తర్వాత అనారోగ్యం కారణంగా తెరపై కనిపించలేదు.

# ఆస్ట్రేలియాతో ఐదో టెస్ట్.. తుది జట్టు ఇదేనా..? రోహిత్‌ను పక్కనపెట్టే రిస్క్ చేస్తారా..?



**సిడ్నీ-నవభూమి:** బోర్డర్ - గవాస్కర్ ట్రోఫీలో భాగంగా శుక్రవారం నుంచి సిడ్నీ వేదికగా చివరి టెస్టు జరుగనున్నది. ఇప్పటికే సిరీస్‌లో 2-1 ఆధిక్యంలో ఉన్న ఆస్ట్రేలియా ఎలాగైనా ఈ టెస్టును సైతం గెలిచి ట్రోఫీని ఎగరేసుకుపోవాలని ఉవ్విళ్లూరుతుం ది. ఇక టీమిండియా సిడ్నీలో ఆస్ట్రేలియాను ఓడిం చి సిరీస్‌ను సమం చేసి పరువు కాపాడుకోవాలని ప్రయత్నంలో ఉన్నది. చివరి టెస్టులో టీమిండియా పలు కీలక మార్పులు చేసే అవకాశం ఉన్నట్లుగా ప్రచారం జరుగుతుంది. ముఖ్యంగా గత కొంతకాలంగా ఫామ్ లేమితో విమర్శలు ఎదుర్కొంటున్న కెప్టెన్ రోహిత్ శర్మను పక్కన పెట్టే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. రేపటి టెస్టులో తుది జట్టులో రోహిత్ ఉంటాడా? లేదా? అన్నది ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. హెడ్‌కోచ్ గౌతమ్ గంభీర్ సైతం ఈ ప్రశ్నకు సమాధానం ఇవ్వకుండా.. దాటవేయడం ఆ వార్తలకు మరింత బలాన్ని ఇచ్చినట్లయ్యింది. బోర్డర్ - గవాస్కర్ టెస్ట్ సిరీస్ చివరి మ్యాచ్‌లో టీమిండియా రెగ్యుల్ కెప్టెన్ లేకుండానే బరిలోకి దిగుతుందా..? నిజంగానే ఆ సాహసం చేస్తుందా? అనేది మరికొద్ది గంటల్లో తేలనున్నది.

**ఫామ్‌లేమితో హిట్‌మ్యాన్ సతమతం..**

రోహిత్ గతకొంతకాలంగా పరుగులు సాధించడం లో విఫలమవుతూ వస్తున్నాడు. ఈ క్రమంలో చివరి టెస్టులో చోటు దక్కుతుందా? పక్కన పెడుతారా? అన్న చర్చ సాగుతుంది. హెడ్‌కోచ్ గంభీర్ ఈ విషయంలో ఎలాంటి వ్యాఖ్యలు చేయకపోయినా.. రోహిత్‌ని టీమ్ మేనేజ్‌మెంట్ పక్కనపెట్టే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తుంది. సిడ్నీ టెస్టుకు ముందు విలేకరుల సమావేశంలో పాల్గొన్న హెడ్ కోచ్ గంభీర్‌ను ప్లేయింగ్-11లో రోహిత్ పేరు ఉంటుందా? అని ప్రశ్నించగా.. క్లారిటీ ఇవ్వలేదు. తుది జట్టును మ్యాచ్‌కు ముందు పిచ్‌ను పరిశీలించిన తర్వాత నిర్ణయం తీసుకుంటామని చెప్పాడు. సిరీస్‌లో రోహిత్ పేలవ ఫామ్ భారత్‌కు ఆందోళన కలిగిస్తోంది.

# 450 కోట్ల కుంభకోణం..

**టీమిండియా స్టార్‌కు సీఐడీ నోటీసులు**

**న్యూదిల్లీ-నవభూమి:** భారత జట్టు స్టార్ బ్యాటర్ ఓ భారీ స్కామ్‌లో చిక్కుకున్నాడు. ఏకంగా రూ.450 కోట్ల కుంభకోణంలో అతడు ఇరుక్కున్నాడు. దీంతో అతడికి సీఐడీ నోటీసులు జారీ చేసింది.

పోంజీ కుంభకోణం.. గుజరాత్‌తో పాటు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన స్కామ్ ఇది. ఇప్పుడు దీని సెగ టీమిండియా క్రికెటర్లకూ తాకింది. బ్యాంకులతో పోల్చుకుంటే అధిక వడ్డీ ఇస్తామంటూ సామాన్య ప్రజలను నమ్మించి రూ.6 వేల కోట్లు సేకరించిన ఈ కేసులో బీజెడ్ గ్రూప్ సీఈవో భూపేంద్ర సింగ్ ఝాలాను గుజరాత్ సీఐడీ ఇప్పటికే అరెస్ట్ చేసింది. ఇందులో గుజరాత్ టైటాన్స్ కెప్టెన్, టీమిండియా స్టార్ బ్యాటర్ శుబ్‌మన్ గిల్‌తో పాటు జీటీ ఆటగాళ్లు సాయి సుదర్శన్, రాహుల్ తెవాటియా, మోహిత్ శర్మ వంటి పలువురు ప్రముఖ క్రికెటర్లు ఇన్వెస్ట్‌మెంట్ చేసినట్లు తాజాగా బయటకు వచ్చింది.

వివాదాస్పదంగా మారిన బీజెడ్ గ్రూప్‌నకు చెందిన రూ.450 కోట్లకు సంబంధించిన లావాదేవీల మీద ఆరాతీస్తోంది సీఐడీ. ఇందులో భాగంగా గుజరాత్ ఆటగాళ్లకు సమన్లు జారీ చేయనుందని తెలుస్తోంది. వాళ్ల నుంచి మరిన్ని డీటెయిల్స్ తీసుకున్న తర్వాత తదుపరి చర్యలు తీసుకోనుందని సమాచారం. ఈ సంస్థలో గిల్ రూ.1.95 కోట్లు పెట్టుబడి పెట్టాడని వినిపిస్తోంది. మిగతా గుజరాత్ ప్లేయర్లు తక్కువ మొత్తంలో అందులో ఇన్వెస్ట్‌మెంట్ చేశారని తెలుస్తోంది. ప్రస్తుతం గిల్ బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఆడుతూ ఆస్ట్రేలియాలో బిజీగా ఉన్నాడు.

నవక్రీడ

# ఆస్ట్రేలియా ప్రధానిని కలిసిన టీమ్ ఇండియా.. వీడియో షేర్ చేసిన బీసీసీఐ



**సిడ్నీ-నవభూమి:** బోర్డర్-గవాస్కర్ సిరీస్‌లో భాగంగా భారత క్రికెట్ జట్టు ప్రస్తుతం ఆస్ట్రేలియాలో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. సిడ్నీ వేదికగా రేపు ఆస్ట్రేలియాతో ఐదో టెస్టు జరగనుంది. ఈ టెస్ట్‌కు ముందు టీమ్ ఇండియా జట్టు ఆ దేశ ప్రధానిఆంటోనీ అల్బనీస్ ను కలిసింది. నూతన సంవత్సరం సందర్భంగా హెడ్‌కోచ్ గౌతమ్ గంభీర్, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, బుమ్రా సహా టీమ్ మొత్తం బుధవారం ఆంటోనీ అల్బనీస్‌ను కలిసింది. టీమ్ ఇండియాతోపాటు ఆస్ట్రేలియా ఆటగాళ్లు సైతం వెళ్లారు. ఈ సందర్భంగా క్రికెటర్లతో ఆస్ట్రేలియా ప్రధాని ముచ్చటించారు. ఇందుకు సంబంధించిన వీడియోను బీసీసీఐ ఎక్స్ వేదికగా ట్వీట్ చేసింది.

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**